ఆదివారం
గత వారం రోజులుగా తెలంగాణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha Digital
Published from Srikakulam, Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
23-8-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 203 పేజీలు: 16 వెల: 6.50

**శ్రీలంక మాజీ అధ్యక్షుడు విక్రమ్ సింఘే అరెస్టు**

**బెంగాల్ జైళ్లలో ఏఐ: కరడుగట్టిన ఖైదీలపై నిఘా**

5లో

# వరదలపై అప్రమత్తం

**అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు**

**ఎరువుల లభ్యత, సరఫరాపై ఢిల్లీ నుంచి సమీక్షించిన సిఎం**

**కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్‌పై ఆరా**

**విజయవాడ, ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లో అత్యధిక పంటల సాగు ఉన్న జిల్లాలో వరద పరిస్థితులపై నిరంతర నిఘా అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. వరద అనంతర పరిస్థితులపైన అధికారులు అవ గాహనతో వ్యవహరించాలన్నారు.ఎక్కడా ఎరు వుల కొరత ఉండకుండా ఎప్పటికప్పడు చర్యలు తీసుకోవాలన్నారు.గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. రెండు నదు లకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీ గానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని సీఎంకు వివరించారు. గోదావరి వరదల కార ణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయా లని సీఎం అధికారులను ఆదేశించారు. అధికారం యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందిం చటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ముందుగానే సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి,తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని చెప్పారు. రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లిం చినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా రాష్ట్ర స్థాయి నుంచి >>2



## కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు

**సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు**

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు వెలువ రించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందిం చడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతా ల్లోనే ఆహారం అం దించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పా టు చేయాలని వెల్లడిం చింది. ఎట్టి పరిస్థితు ల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘి స్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీం కోర్టు స్పష్టం >>2



శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**'సాస్కి'కింద అదనంగా**

## రూ.5వేల కోట్లు ఇవ్వండి

**కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ, ఆగస్టు 22,ప్రభాతవార్తప్రతినిధి:** సాస్కి కింద అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు కేంద్ర ఆర్థికమంత్రిని కోరారు.ఢిల్లీ వెళ్లిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలి శారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్ర మాలకు ఆర్థికసహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేకమూలధన పెట్టు బడిసహాయం (సాస్కి)పథకం కింద రూ. 2,010కోట్లు లభించాయని తెలిపారు. >>2



శుక్రవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నారా లోకేష్

## భద్రాచలానికి దీటుగా ఒంటిమిట్ట రామాలయం



**సిఎం ఆదేశాలతో టిటిడి మాస్టర్ ప్లాన్**

**తొలి విడతగారూ.100 కోట్లతో అభివృద్ధి**

**రాజంపేట, ఆగస్టు 22ప్రభాతవార్త :** ఆంధ్ర అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన ఉమ్మడి కడప జిల్లా ఒంటిమిట్ట శ్రీకోదండ రామాలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. తెలంగాణలోని భద్రాచలం కు ధీటుగా ఒంటిమిట్ట రామాలయాన్ని నా భూతో నా భవిష్యత్ అన్న చందంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుసంకల్పించారు. ఒంటమిట్ట శ్రీరామనవమి >>2



## సిపిఐ అగ్రనేత సురవరం ఇక లేరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు22:** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. సిపిఐ అగ్రనేత, మాజీ ఎంపీ సురవరం సుధా కర్‌రెడ్డి తుది శ్వాస విడిచారు. గత కొంత కాలంగా సుధా కర్‌రెడ్డి అనారోగ్యంతో బాధప డుతున్నారని సమాచారం. శుక్రవారం రాత్రి పరిస్థితి మరింత విషమించడంతో హైదరా బాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కన్ను మూశారు. పాలమూరు జిల్లాకు చందిన సుధాకర్‌రెడ్డి 1998,2004లో రెండుసార్లు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎంపికగా ఎన్నికయ్యారు. సీపీఐ అగ్ర నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి నల్గొండ జిల్లా నుంచి జాతీయ >>2

## ఇక యేటా డిఎస్సీ టీచర్ పోస్టుల భర్తీ

**ప్రభుత్వ విద్యలో గత 14 నెలలుగా పలు సంస్కరణలు**

**పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు**

**అమరావతిలో యేడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ: మంత్రి లోకేష్**

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇకపై టీచర్ పోస్టుల భర్తీకి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీశాఖల మంత్రి నారాలోకేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగు పర్చేందుకు గత 14నెలలుగా సమర్థవం తంగా సంస్కరణలు అమలు చేశామని ఉద్ఘాటిం చారు. ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మోలిక సదుపాయాలు కల్పిస్తున్నామని నొక్కిచెప్పారు. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యాశా ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవం తంగా సంస్కరణలు అమలు చేశామని ఉద్ఘా టించారు. ఫలితాలు రాబట్టే బాధ్యత అధికా రులు, ఉపాధ్యాయులదేనని దిశానిర్దేశం చేశారు. దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాల ల్లో కీలక మోలిక సదుపాయాలు కల్పిస్తు >>2




**మాజీ డి.సిఎం నారాయణ స్వామిని**

## మూడోసారి సిట్ విచారణ!



**ఇప్పటికే రెండు సార్లు వర్చువల్‌గా సాగిన విచారణ**

**లిక్కర్ కేసులో కీలక పరిణామం**

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని సిట్ విచారణ రావాలని ఆదేశించింది.లిక్కరు స్కామ్ కేసులో సిట్ దూకుడు ప్రదర్శింస్తూంది. నిందితులను ఒక్కొక్కరిగా బయటకు లాగుతుంది. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో రాయణ స్వామిని విచారణకు రావాలని సిట్ అధికారులు కోరినట్లు తెలిపారు.లిక్కరు స్కామ్‌కు సంబంధించి ఆయన కీలక సాక్షిగా ఉండారని గతంలో ప్రచారం జరిగింది.ఈ క్రమంలో ఆయన ఆరోగ్య కారణాలతో విచారణకు గైర్హాజరు కాలేనని చెప్పడంతో వర్చువల్‌గా సిట్ విచారినట్లు సమాచారం. దాదాపు ఆయన ఆరుగుంటల పాటు విచారించిన సిట్ నారాయణస్వామిని మరోసారి విజయవాడలో విచారిస్తామని తెలిపి నట్లు సమాచారం,అయితే తాజా విచారణ తరువాత ఆయనను అదుపులోకి తీసుకొనే >>2

## హైకోర్టుకు 8 మంది ఎజిపిలు

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** హైకో ర్టులో సహాయ ప్రభుత్వ న్యాయవాదులు (ఎజిపి)గా 8మందిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శాసన వ్యవహా రాలు, న్యాయశాఖ కార్యదర్శి జి.ప్రతిభాదేవి గురు వారం ఉత్తర్వులు జారీ చేశారు. సహాయ ప్రభుత్వన్యాయవాదులుగా చల్లా శ్రీని వాస్, కె.ఉజ్వలదేవి, బి.సమీరా, >>2

## నెలకు రూ.400కే ఫైబర్ టివి బేసిక్ ప్లాన్

**సిజిఎం శేషాచలం వెల్లడి**

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలోనూ బీఎస్ఎన్ఎల్ సేవల్ని విస్తరిస్తామని,దీనికి గాను త్వరలో టవర్లు ఏర్పాటు చేస్తామని బీఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ శేషాచలం తెలిపారు. వినియోగదారుల కోసం ఏపీ సర్కిల్‌లో నెలకు రూ.400లకే ఫైబర్ టీవీ బేసిక్ ప్లాన్ తెచ్చామని, ఇందులో ఇంటర్నెట్, టీవీ,ఫోన్ సదుపాయాల్ని కల్పిస్తున్నామని వివరిం చారు. రాబోయే మూడు నెలల్లో 5జీ సేవల్ని అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేయనున్నట్లు వెల్లడించారు.విజయవాడ లోని బీఎస్ఎన్ఎల్ భవన్‌లో గురువారం మాట్లాడారు. 'ఈ ప్లాన్‌లో ఈటీవీ సహా 400కు పైగా ఛానళ్ళు, తొమ్మిదికి పైగా ఓటీటీలు ఉంటాయి. దేశ వ్యాప్తంగా అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు. 20 ఎంబీపీఎస్ ఇంటర్నెట్ వేగం అందిస్తున్నాం. >>2

23-8pg2exHMNWJQE.qxd:23-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1



## చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** మెగాస్టార్ చిరంజీవికి సిఎం చంద్రబాబు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.సినిమా, దాతృత్వంలో ఆయన అద్భుత ప్రయాణం లక్షల మందికి స్ఫూర్తినిచ్చిందన్నారు. సేవ,అంకితభావంతో ఇంకా ఎందరో జీవితాలను ప్రభావితం చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నిండు నూరేళ్ళు ఆరోగ్యం,ఆనందాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు 'ఎక్స్'లో పోస్టు చేశారు.

## మట్టి మహా గణపతి!

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలోని విదద్యాధరపురం బస్ డిపో పక్కన 72అడుగుల మహా గణపతి రూపుదిదుకుంటున్నాడు. తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద గణపతి విగ్రహాల్లో ఒకటైన ఈ ప్రతిమను పూర్తిగా పర్యావరణ హితంగా తయారుచేస్తున్నారు. మట్టితో చేసి, సహజ సిద్ద రంగులతో అలంకరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సింహాసనంపై కూర్చొని వరాలందిస్తున్న ఈ కార్యసిద్ధి మహాశక్తి గణపతికి రెండు వైపులా నగరేశ్వరస్వామి,వాసవీ కన్యకాపరమేశ్వరీ విగ్రహాలను రూపొందిస్తున్నారు. 40మంది కళాకారులు2నెలలుగా తయారీలో నిమగ్నమయ్యారు.

## గోదావరి-కావేరి అనుసంధానంపై ఆరో విడత సంప్రదింపులు

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై జాతీయ నీటి అభివృద్ధి సంస్థ అథ్వర్యంలో ఆరో విడత సంప్రదింపుల సమావేశం ప్రారంభమైంది. కేంద్ర జలసంఘం చైర్మన్ అతుల్‌జైన్ నేతృత్వంలో జలసౌధలో జరుగుతున్న ఈ భేటీకి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,చత్తీస్‌గఢ్ రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. గోదావరి జిల్లాల్లో చత్తీస్‌ఘడ్‌కు కేటాయించిన 145 టిఎంసీల నీటికి కావేరికి అనుసంధానించాలన్నది ప్రతిపాదన. ఇందు కోసం ఇచ్చంపల్లి వద్ద ఆనకట్ట నిర్మించి అక్కడి నుంచి గోదావరి నీటిని కావేరికి మళ్ళించాలని భావిస్తున్నారు.దీని కోసం అన్ని భాగస్వామ్య రాష్ట్రాలతో మాట్లాడి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్ళే ప్రక్రియ గత కొంత కాలంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగానే ఇవాళ ఆరో విడత సంప్రదింపులు జరుగుతున్నాయి.

# వరదలపై అప్రమత్తం

>> క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్య లను పరిష్కరించాలని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటన పైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్ తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్ ను అరికట్టారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. లీక్ అయిన పైప్ ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికా రులను ఆదేశించారు.

**అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్ రద్దుకాదు:** అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్ రద్దుకాదని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.గత ప్రభుత్వంలో అడ్డదారిలో సదరం సర్టిఫికెట్లు తీసుకుని పెన్షన్ పొందుతున్నవారిపై ఇటీవల జరిపిన పునఃపరిశీలన వివరాలను పరిశీలించమని అధికారులను ఆదేశించామన్నారు. ఈ ప్రక్రియలో అనర్హులను గుర్తించినట్టు, అన్నివిధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండి ఎలాంటి వైకల్యం లేకుండానే కొంతమంది పెన్షన్ పొందుతున్నట్టు పరిశీలనలో తేలిందని తెలిపారు. అనర్హులైన పెన్షన్లు ధృవీకరించడానికి ప్రత్యేక వైద్య బృందాలను నియమించి నిర్ధారించినట్టు వెల్లడించారు. అయితే నకిలీ పెన్షన్లను మాత్రమే తొలిగించాలని, అర్హులైన ఏ ఒక్క దివ్యాంగ పింఛనుదారుకు పెన్షన్ రద్దు కాకూడదని సమీక్షలో ముఖ్యమంత్రి స్పష్టంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన పెన్షన్లు యథావిధిగా కొనసాగుతాయని, దివ్యాంగులు ఎవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సి న పనిలేదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అన్నారు. అలాగే తాత్కాలిక సర్టిఫికెట్ల ద్వారా దివ్యాంగుల పెన్షన్, హెల్త్ పెన్షన్ పొందేవారికి కూడా ఎప్పటిలా నెలనెలా పింఛన్ అందించాలని స్పష్టం చేశారు. వారికి పం పించిన నోటీసులు సైతం వెనక్కి తీసుకోవాలని సీఎం చెప్పారు.

# రూ.5వేల కోట్లు ఇవ్వండి

>> రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ (ఎస్ఎన్ఏ స్పార్)'ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి...ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారుఏపీ సమగ్రాభివృద్దిలో కేంద్రం కీలక భాగస్వామ్యం వహించాలని కోరారు.అమరావతి,పోలవరం సకాలంలో పూర్తి చేయడానికి నిధులు విడుదల్లో జాప్యం లేకుండా సహకరించాలని విజ్ఞప్తి చేసారు.రాష్ట్ర విభజన అనంతర పెండింగ్ నిధులను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు.మిషన్ పూర్వోదయ" పథకం ద్వారా ఈశాన్య ప్రాంత ఆర్థికాభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ఈ పథకం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ తో పాటు, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో పారిశ్రామికాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయం చేస్తుంది. "వికసిత్ భారత్" లో భాగంగా అంతగా అభివృద్ధి సాధించని రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం చేయాలని"మిషన్ పూర్వోదయ" పథకాన్ని కేంద్ర ప్రారంభించింది ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన ఆర్థికంగా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను అన్నివిధాలుగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు.

సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరపు రామ్మోహన నాయుడు,డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్,టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవ రాయలు,రాష్ట్రఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌శవ్ పాల్గొన్నారు.ఇక నిర్మలా సీతారామన్‌ను సీఎం చంద్రబాబు ఏపీ ప్రభుత్వ పక్షాన సముచిత రీతిన సత్కరించి,జ్ఞాపికను అందజేసారు.



శుక్రవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిని కలిసిన సిఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు, ఎంపిలు

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్‌తో సిఎం చంద్రబాబు భేటీ
### మర్యాద పూర్వకంగా కలిసిన సిఎం

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్డీఏ కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఎన్డీఏ కూటమి నేతలందరి సహకారంతోనే ఉపరాష్ట్రపతి అభ్యర్థిని నిర్ణయించామని స్పష్టం చేశారు. రాధాకృష్ణన్‌తో ఎప్పటి నుంచో తనకు పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి తన మద్దతును తెలియజేశానని పేర్కొన్నారు. దేశంలో గౌరవించదగ్గ వ్యక్తి, అత్యున్నత స్థానానికి మంచి అభ్యర్థి, దేశానికి గౌరవం తీసుకొస్తారని సీఎం చంద్రబాబు చెప్పారు. సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి కుర్చీకి ప్రతిష్ట పెంచుతారని అలాంటి వ్యక్తికి మద్దతు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని వ్యాఖ్యానించారు. తనకు రాజకీయాలు ముఖ్యం కాదని, తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు నుంచి ఎన్డీఏ కూటమితో పొత్తులో ఉందని ఉద్ఘాటించారు. ఒకసారి ఎన్డీఏ అభ్యర్థి పెట్టిన తర్వాత ఓడిపోతామనే తెలిసి ఇండియా కూటమి మళ్లీ అభ్యర్థిని పెట్టడం ఎందుకు? అని ప్రశ్నించారు సీఎం చంద్రబాబు. గెలిచే పరిస్థితి ఉన్నప్పుడు తెలుగువారిని పెట్టుకోవాలని సూచించారు. గతంలో పీవీ నరసింహారావుకు నాటి సందర్భంలో తెలుగువారు అనే ఉద్దేశంతో కాంగ్రెస్‌లో ఉన్న తెలుగుదేశం మద్దతు తెలిపిందని స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ఎన్డీఏ కూటములేనన్నారు.అలాంటి సందర్భంలో మద్దతు ఆశించడం. మాట్లాడటం సరికాదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# మూడోసారి సిట్ విచారణ!

>> అవకాశం ఉందని కథనం ప్రచారంలోకి వచ్చింది. ఎందుకనో సిట్ ఆయనను వర్చువల్ గానే విచారించింది.ఈ క్రమంలో ఎక్సైజ్ పాలసీలో మార్పుల వెనుక ఉన్నవారి పాత్రపై సిట్ విచారణ చేయనున్న అధికారులు. లిక్కర్ పాలసీ ఆమోదానికి సంబంధించి ఆరా తీయనున్నట్లు సమాచారం. కాగా, లిక్కర్ కేసులో నారాయణ స్వామి పాత్ర కూడా కీలకమని సిట్ అధికారులు భావిస్తున్నారు.లిక్కర్ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది.ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది.మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్టు సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. కేసిరెడ్డి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.

## వారం - వర్జ్యం

23-08-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు,
అమావాస్య, ఉ.11.39
మఖ రా.12.57
వర్జ్యం : ఉ.9.20-11.01
దు.తె.5.54-7.32
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** జీవితభాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. నూతన వస్తులాభం.

**వృషభం :** నూతన విద్య ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మిథునం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఇంటాబయటా అనుకూలం.

**కర్కాటకం :** దూరప్రాంతాలనుండి శుభవార్తలు అందుకుంటారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**సింహం:** వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి.

**కన్య :** భూముల విషయంలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కారమవుతాయి.

**తుల :** ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృశ్చికం:** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. ఆర్థిక పరిస్తితి అనుకూలం.

**ధనుస్సు:** పొదుపు పథకాలలో వైఫల్యం చెందకుండా జాగ్రత్తను పటించండి.

**మకరం:** సంతాన విద్యా విషయాలపట్ల శ్రద్ధ కనబరుస్తారు. సంఘంలో ప్రత్యేక గౌరవం పొందుతారు.

**కుంభం:** మిత్రుల సహాయంతో అనుకున్న కార్యక్రమాలు పూర్తిచేస్తారు.

**మీనం :** ఇంటాబయటా అనుకూల స్థితి ఉంటుంది. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భద్రాచలానికి దీటుగా ఒంటిమిట్ట రామాలయం

>> బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన సీతారాముల కళ్యాణం లో ఒంటిమిట్ట రామాలయం అభివృద్ధిని ఎవరు ఊహించని విధంగా చేపడతామని సీఎం ప్రకటించారు. అందులో భాగంగా గత నెలలో జరిగిన పాలకమండలి సమావేశంలో ఒంటిమిట్ట రామాలయం అభివృద్ధికి మాస్టర్ సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు దేశంలోనే మూడు మూడు ప్రఖ్యాత సంస్థల్లో ఒకటైన దానికి అప్పగించారు. ఈ మేరకు టీటీడీ ప్లానింగ్ అధికారి రాముడు ఆధ్వర్యంలో నిపుణుల బృందం శుక్రవారం ఒంటిమిట్ట రామాలయాన్ని పరిశీలించింది. రామాలయ పరిసరాలను పరిశీలించారు. అభివృద్ధి చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా శోధించారు. అంతేకాకుండా రామాలయం నాలుగు వైపులా అభివృద్ధి చేసేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం తూర్పు వైపు ఉన్న కోదండ రామాలయాన్ని పడమటి వైపున ఉన్న సీతారాముల శాశ్వత కళ్యాణ వేదిక వరకు అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. దక్షం వైపున ఒంటిమిట్ట రామాలయ అభివృద్ధికి టెంకాయ చిప్పతో చేతబట్టి నిధులను సమీకరించి అభివృద్ధి చేసిన ఆంధ్ర వాల్మీకి వావిలకొలను సుబ్బారావు కొండను అభివృద్ధి చేస్తారు .అందులో భాగంగా గ్రీనరీ పెంపొందిస్తారు. కడప రేణిగుంట జాతీయ రహదారి పక్కనే ఆలయం, పక్కనే ఉన్న ఒంటిమిట్ట చెరువులో బోటింగ్ తో పాటు జాంబవంతుడు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. ముఖ్యంగా పడమటి వైపున ఉన్న సీతారాముల కళ్యాణ వేదిక నుంచి ఒంటిమిట్ట రామాలయం కనిపించేలా మాస్టర్ సిద్ధం చేస్తున్నారు. అందులో భాగంగా జాతీయ రహదారిని కూడా అభివృద్ధి చేసే ఆలోచన ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. శాశ్వత అన్నదాన క్యూ కాంప్లెక్స్, అన్నదాన కేంద్రం, రామాలయం తూర్పు వైపున ఉన్న కొండలను పెద్ద ఎత్తున పచ్చదనం పెంపొందించేలా చూడాలని చూస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో కనీసం 7 లేక 8 డిగ్రీల ఉష్ణోగ్రతను తగ్గించే స్థాయిలో పచ్చదనం పెంపొందించాలని టిటిడి భావిస్తోంది. ఉత్తరం వైపున ఉన్న నాగేటి తిప్పను కూడా అభివృద్ధి చేసేందుకు అక్కడ ఏమేమి అభివృద్ధి పనులు చేపట్టాలో చూస్తున్నారు. ఒంటిమిట్ట రామాలయాన్ని టిటిడి కిడ్నీలో విలీనం చేసిన తర్వాత నాడు చంద్రబాబు నాయుడు 100 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. 100 కోట్ల నిధులతో చేపటాల్సిన ముఖ్యమైన పనులలో తూర్పు వైపున శ్రీరామ్ ప్రాజెక్టును రామాయణ చరిత్ర కళ్ళకు కట్టినట్లు పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాటు చేయాలని నాడు నిర్ణయించారు. అయితే పరిశీలన దశలోనే ఈ ప్రాజెక్ట్ ఉండిపోయింది. తాజాగా మాస్టర్ ప్లాన్ లో ఈ పనులను చేపట్టే అవకాశం కనిపిస్తోంది. మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిన తర్వాత విడతల వారీగా అభివృద్ధి పనులు చేపట్టాలని టిటిడి యోచిస్తోంది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెద్ద ఎత్తున యాత్రికులకోసం ఓ పెద్ద సముదాయాన్ని నిర్మించాలని భావిస్తున్నారు. అంతేకాకుండా సిబ్బందికికూడా గృహ సముదాయాన్ని నిర్మించే ఆలోచన ఉన్నట్లు సమాచారం. ఏది ఏమైనా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిన తర్వాత మొదటి విడతలోనే కనీసం 100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. సీఎం ఆదేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బివిఆర్ నాయుడు ఒంటిమిట్ట రామాలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ అమలు చేసేందుకు ప్రత్యేకంగా చొరవ చూపుతున్నట్లు సమాచారం. దీంతో టిటిడి అధికార యంత్రాంగంలో ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. దీన్ని బట్టి చూస్తే దక్షిణ భారతదేశంలోనే ఒంటిమిట్ట రామాలయం ఒకప్రముఖ పుణ్యక్షేత్రంగా త్వరలోనే అభివృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఇక యేటా టీచర్ పోస్టుల భర్తీ

>> న్నామని నొక్కిచెప్పారు. అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ (శుక్రవారం ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఏపీ చరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించామని వ్యాఖ్యానించారు అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సంస్కరణల అంతిమ లక్ష్య అభ్యసన ఫలితాలేనని తెలిపారు. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమల్లో జాతీయస్థాయిలో ఏపీ 14వ స్థానంలో ఉందని ఉద్ఘాటించారు. ఈ పరిస్థితిలో మార్పు రావాలని మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. దేశంలోనే తొలిసారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. తల్లికి వందనం చివరి దశ నిధులను విడుదల చేశామని ప్రకటించారు. తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేశామని గుర్తుచేశారు. చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325కోట్లు విడుదల చేశామని వెల్లడించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024-2025 ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏపీలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేష్ మార్గనిర్దేశం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి దేశ, విదేశాల్లో స్థిరపడిన ప్రముఖులు, దాతల సహకారం తీసుకోవాలి. ఆసక్తిగల తమ గ్రామాల్లోని స్కూళ్లను దత్తత తీసుకునేలా ఆయా స్కూళ్లకు అవసరమైన మౌలికసదుపాయాలతో ప్రత్యేకమైన వెబ్ సైట్ రూపొందించాలి. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలి. రాష్ట్రంలోని అనంతపురం, నెల్లూరు, ఏలూరు, కడప చిత్తూరులలో ఆధునీకరించిన సైన్స్ సెంటర్లను త్వరగా ప్రారంభించి, విద్యార్థులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దండి. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 125 ఆటిజం సెంటర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, ఏడాదిలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి. దేశంలోనే అత్యుత్తమ మోడల్ తో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపట్టాలి. 2లక్షల చదరపు అడుగుల్లో డిజైన్ చేస్తున్న ఈ లైబ్రరీ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోండి. విశాఖపట్నం జగదాంబ సెంట్రల్‌లో ప్రతిపాదించిన రీజనల్ లైబ్రరీని 50వేల అడుగుల్లో నిర్మించేందుకు యుద్దప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. స్థానిక సంస్థల నుంచి సుమారు రూ.213 కోట్ల రూపాయల మేర సెస్సు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని రాబట్టి లైబ్రరీలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి.శ్రీనివాసరావు, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి సిఎన్ దీవెన్ రెడ్డి, పబ్లిక్ లైబ్రరీస్ డైరక్టర్ కృష్ణమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టల్ డెమోను మంత్రి లోకేష్ పరిశీలించారు.దేశానికే రోల్ మోడల్‌గా నైపుణ్యం పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఏడాదికి 50వేలమంది యువతకు నైపుణ్య శిక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ అనుసంధానం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.



## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఇంటికి చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** పసి పిల్లలతో గడపటంలో ఎంతో సంతృప్తిని కల్పిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు.పిల్లలతో ఆడితే అదో ఉపశమన్నారు. ఢిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. రామ్మోహన్ నాయుడు దంపతులకు ఇటీవల జన్మించిన బాబుకు దీవెనలు అందించారు. రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులతో ముచ్చటించారు.

# అవినీతి వ్యతిరేక చర్యలపై ఇంత వ్యతిరేకతా?
## ఆర్జేడి, కాంగ్రెస్ నేతలు ఉంటే జైలు, లేకుంటే బెయిలు: ప్రధాని మోడీ విమర్శ

పాట్నా, ఆగస్టు 22: తప్పు చేస్తే సిఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జెడీ, కాంగ్రెస్ నేతలతు ఉంటే జైల్లో, లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడటానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోడీ ప్రశ్నించారు. బీహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుతాం? అని మోడీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడటానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్రమంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవి కోల్పోతారు.

## కుక్కలకు వీధుల్లో ఆహారం పెట్టొద్దు

>> చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకుని ఈ ఆదేశాలు జారీ చేస్తున్నట్లు చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటిని తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తం చేసిన ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీలో అవి ఎక్కడా కనిపించడానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది.

## యాదాద్రి విద్యుత్ కేంద్రం జనవరి 15కు జాతికి అంకితం: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జనవరి 15 నాటికి జాతికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అంతేకాకుండా దేశంలోనే ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్‌లో శుక్రవారం యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులైన 500 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేశారు. అనంతరం మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతులపై స్టే ఇవ్వగా దాదాపు రెండు సంవత్సరాల పాటు యాదాద్రి పవర్ ప్లాంట్ పనుల గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వేలకోట్ల పెట్టుబడి తో ప్రారంభించిన ఈ యూనిట్ ఒక్కరోజు ఆలస్యమైన నేపథ్యంలో ఆర్థిక భారం తీవ్రంగా రాష్ట్ర ప్రజలపై పడిందని చెప్పారు. గత ఏడాది ఫిబ్రవరిలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి పర్యావరణ అనుమతులను వెంటనే తీసుకువచ్చామని వివరించారు. అప్పటి నుండి ఈ పవర్ ప్లాంట్ పనులను పర్యవేక్షణ చేస్తూ, ప్రతి వారం ప్రాజెక్టులో పూర్తి చేయాల్సిన పనులకు క్యాలెండర్ నిర్దేశించి ఆ మేరకు ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. వీటితోపాటు పవర్‌ప్రాజెక్టుకు బొగ్గు సరఫరా చేసేందుకు రైల్వే లైన్, కార్మికులు అధికారులు ఉండేందుకు టౌన్షిప్‌ఏర్పాటును సకాలంలో పూర్తి చేస్తామన్నారు. ముఖ్యంగా పవర్ ప్లాంట్ పరిసరాల్లోని గ్రామాల్లో ప్రపంచ స్థాయివిద్యను,కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. పవర్ ప్లాంట్ పరిసరాలలోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.

## 8 మంది ఎజిపిలు

>> పి.గణేష్, ఆర్.మల్లిఖార్జునరావు, యు.లోవరాజు, జి.నవీన్, ఐ.సాయిగోపి మనోజ్ కృష్ణలను నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు ఈ బాధ్యతల్లో 3 ఏళ్లపాటు కొనసాగనున్నారు, కన్వీనియన్స్ అలవెన్స్‌తో కూడిన గౌరవ వేతనం నెలకు రూ.44 వేలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

## 14 మంది నాన్ క్యాడర్ ఎస్పీ అధికారులకు ఐపిఎస్‌లుగా పదోన్నతి

**విజయవాడ, ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పోలీసు సర్వీసుకు చెందిన 14 మంది నాన్ క్యాడర్ ఎస్పీలకు కన్ఫర్డ్ ఐపీఎస్లుగా పదోన్నతి లభించింది. బి.లక్ష్మీనారాయణ, కె. ఈశ్వరరావు, కె.చౌడేశ్వరి, ఇ.సుప్రజ, కేవీ శ్రీనివాసరావు, కె.లావణ్యలక్ష్మి,ఎ.సురేష్బాబు,డి.హిమావతి, కె.లతామాధురి, పి.వెంకటరత్నం, కె.కృష్ణ ప్రసన్న,ఎం.సత్తిబాబు, కరీముల్లా షరీఫ్, పి.శ్రీనివాస్‌లు పదోన్నతిపొందిన వారిలో ఉన్నారు.

## నెలకు రూ.400కే ఫైబర్ టివి బేసిక్ ప్లాన్

>> దీని కోసం ఆన్‌లైన్ విధానం,సమీపంలోని బీఎస్ఎన్ఎల్ సర్వీస్ సెంటర్లను సంప్రదించచ్చు.బీఎస్ఎన్ఎల్ఎఫ్‌టీటీహెచ్ వినియోగదారులు కేవలం రూ.140 చెల్లించి ఈ సేవలు పొందవచ్చు. లెటక్ కేబుల్ ఆపరేటర్లు బీఎస్ఎన్ఎల్ టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పార్టనర్లుగా(టీఐపీ) నమోదు చేసుకోవచ్చు. దీని గురించి అవగాహన కల్పించేందుకు మేళాలు నిర్వహిస్తాం' అని శేషాచలం వివరించారు. ఇటీవల ప్రకటించిన ఫ్రీడం ప్లాన్‌కు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని,వినియోగదారుల సంఖ్య 3 రెట్లు పెరిగిందని తెలిపారు. అంత్యోదయ మిషన్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1380 4జీ టవర్లను అప్‌డేట్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేజశంలో బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్లు బుంగ రవికుమార్,ఎల్.శ్రీను,జిఎంలు మురళీకృష్ణ,వెంకటప్రసాద్‌లు పాల్గొన్నారు.

## సిపిఐ అగ్రనేత సురవరం ఇక లేరు

>> స్థాయి నేతగా ఎదిగారు. సురవరం సుధాకర్ రెడ్డి కొండ్రవుపల్లి అనే మారుమూల పల్లెలో జన్మించి సీపీఐ పార్టీలో జాతీయ స్థాయి నేత గా ఎదిగారని, వారు ఎన్నో ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేశారు.



# విఘ్నేశ్వరుని పండగకు సిద్ధమౌతున్న దక్షిణ కైలాసం

(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త): శ్రీకాళహస్తి పట్టణం వినాయక చవితి సంబరాలకుసిద్ధమౌతుంది. కొన్ని సంవత్సరాలుగా యువత రంగంలో దిగింది. ఏర్పాట్లలో యువకులు చురుగ్గా చందాలు వసూలు చేసుకూంటూ ఏర్పాట్లలో తల మునలకయ్యారు. పరిచయాలున్న చోట్లల్లా వసూలు చేసుకుంటున్నారు. అయితే విఘ్నేశ్వరుని పండగకు ఈ ఏడాది రెవెన్యూ, పోలీసు అధికారులు ఎనలేని నిబంధనలను ప్రకటించారు. విగ్రహం 12 అడుగుల దాటరాదని ఏర్పాటుకు ముందస్తు అనుమతి తీసుకోవాలని ఎన్ని రోజులు ప్రతిష్టిస్తారు? ఎన్ని రోజులకు నిమజ్జనం చేస్తారు? అనే వివరాలు ఇవ్వాలి. వినాయకుని పండగకు మరో నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది. ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయం సారథ్యంలో అతి పెద్ద విగ్రహం ఏర్పాటు చేయుటకు సన్నాహాల చేస్తున్నారు. నిబంధనలతో నిర్వాహకులు సందిగ్దంలో ఉన్నారు. గతంలో పలుమార్లు దేవస్తానమే చవితి సంబరాలు నిర్వహిస్తుందని ప్రకటించిన ప్రకటనలు ఏమయ్యాయో? మళ్ళీ అ ఏడాది ఆర్‌డిలో దేవస్థానం అతిపెద్ద విగ్రహం ఏర్పాటు చేస్తారని ప్రకటించారు. 2014లో ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడ్డ తెలుగుదేశం ప్రభుత్వంలో ఇక మీదట దేవస్థానమే వినాయక చవితి సంబరాల్ని అధికారికంగా నిర్వహించాలని మంత్రి హోదాలో అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రకటించారు. అప్పటి చైరర్మెన్ కూడా ఈ ప్రతిపాదనను అమలు చేయాలని పట్టుబట్టారు. కొంత కాలం ధర్మకర్తల మండలి కూడా ఉంది కానీ ఈ ప్రతిపాదనలు ఏమయ్యాయే ముక్కంటీశునికే ఎరుక. వారి పరిపాలన ముగిసింది. కొత్త పాలకులు మాత్రం ఉత్సవాల జోలికి పోలేదు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో పండగలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో దేవస్థానమే నెల నెలా ఒక్కొక్క ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ హిందూ పండగలకు సంబంధించి ఈ తరం వారికి అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత 20 సంవత్సరాలుగా వినాయకచవితి సంబరాల్ని హైదరాబాదును మరిపించే విధంగా నిర్వహించారు. ఇందులో ప్రధానంగా పట్టణ నడిబొడ్డులోని బేరివారి మండపం, పెండ్లి మండపం వద్ద ప్రత్యేక కమిటీలుగా ఏర్పడి యువకులు నాలుగుమాడావీధుల్లోని వ్యాపారస్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. చవితి సంబరాలు 9 నుంచి 11 రోజులు నిర్వహించటం ఆనవాయితిగా మారింది. అయితే కొంత కాలం జోరు తగ్గింది. 9 రోజులకే పరిమితమైంది. అంతేకాక పట్టణంలోని సుమారు 400 చోట్ల వినాయక విగ్రహాల్ని ఏర్పాటు చేసి మూడు, ఐదు, ఏడు రోజులు సంబరాలు జరిపి నిమజ్జనం చేయటం జరుగుతుంది. ఈ ఏడాది ప్రధానంగా బేరి వారి మండపం వద్ద వినాయక చవితి సంబరాలను బిజెపి నాయకుడు కోలా ఆనంద్, తెలుగుదేశం నాయకుడు దుర్గాప్రసాద్‌ల సారథ్యంలో, పెండ్లిమండపం వద్ద చవితి సంబరాలను కైకాల వారి సంఘం అధ్యక్షుడు ఒబ్బుమధుసూధన్ సారథ్యంలో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు.

## సీమలో మరో రెండు కీలక సెక్షన్‌లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22, ప్రభాతవార్త రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన ఆటోమేటిక్ సిగ్నల్(ఎబిఎస్) వ్యవస్థను రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మరో రెండు కీలక సెక్షన్‌లలో తెచ్చేందుకు సంబంధిత ఉన్నతాధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సుమారు రూ.750కోట్ల అంచనా వ్యయంతో 536.57కి.మీల రైలు మార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. భద్రత, సమయ పాలనలను దృష్టిలో ఉంచుకుని భారతీయ రైల్వేలోని అత్యధిక కి.మీలను ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఈ రైళ్ల విభాగంలో ఎలాంటి అవరోధం, ఆలస్యం కలుగకుండా ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్ వ్యవస్థను డబ్లింగ్ రైలు (అప్‌అండ్‌డౌన్)రైలు మార్గాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. గుతకల్లు డివిజన్‌లో రేణిగుంట-గుంతకల్లు-వాడి మార్గంలో పనులను ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా వాడి-గుత్తి-వాడి సెక్షన్‌లో మొలగవల్లి-ఆదోని మధ్య మొత్తంగా 31.25కి. మీలలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను అందు బాటులో తీసుకోరానుంది. ఇందుకు సంబం ధించిన నాన్-ఇంటర్లాంకింగ్ సాంకేతిక పనులను 29న చేపట్టి పూర్తి చేసి ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులో తీసుకోరానున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## సీమ మీదుగా బెంగళూరు-బీదర్ మధ్య తిరిగే రైళ్లు సెప్టెంబరు వరకు పొడిగింపు

గుంతకల్లు రైల్వే, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రయాణి కుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాయలసీమ జిల్లాల మీదుగా బెంగళూరు-బీదర్-బెంగళూరుల మధ్య నడుపుతున్న ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను సెప్టెంబరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి బీదర్ వెళ్లే నెంబర్ 06539ప్రత్యేక బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబరు 5నుండి 28వరకు పొడిగించారు. ఈరైలు ప్రతి శుక్ర, ఆదివారాల్లో బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి మరుసటి రోజు బీదర్ చేరుకుంటుంది.

# భారీ మొత్తంలో గంజాయి పట్టివేత

## - రైల్వే పోలీసులపై ప్రశంసల వెల్లువ



నెల్లూరు క్రైమ్, ఆగస్టు 22, ప్రభాతవార్త: నెల్లూరు రైల్వే పోలీసుల తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయి పట్టుబడింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత కొంతకాలంగా రైళ్లలో గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు నెల్లూరు ప్రభుత్వ రైల్వే పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే చెన్నై నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పోలీసులకు చిక్కారు. ఈ సంఘటన సంబంధించిన వివరాలను నెల్లూరు రైల్వే డిఎస్పి మురళీకృష్ణ శుక్రవారం తన కార్యాలయంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు, గంజాయి రవాణాను నిరోధించే చర్యల్లో భాగంగా రైల్వే పోలీస్ సిబ్బంది తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెల్లూరు, గూడూరు కావలి తదితర రైల్వేస్టేషన్లో తరచూ విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో నెల్లూరు జీఆర్పి సిఐ సుధాకర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేపడుతున్న సమయంలో ఒరిస్సా రాష్ట్రం రాయగడ్ నుండి చెన్నై వెళ్లే 18189 రైలు నుండి దిగిన ఒక మహిళ, మరొక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండడంతో వారిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి బ్యాగులను తనిఖీ చేయగా చెన్నై నగరం ఫిషర్మెన్ పేటకు చెందిన పళని రాజేష్ వద్ద 14.5 కిలోల గంజాయి, అదే ప్రాంతానికి చెందిన జెబునిషా అనే మహిళ వద్ద 8 కిలోల గంజాయిని ప్యాకెట్ల రూపంలో పార్సిల్ చేయబడి ఉండడాన్ని గుర్తించారు. దాని విలువ రూ. 4.50 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్న రైల్వే పోలీసులు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ కు ఆదేశించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సిఐ సుధాకర్‌తో పాటు రైల్వే ఎస్సై హరిచందన, ఆర్పిఎఫ్ ఎస్ఐ శివరావత్, కానిస్టేబుళ్లు జయప్రకాష్, మణికంఠ, కిరణ్ కుమార్ లను ఈగల్ ఐజి రవికృష్ణ, రైల్వే డిఐజి సత్య ఏసుబాబులు ప్రత్యేకంగా అభినందించినట్లు డిఎస్పి తెలిపారు.

# ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది

### సెంట్రల్ జైలు బయట బారికేడ్ల వ్యవహారం దారుణం

### నా కుమారుడి పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు

### మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఆగస్ట్ 22 (ప్రభాతవార్త): రాష్ట్రంలో అభూతకల్పనలతో కూడిన లిక్కర్ స్కాం వ్యవహారంలో చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, పుంగ నూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు. స్థానిక సెంట్రల్ జైలులో లిక్కర్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న తన కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పి.విఠల్ రెడ్డి, రాజారెడ్డిలు ములాఖత్ లో భాగంగా శుక్రవారం ఉదయం కలసి మాట్లాడారు. అనంతరం జైలు బయట రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు తమ ప్రభుత్వ హయాంలో సెంట్రల్ జైలులో ఉన్నపుడు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని, జైలు బయట కూడా మీడియాతో సహా స్వేచ్ఛాపూరిత వాతావరణం ఉండేదన్నారు. అయితే ఇప్పుడు అందుకు భిన్నంగా పరిస్థితులున్నాయన్నారు. జైలు దరిదాపుల్లోకి కూడా మీడియాను రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను సైతం విస్మరిస్తూ మిథున్ రెడ్డికి జైలులో సౌకర్యాలు కల్పించడంలో ఇబ్బందులు పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ చంద్రబాబు సర్కార్ వ్యవహరిస్తున్న తీరును తెలియజేస్తామన్నారు. ఇప్పుడు ప్రవర్తిస్తున్న తీరుకు భవిష్యత్తులో తప్పనిసరిగా ప్రతిఫలం తీసుకోక తప్పదన్నారు. ములాఖత్ కు వస్తే అనేక ఇబ్బందులు కలుగజేస్తూ ఆంక్షలు విధిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం నగర వైసీపీ అధ్యక్షులు మార్గాని భరత్, కొవ్వూరు, నిడదవోలు నియోజకవర్గాల వైసీపీ కో ఆర్డినేటర్లు తలారి వెంకట్రావు, జి.శ్రీనివాస్ నాయుడు, యువ నాయకులు జక్కంపూడి గణేష్, మార్తి లక్ష్మి, కానుబోయిన సాగర్, న్యాయవాది సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ, ఆగస్టు22, ప్రభాత వార్తప్రతినిధి: తెలుగుజాతికి కళామతల్లి అందించిన ముద్దుబిడ్డ చిరంజీవి అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టిన రోజు సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తన నటన, డ్యాన్స్, ఫైట్స్, మ్యానరిజంతో తెలుగు తెరకు కమర్షియల్ సినిమాల అర్థం చెప్పిన హీరో, కమర్షియల్ సక్సెస్ ల మధ్య నటనా ప్రావీణ్యాన్ని చూపించిన నటుడు చిరంజీవి అని అన్నారు. ఎన్నో కష్టాలు, సవాళ్లు, అవమానాలను తట్టుకొని స్వయంకృషితో సినీవినీలాకాశంలో మెగాస్టార్ గా ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. అకుంఠిత దీక్షతో ప్రతి అవకాశాన్ని పట్టువిడవకుండా అందిపుచ్చుకొని నటనలో శిఖరాగ్రాన్ని అధిరోహించిన వ్యక్తి చిరంజీవి అన్నారు.

**చిరంజీవికి బిజెపి ఎపి చీఫ్‌మాధవ్ అభినందనలు**

మెగాస్టార్ చిరంజీవికి ఆయన జన్మదినం సందర్భంగా బిజేపీ ఏపీ చీఫ్‌మాధవ్ అభినందనలు తెలిపారు. స్వయం కృషితో చిరంజీవి చలనచిత్ర జీవితంలో అద్భుత ఫలితాలను సాధించారన్నారు. రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలతో ఆయన సామాజిక సేవలో అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు.

# బిజెపి రాష్ట్ర నూతన కార్యవర్గం ప్రకటన

## - పార్టీ కీలక నేతలకు ప్రాధాన్యతతో కూడిన పదవులు

విజయవాడ, ఆగస్టు 22, ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ బిజెపి రాష్ట్ర నూతన కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు. కార్యవర్గంలో పార్టీ కీలక నేతలందరికి ప్రాధాన్యతతో కూడిన పదవులు అప్పగించారు .దాదాపు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి కీలక నేతలకు నూతన కార్యవర్గంలో చోటు దక్కింది. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బిట్ర శివన్నారాయణ,( గుంటూరు) గారపాటి సీతారామాంజనేయ చౌదరి,( ఏలూరు) కాపు రామచంద్రారెడ్డి, (అనంతపురం) పుట్టేటి సురేందర్ రెడ్డి,(నెల్లూరు ) పైడి వేణు గోపాలం,( శ్రీకాకుళం) శ్రీ.కోలా ఆనంద్( తిరుపతి), బొల్లిన నిర్మలా కిషోర్ ( ఏలూరు), గుడిసె దేవానంద్, (శ్రీ సత్యసాయి) డాక్టర్ అశోక్ రాజు(చిత్తూరు) ఆడారి ఆనంద్ కుమార్(అనకాపల్లి) నియమితులయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా సన్నారెడ్డి దయాకర్ రెడ్డి( తిరుపతి) నాగోతు రమేష్ నాయుడు, (అన్నమయ్య) మట్టా ప్రసాద్(కృష్ణ), సాలగ్రామ లక్ష్మీప్రసన్న(కాకినాడ) నియమితులయ్యారు. రాష్ట్ర కార్యదర్శులుగా కె సురేంద్ర మోహన్,( విశాఖపట్నం)రెడ్డి పావని ( విజయనగరం) బొమ్ముల దత్తు, (తూర్పు గోదావరి), సురవరం గీతా మాధురి(కర్నూలు). బొడ్డు నాగ లక్ష్మి,(ఎన్టీఆర్.విజయవాడ).మేకల హనుమంత రావు,( పల్నాడు) ,సందిరెడ్డి శ్రీనివాసులు (అనంతపురం) బోగిరెడ్డి ఆదిలక్ష్మి( పశ్చిమ గోదావరి) ఉమ్మిడి సుజాత (విశాఖపట్నం), ఈరోజి స్వప్న కుమారి (అల్లూరి సీతారామరాజు) రాష్ట్ర కోశాధికారిగా మొగళ్ల నాగేంద్రరావు(విశాఖపట్నం) రాష్ట్ర సంయుక్త కోశాధికారిగా కందుకూరి సత్య నారాయణ (నెల్లూరు) రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా బి.ఎల్.ఎన్.పవన్ (ఎన్టీఆర్ విజయవాడ) ,రాష్ట్ర సెల్స్ కన్వీనర్‌గా .కె.చిరంజీవి రెడ్డి (అనంతపురం) రాష్ట్ర సెల్స్ కోకన్వీనర్ గా.నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి( ప్రకాశం) నియమితులయ్యారు.

## బుడమేరుపై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు

విజయవాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి: బుడమేరు పొంగుతుందని సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఎల్‌ఏ బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఉదయం కండ్రిక వద్ద నుంచి గుణదల 33 తూముల వరకు బుడమేరు, కాలువలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...గత వర్షాకాలంలో బుడమేరు కాలువల్లోకి ఎగువ ప్రాంతాల నుంచి క్కొసారిగా భారీగా వరద నీరు వచ్చి చేరడంతో సింగ్‌నగర్ ప్రాంతం వరద ముప్పును ఎదుర్కొన్న సంగతి తెలిసిందే అని అన్నారు ఆ సమయంలో కృష్ణానదిలోకి నీరు వెళ్ళే మార్గాలు సరిగా లేకపోవడం, కాలువల్లో గండ్లు పడటం వల్లే ముంపు పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు శ్రుతిమించాయి: మాజీ మంత్రి సాకే శైలజానాథ్




విజయవాడ, ఆగస్టు22, ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో కూటమి ఎమ్మెల్యేల అరాచకాలు శృతిమించాయని, అయినా ఒక్కరిపైనా కేసు నమోదు కావడం లేదని మాజీ మంత్రి వైసిపి నేత సాకే శైలజానాథ్ విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అరాచకాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేలకు చంద్రబాబు వంతపాడుతున్నారని అన్నారు. దీంతో రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, మహిళలు, ఉద్యోగులు ప్రతిపక్ష నాయకులపై దాడులు యథేశ్చగా సాగుతున్నాయని పేర్కొన్నారు. 14 నెలల పాలనలో దాడులు, దౌర్జన్యాలతో సుపరిపాలన అనే అర్థాన్నే మార్చేశారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎక్కడా పరిపాలన సాగడం లేదని పేర్కొన్నారు. వ్యవస్థలను ప్రణాళికాబద్ధంగా నాశనం చేస్తున్నారని విమర్శించారు. టిటిడి ఛైర్మన్ పదవికి మచ్చ పవిత్రమైన శ్రీవారి క్షేత్రంలో ఉండి బిఆర్ నాయుడు అనకూడని పదాలు వాడుతున్నాడని మాజీ మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా ఆయన వ్యవహారశైలి ఉందని పేర్కొన్నారు. నూజెన్, ఆర్థోఆయిల్ పేరుతో ప్రజలను వంచించాడని అన్నారు. అలాగే అటవీ సిబ్బందిపై దాడిచేసిన బుడ్డా రాజశేఖర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని, అటవీ సిబ్బందిపై దాడిచేస్తే పవన్‌కల్యాణ్‌లో స్పందన లేదని విమర్శించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా కామాక్షి అమ్మవారికి లక్ష కుంకుమార్చన



తిరుమల, ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి: టిటిడిఆధ్వర్యంలోని తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం లక్షకుంకుమార్చన శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయఅర్చకులు కామాక్షిఅమ్మవారికి శ్రావణమాసంలో చివరి శుక్రవారం పవిత్రంగా లక్షకుంకుమార్చన వేదోక్తంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గణపతిపూజ, లక్షకుంకుమార్చనతో మొదలుపెట్టిన అర్చకులు మధ్యాహ్నం లక్షకుంకుమార్చన చేశారు. సాయంత్రం 6గంటలకు స్వామిఅమ్మవార్లు తిరువీధి ఉత్సవంలో ఊరేగింపుగా భక్తులకు దర్శనమిచ్చారు. .ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని వేడుకున్నా

### - మంత్రి డోలాబాలవీరాంజనేయులు



తిరుమల, ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి: దేశంలోని ఎన్‌డిఎ ప్రభుత్వ సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమానికి పెద్దపీట వేశారని, పేదప్రజల ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నారని రాష్ట్రమంత్రి డోలబాల వీరాంజనేయులు తెలిపారు. ఏడాదిపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం జరిగిందన్నారు. మరిన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని సిఎం చంద్రబాబు కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ఇందుకు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని ప్రార్థించానన్నారు. తిరుమలలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. కుటుంబంతో కలసి శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనంలో మంత్రి బాలవీరాంజనేయులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అన్నీ శుభాలు



తిరుమల, ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి: అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని ఆశీస్సులందుకుంటే అన్నీ శుభాలు కలుగుతాయని ప్రముఖులు విశ్వాసం వెలిబుచ్చారు. శుక్రవారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్‌కరోలే కుటుంబంతో కలసి, సినీనిర్మాత డివివి దానయ్య, ఎస్‌పిఎఫ్ డిజి డాక్టర్ త్రివిక్రమ్‌వర్మ దంపతులు ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. శ్రీవారి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటి ఘాట్‌లో రెండు ప్రమాదాలు

తిరుమల, ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలనుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో శుక్రవారం మధ్యాహ్నం రెండు ప్రమాదాలు జరిగాయి. శ్రీవారి దర్శనానంతరం కారులో తిరుపతికి దిగుతున్న భక్తులు ఘాట్‌లో 26వ మలుపువద్ద బ్రేక్‌ఫెయిలవడంతో ముందువెళుతున్న తిరుమల డిపో ఆర్టీసి బస్సును ఢీ కొంది. ఈ సంఘటనలో కారులోప్రయాణీకులకు స్వల్పగాయాలయ్యాయి. బ్రేక్ ఫెయిలవడంతో జరిగిన ప్రమాదంతో ఘాట్‌లో ట్రాఫిక్ స్తంభించింది. వాహనాలకు అంతరాయం ఏర్పడింది. అలిపిరి ఏవిఎస్ఒ రమేశ్‌కృష్ణ సిబ్బందితో అక్కడకు చేరుకుని కారును తప్పించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది. అలాగే సాయంత్రం మొదటిఘాట్‌లో తిరుగుప్రయాణమైన విజయవాడ భక్తుల వ్యాన్ అదుపుతప్పి గోడను ఢీకొంది. ముందుభాగం దెబ్బతింది. 10మంది విజయవాడ భక్తుల్లో ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరంతా స్వల్పగాయాలవడంతో 108లో తిరుపతికి తరలించారు. ప్రమాదాలకు గురైన వాహనాలను అలిపిరికి తరలించారు.

## బెంగళూరులో ప్రారంభమైన ఆస్ట్రేలియా ఇండియా రోలర్ స్కేట్ పసిఫిక్ కప్ 2025




హైదరాబాద్, ఆగస్టు22, ప్రభాతవార్త: ఆస్ట్రేలియా ఇండియా రోలర్ స్కేట్ పసిఫిక్ కప్ 2025 శుక్రవారం బెంగుళూరులో ప్రారంభమైంది. బెంగుళూరు ఆస్ట్రేలియన్ హైకమిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి నిర్వహించే ఈ కార్యక్రమం ఈ నెల 31 వరకు జరగనుంది. ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్ కమిషనర్ హెరియట్ వైట్, ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ సంగీత కృష్ణ మూర్తి మాట్లాడుతూక్రీడలు దేశాల మధ్య బంధాలను మరింత బలోపేతం చేస్తాయన్నారు. అంతే కాకుండా క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంచడమే కాకుండా మానసికోల్లాసాన్ని కూడా కల్పిస్తాయన్నారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు విజయాన్ని సాధించి దేశానికి మంచి పేరుతీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్జున్ అవార్డు గ్రహీత అనుప్‌కుమార్, భారత క్రీడాకారులు చైత్రదీపిక, హృతిక్, తదితరులు పాల్గొన్నారు.

## దేవుని ఆశీస్సులు దేశప్రజలందరిపై ఉండాలి

### - బిసివై పార్టీ అధినేత రామచంద్రయాదవ్



తిరుమల, ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి: లోకక్షేమం కాంక్షిస్తూ పుంగనూరులో మూడురోజులపాటు శ్రీలక్ష్మీనరసింహస్వామి సహిత మహా సుదర్శన యాగం నిర్వహించడం జరిగిందని బిసివై పార్టీ అధినేత బోడేరామ చంద్రయాదవ్ తెలిపారు. కలియుగదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు దేశప్రజలందరిపై ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. మహాసుదర్శనయాగం పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం తిరుమలకు చేరుకుని కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో కుటుంబసభ్యులతో కలసి ఆయన ఆలయంలోనికి చేరుకుని గోవిందుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నం. 32/TO/DB/EE/R&B/TKL/2025-26 తేది: 18.08.2025
శ్రీకాకుళం జిల్లాలో కూలిపోయిన స్లాబ్ కల్వర్ట్ యొక్క 1 నం. తాత్కాలిక పునరుద్ధరణ కొరకు టెండర్లు. అంచనా ధర: రూ.4.50 లక్షలు. బిడ్స్ ఆన్‌లైన్ జారీ కొరకు తేది, సమయం : 20.08.2025 మ.3.00గం. నుండి 27.08.2025 మ.3.00గం. వరకు. బిడ్స్ డాక్యుమెంట్ల వివరాలను http://www.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/-, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), టెక్కలి.
DIPR.NO. 17331/CL/ADVT/1/1/2022-23 తేది: 22.08.2025

# ఆదాయానికి మించి ఆస్తుల్లో కార్మికశాఖ పరిపాలనాధికారి ఇంట్లో ఏసిబి సోదాలు



**తిరుపతి,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆయన కార్మికశాఖలో క్రిందిస్థాయి నుండి పైకి ఎదిగిన అధికారి. ఆయన మాటలు కార్మికులకు తేనెలా ఉన్నా ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించాడనే ఫిర్యాదులు భారీగా అవినీతినిరోధకశాఖ(ఏసిబి)కి అందాయి. ఆ పక్కా సమాచారంతో విజయవాడ ఏసిబి హెడ్‌క్వార్టర్ నుండి ఆదేశాలతో తిరుపతిలోని కేశవాయనగుంటలో ఉన్న కార్మికశాఖ సంయుక్తకమిషనర్ కార్యాలయంలోని పరిపాలనఅధికారి ఎం.బాలూనాయక్ ఇంటిపై శుక్రవారం ఉదయం ఏసిబి అధికారులు దాడులు చేశారు. ఉదయం ఇంట్లోనే ఉన్న బాలునాయక్‌ను ఏసిబి అదనపు ఎస్పీ విమలకుమారి ఆధ్వర్యంలో రెండు బృందాలు సమగ్రంగా విచారణ చేశాయి. అందిన ఆధారాలతో ఇంట్లోని రికార్డులు, బంగారు నగలు, బ్యాంకు బ్యాలెన్స్ పాసుపుస్తకాలు, ఆస్తులకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఏకకాలంలో తిరుపతిలోని కేశవాయనగుంట ఇంట్లో, గతంలో ఆయన పనిచేసిన మదనపల్లి ,రాయచోటి కార్మికశాఖ కార్యాలయాలు, ఆయనకు సంబంధించిన ఇళ్ళలో, బంధువుల ఇళ్ళలో, కర్నూలులోని ఆయన కార్యాలయంలో ఏసిబి దాడులు కొనసాగిస్తుంది. తిరుపతిలో సాయంత్రం వరకు సాగిన ఈ దాడుల వివరాలను ఎంతమేరకు ఆస్తులు కూడబెట్టారు, బ్యాంకు వివరాలు, బంగారు తదితర వివరాలను శనివారం ఏసిబి వెల్లడించనుంది.

## ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు అమెరికాలో అరుదైన గౌరవం

**విజయవాడ,ఆగస్టు22, పభాత వార్తప్రతినిధి:** రాజ్యసభ మాజీ సభ్యులు, విశ్వహిందీ పరిషత్ జాతీయ అధ్యక్షులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాల గ్రహీత, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌కు టెక్సాస్ రాష్ట్రంలో అరుదైన గౌరవం లభించింది. టెక్సస్ రాష్ట్ర ప్రభుత్వంతో సహా, డాలస్ పరిసర ప్రాంతంలోని మూడు ముఖ్య నగరాలైన ఫ్రిస్కో, గార్లండ్, లిటిల్ ఎల్మ్ నగరాల మేయర్లనుండి యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అభినందన పూర్వక అధికారిక గుర్తింపు పత్రాలు పొందడం తెలుగువారం దరికి గర్వకారణంగా నిలిచింది. గార్లాండ్ నగర మేయర్ డిలన్ హెడ్రిక్ తో జరిగిన ప్రత్యేక సమావేశంలో డా. యార్లగడ్డకు అధికారిక గుర్తింపు పత్రాన్ని మేయర్ స్వయంగా అందచేసి అభినందిం చారు. సాహిత్య రంగంలోనే గాక, సాంస్క ృతిక రాయబారిగా, రచయితగా, ఉత్తర, దక్షిణ ప్రాంతాల భారతదేశ వారధిగా తన రచనలతో సౌభ్రాతృత్వం, జా తీయ ఐక్యతను పెం పొందించి నదుకు గాను టెక్సాస్ రా ష్ట్ర ప్రభుత్వంతో సహా టెక్సాస్ రాష్ట్రంలోని లిటిల్ ఎల్మ్, గా ర్లాండ్, ఫ్రిస్కో నగ రాలు ఆయన్ను అభి నందిస్తూ లేఖలు విడుదల చేశాయి. ఫ్రిస్కోలో స్థానిక తెలుగు వారు ఏ ర్పాటు చేసిన ఆత్మీ య సమావేశంలో ఆయా నగరాల అధికార ప్రతినిధులు ఆచార్య యార్లగడ్డకు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రవాసాంధ్రులు డా. యార్లగడ్డ ను ఘనంగా సత్కరించారు. టెక్సాస్ రాష్ట్ర గవర్నర్‌కు, ప్రభుత్వానికి, ప్రజలకు, ఆయా నగరాల మేయర్లకు, ప్రజలకు లక్ష్మీప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో వేణు భాగ్యనగర్, ఆత్మచరణ్ రెడ్డి, గోపాల్ పోనంగి, డా. తోటకూర ప్రసాద్, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శారద సింగిరెడ్డి, అనంత్ మల్లవరపు, సమీర్, చాంద్ పర్వతనేని, సుబ్బారావు పర్వతనేని, లెనిన్ వేముల, ఉదయగిరి రాజేశ్వరి, రమణ్ రెడ్డి క్రిస్టపాటి, మాధవి లోకిరెడ్డి, డా. ఆళ్ల శ్రీనివాసరెడ్డి, డా. తుమ్మల చైతన్య, చినసత్యం వీర్నపు, కాకర్ల విజయమోహన్, అత్తలూరి విజయలక్ష్మి, ఎల్ శివకుమారి, జ్యోతి వనం, మడిశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



డా. యార్లగడ్డకు అధికారిక గుర్తింపు పత్రాన్ని అందిస్తున్న గార్లాండ్ నగర మేయర్ డిలన్ హెడ్రిక్

## ఇది వైకాంగ్రెస్‌పార్టీ ప్రజలకు చేసిన ద్రోహం కాదా?: వైఎస్ షర్మిల

**విజయవాడ,ఆగస్టు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ ముసుగు మళ్ళీ తొలగిందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ,భాజాపాకు వైకాపా...బీ టీం అని నిజ నిర్ధారణ జరిగిందన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతుతో మరోసారి తేటతెల్లమైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది మోడీ పక్షమేనని తేలింది. అవినీతి కేసులకు భయపడి భాజాపాకు వైకాపా మళ్ళీ దాసోహం అంటోంది. ఓటు చోరీతో రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైకాపాకు కనిపించదు. ఓ తెలుగు బిడ్డ,న్యాయ నిపుణుడిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే మద్దతు ఇవ్వలేరా? ఇది తెలుగు ప్రలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటో వైకాపా చెప్పాలి'అని షర్మిళ ప్రశ్నించారు.

## సత్యదేవుని సన్నిధిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

### పూజలో పాల్గొన్న పదివేల మంది మహిళలు..

**శంఖవరం, ఆగస్టు 22. ప్రభాతవార్త :** అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ఉచిత సామూహిక వరలక్ష్మి ్మ వ్రతాలు వైభవంగా నిర్వహించారు.శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ఉచిత సామూహిక వరలక్ష్మి ్మ వ్రతాలు నిర్వహించారు. శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మండపంతో పాటు,6 వ్రత మండపముల యందు మహిళలు ఈ వ్రతాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు దేవస్థానం ఇఓ వీర్ల సుబ్బారావు దంపతులు జ్యోతి వెలిగించి ఉచిత సామూహిక వరలక్ష్మీ ్మ వ్రతములు ప్రారంభించారు.అర్చకులు, వేద పండితులు వరలక్ష్మీ ్మ దేవితో పాటు, సత్యదేవుడు, అనంతలక్ష్మి ్మ అమ్మవారికి వివిధ ప్రత్యేక పూజలు నిర్వహించి, వరలక్ష్మీ ్మ దేవి వ్రతాలకు అర్చక స్వాములు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మహిళా భక్తులు తమ వెంట కొబ్బరికాయ, అరటి పండ్లు, పువ్వులు తీసుకొని రాగా మిగతా పూజా సామాగ్రి దేవస్థానం వారు ఏర్పాటు చేసారు.సుమారు పదివేల మంది మహిళా భక్తులు ఉచిత సామూహిక వరలక్ష్మీ ్మ వ్రతములు నిర్వహించుకున్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో సౌకర్యాలు ఏర్పాటు చేసారు. పూజలలో పాల్గొన్న భక్తులందరికీ వరలక్ష్మీ ్మ దేవి రాగి రూపు, రవికల ముక్కలు, స్వామి వారి ప్రసాదం అందజేసారు. మహిళా భక్తుల రాకపోకలకు ఉచిత బస్సులను ఏర్పాటు చేశారు.ముత్తైదువులు వేలాదిగా తరలిరావడంతో రత్నగిరి ప్రాంగణాలు కళకళలాడాయి.

# జూనియర్ ఎన్టీఆర్‌పై ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు దుర్మార్గం

### - నందమూరి హరికృష్ణ సతీమణిని అవమానిస్తే చర్యలుండవా?

### - వైఎస్సార్సీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఆగస్టు 22 (ప్రభాతవార్త బ్యూరో)** సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌పై అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అసభ్యంగా మాట్లాడిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను చంద్రబాబు మందలించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. సాక్షాత్తూ నందమూరి హరికృష్ణ సతీమణిని అవమానిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీడీపీ ఎమ్మెల్యేల అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి. టీడీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు బరితెగించి మహిళల పట్ల కూడా అనుచితంగా మాట్లాడటం, వ్యవహరించడం చూస్తున్నాం. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ పైన దారుణమైన వ్యాఖ్యలు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాల్సి న ముఖ్యమంత్రి చంద్రబాబు వారిని ప్రోత్సహిస్తూ, పైకి మాత్రం వారిపై ఆగ్రహంతో ఉన్నట్లుగా నటిస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లి నందమూరి హరికృష్ణ భార్య. స్వర్గీయ ఎన్టీఆర్ కోడలు. నందమూరి బాలకృష్ణ, పురంధేశ్వరికి స్వయాన వదిన. అంటే నందమూరి కుటుంబానికి చెందిన మహిళపైనే, ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో ఎమ్మెల్యేగా ఉన్న నాయకుడు నోరు పారేసుకుంటే, పైపై మందలింపుల డ్రామాతో సరిపెట్టడానికి చంద్రబాబు ఎందుకు తంటాలు పడుతున్నారు. మీ సతీమణి భువనేశ్వరిపై ఎవరో వ్యాఖ్యలు చేశారంటూ పెద్ద ఎత్తున యాగీ చేసిన చంద్రబాబుకు, తన సోదరి వరస అయ్యే హరికృష్ణ సతీమణి పై సాక్షాత్తు టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదు? నేను కొట్టినట్టు కొడతా.. మీరు ఏడ్చినట్టు ఏడ్వండి అన్న చందాన చంద్రబాబు తీరు ఉంది. నాలుగైదేళ్ల కిందట సోషల్ మీడియాలో మహిళల పట్ల పోస్టులు పెట్టారంటూ రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో సోషల్ మీడియా యాక్టివిస్టులను వెదికి వెదికి పట్టుకుని, జైళ్ళ పాలు చేశారు. మరి మీ పార్టీలోనే ఎమ్మెల్యేలుగా ఉన్న వారు, మీ కుటుంబంలోని ఒక మహిళ పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఎందుకు కఠినంగా స్పందించడం లేదో చంద్రబాబే చెప్పాలి. సీఎం అండతోనే టీడీపీ ఎమ్మెల్యేలు చెలరేగిపోతున్నార్ను అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. జూనియర్ ఎన్టీఆర్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సాటి నటుడిగా పవన్ కళ్యాణ్ ఎందుకు మోనంగా ఉన్నారని నిలదీశారు. ఎమ్మెల్యే టిక్కెట్ల కోసం చంద్రబాబుకు, నారా లోకేష్‌కు కోట్ల రూపాయలు ఇచ్చాం... ఇప్పుడు సంపాదించు కోవడం మా హక్కు అని టీడీపీ ఎమ్మెల్యేలు బాహాటంగా వ్యాఖ్యానిస్తున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రశాంతంగా ఉండే అనంతపురంలో కూటమి ప్రభుత్వ వచ్చాక అరాచకాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు పెచ్చు మీరాయన్నారు. ఇటీవల అనంతపురంలో మైనార్టీకి చెందిన మహిళను దగ్గుపాటి అసభ్యంగా దూషించారని తెలిపారు. ఇంటి స్థలానికి సంబంధించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

# మైపాడుకు కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి

### - టూరిస్టుల భద్రత కోసం బీచ్‌లో లైఫ్ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం :ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**గఇందుకూరుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త** మైపాడు బీచ్‌ను ఒక సమగ్ర ప్రణాళికతో కేరళ తరహా టూరిజం సెంటర్‌గా అభివృద్ధి చేయాలన్నది ముఖ్యమంత్రి చంద్రాబునాయుడు సంకల్పమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో కలిసి మైపాడులో నిర్వహించిన బీచ్ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మైపాడు బీచ్ అభివృద్ధికి సంబంధించిన కార్యచరణపై జిల్లాకలెక్టర్, టూరిజం అధికారులతో ఆమె చర్చించారు. అనంతరం బీచ్ సమీపంలో నిర్మిస్తున్న బంగారమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సంబంధించి ద్వార బందర ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ మైపాడు బీచ్ సమీపంలో ఉన్న ఉప్పు కాలువలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పీ 4 కార్యక్రమం ద్వారా సిల్ట్ క్లియరెన్స్ కు ముందుకు వచ్చిన స్థానికులను అబినందించారు. ఈ సిల్ట్ క్లియరెన్స్ చేయడం ద్వారా మత్స్యకారుల బోట్లు నేరుగా సముద్రంలో వెళ్లేందుకు రూట్ క్లియర్ అవుతుందన్నారు. దాదాపు 6 వేల మీటర్లు ఉన్న ఉప్పు కాలువలో కేరళ తరహా బోట్ రైడింగ్స్ నిర్వహించడం ద్వారా పర్యాటకులను ఆకర్షించవచ్చన్నారు. వీకెండ్స్ లో కుటుంబ సమేతంగా సరదాగా గడపాలంటే నెల్లూరు జిల్లాలో ఉన్న ఏకైక పర్యాటక కేంద్రమైన మైపాడు బీచ్‌ను అభివృద్ధి చేయాల్సి న అసవరం ఎంతైనా ఉందన్నారు. గతంలో పర్యాటకులు నెల్లూరు నుంచి మైపాడు బీచ్ చేరుకోవడానికి రోడ్డు మార్గం ప్రధాన అవరోధంగా ఉండేదని, గత ప్రభుత్వ హయాంలో కేవలం శిలాఫలకానికే పరిమితం అయి ఉన్న మైపాడు నెల్లూరు రహదారి నిర్మాణానికి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక కదలిక వచ్చిందని త్వరలోనే ప్రారంభోత్సవం చేసుకోబోతున్నామన్నారు. మైపాడు పర్యాటక రంగం అభివృద్ధి చెందితే హోటల్స్, రిసార్ట్‌లు, హోమ్ స్టేలు, ఫుడ్ కోర్టులు వంటి సౌకర్యాల ఏర్పాటుతో స్థానికులకు ఉపాధి దొరుకుతుందన్నారు. టూరిస్టుల భద్రత కోసం బీచ్‌లో లైఫ్ గార్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. మైపాడు బీచ్‌తో పాటు ఇందుకూరుపేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక ఇందుకూరుపేట మండలంలో లో ఓల్టేజి సమస్యను నివారించేందుకు కుడిత పాళెం వద్ద 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు సహాయ సహకారాలతో శంకుస్థాపన పరిమితం అయి ఉన్న ముదివర్తి- ముదివర్తిపాళెం కాజ్‌వే నిర్మాణాన్ని వేగవంతం చేశామన్నారు. పెన్నానదిపై ముదివర్తి- ముదివర్తి పాళెం కాజ్ వే నిర్మాణం పూర్తయితే ఇందుకూరుపేట-విడవలూరు మండలాల మధ్య ప్రస్తుతం గంటల్లో ఉన్న ప్రయాణ దూరం నిమిషాలకు చేరుతుందన్నారు.

## తప్పులకు ఆస్కారం లేకుండా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు

### రైతులకు ఇచ్చేముందు మరోసారి పూర్తి స్థాయి పరిశీలన : మంత్రి అనగాని సత్యప్రసాద్

**విజయవాడ,ఆగస్టు22,ప్రభాతవార్తప్రతినిధి:** గత ముఖ్యమంత్రి ఫోటోల పిచ్చితో తన బొమ్మను ముద్రించుకున్న పట్టాదారు పాస్ పుస్తకాల స్థానంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎటువంటి తప్పులకు అస్కారం లేకుండా పకడ్బందీగా సమాచారాన్నంతా క్షుణ్ణంగా పరిశీలించి ప్రింట్ చేయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖా మాత్యులు అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదని, ఇంతవరకు తప్పులతో ఒక్క పాస్ పుస్తకం కూడా ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లోని రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని, ఇందు కోసం 21 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు సిద్దంగా ఉన్నాయని చెప్పారు. మంచి ఉద్దేశ్యంతో రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని, అందుకు అందరూ సహకరించాలని కోరారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో 50 శాతం పుస్తకాల్లో తప్పుల తడకలే ఉన్నాయంటూ ఒక పత్రికలో వచ్చిన కథనాల్లో.,ప్రచారంలో వాస్తవం లేదన్నారు. గత ప్రభుత్వం కాలంలో హడావిడిగా చేసిన రీ సర్వే కారణంగా చాలా తప్పులు దొర్లాయని, వారిచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లోనూ ఆ తప్పులు ఉన్నాయని చెప్పారు. అయితే వీటిని సరి చేసేందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రీ సర్వే జరిగిన 6688 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా 2 లక్షల 79 వేల అర్జీలు వచ్చాయని, వాటన్నింటినీ వంద శాతం పరిష్కరించామని చెప్పారు. అంతే కాక ఆ తర్వాత 17,600 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, వాటిల్లో వచ్చిన లక్షా 85 వేల అర్జీలను పరిష్కరించామని చెప్పారు.

# తిరుమల గదుల్లో భక్తులకు సకల సదుపాయాలు

- యుద్ధప్రాతిపదికన విశ్రాంతి గృహాలు కాటేజీలు మరమ్మతులు
- రద్దీకి అనుగుణంగా మూడవ అన్నప్రసాదభవనం
- టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** మరోనెలరోజుల్లో తిరుమలలో ప్రారంభమయ్యే శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు వసతి సదుపాయం ఇబ్బంది లేకుండా చూడాలని, విశ్రాంతి గృహాలు కాటేజీల మరమ్మతులు సకాలంలో పూర్తిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. వసతికి సంబంధించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని గదుల్లో ఎలక్ట్రిక్ పనులు, మరుగుదొడ్లు,వేడినీళ్ళు ఇతర మరమ్మతులను వెంటనే చేపట్టి పూర్తిచేయాలన్నారు. బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24వతేదీ నుండి ప్రారంభంకానున్న నేపధ్యంలో భక్తుల వసతి సదుపాయాలు, అన్నప్రసాదాలు ఇతరత్రా సౌకర్యాలపై శుక్రవారం మధ్యాహ్నం అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒలు భాస్కర్, సోమ్లానాయక్, విఎస్ఒ సురేంద్రతో కలసి ఇఒ శ్యామలరావు సమీక్షించారు. బ్రహ్మోత్సవాల్లో తిరుమలకు వచ్చే భక్తులకు వసతి,ఇతర సౌకర్యాలకు సంబంధించి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వసతికల్పనవిభాగంతో సమన్వయంచేసుకుని ఇంజనీరింగ్ విభాగం పనులు పూర్తిచేయాలన్నారు యాత్రికుల వసతిసముదాయాల్లోనూ సెంట్రలైజ్డ్ బుకింగ్ విధానం అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలలో భక్తులరద్దీ పెరిగినందున వెంగమాంబ అన్నప్రసాదం భవనంలో భక్తులు వేచిఉండే పరిస్థితులు కనిపిస్తున్నాయని, వేచిఉండే సమయం కూడా ఎక్కువగా ఉన్నందున మరో ప్రాంతంలో కూడా అన్నప్రసాద భవనం ఏర్పాటుచేయడానికి పరిశీలించాలని ఆదేశించారు. ఇప్పటికే తిరుమలలో యాత్రికుల వసతి సముదాయం (పిఎసి)4లో మినీ అన్నప్రసాద భవనం నడుపుతున్నారు. మరోమూడోచోట భక్తుల అవసరాలకు అనుగుణంగా మరో అన్నప్రసాద భవనం పిఎసిల ప్రాంతంలోనే ఏర్పాటుకు మార్గం సుగమంచేస్తున్నారు. ఇక తిరుమలలోని నూతనంగా ఏర్పాటుకానున్న హోటళ్ళు, ఫాస్ట్‌పుడ్‌సెంటర్లులో ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. అలాగే పంచాయతి,రెవెన్యూ విభాగాలు ఫాస్ట్‌పుడ్‌సెంటర్లు, హోటళ్ళలో ఏర్పాటుచేసిన ధరలపట్టికను పరిశీలించాలని స్పష్టంగా తెలిపారు. సాంప్రదాయ భోజనం భక్తులకు అందించాలన్నారు. లడ్డూప్రసాదం వితరణ శాలలో అన్ని కౌంటర్లు పనిచేయాలన్నారు. భక్తుల నుండి సేకరించే అభిప్రాయాలపై సమీక్షించి అమలుకు చూడాలన్నారు.

## త్వరలో భూమన జైలుకెళ్లడం ఖాయం

### - ఆయన అక్రమంగా కోట్లుసంపాదించారు

### - రాష్ట్రబయోడైవర్సీటీ ఛైర్మన్ విజయకుమార్

**తిరుపతి,ఆగస్టు 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఛైర్మన్‌గా పనిచేసిన వ్యక్తి కోట్లరూపాయలు అక్రమాస్తులు సంపాదించాడని, ఆయన టిటిడి నిధులు దుర్వినియోగంచేసి తప్పుచేశాడని వైసిపి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిపై టిడిపి అధికారప్రతినిధి, రాష్ట్ర బయోడైవర్సిటీ ఛైర్మన్ నీలాయపాళెం విజయకుమార్ ఘాటైన విమర్శలు చేశారు. తప్పుచేసిన భూమన ఎక్కడికీ తప్పించుకుపోలేడన్నారు. చట్టంముందు దోషిగా ఆయనను నిలబెడతామని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన త్వరలో జైలుకెళ్ళడం ఖాయమని నీలాయపాళెం అన్నారు .టిటిడిపై దుష్ప్రచారం చేస్తూ హిందూ ధర్మాన్ని విమర్శిస్తున్న భూమన కరుణాకర్‌రెడ్డి ప్రస్తుత టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును విమర్శించడం ఏమిటన్నారు. ఆయన చేసే మంచిపనులు, నిజాయితీని చూసి విమర్శించే అర్హత భూమనకు లేదన్నారు. ఆయన కష్టంతో పైకివచ్చిన వ్యక్తిఅన్నారు. టిటిడిలో ఛైర్మన్‌గా పనిచేసిన కాలంలో కరుణాకర్‌రెడ్డి చేసిన అవినీతిని త్వరలోనే బయటపెడతామని అన్నారు. శుక్రవారం ఉదయం తిరుపతిలో టిడిపి నాయకులు వట్టికుంట శంకరనారాయణ, ఊకా విజయకుమార్, పాతకం వెంకటేశ్‌తో కలసి విజయకుమార్ మీడియా సమావేశంలో భూమన కరుణా కర్‌రెడ్డిపై ఘాటుగా స్పందించారు.

గత కొంతకాలంగా కరుణాకర్‌రెడ్డి ఓ పత్రిక టిటిడిపై దుమ్మెత్తిపోయడమే పనిగా పెట్టుకుని తప్పుడు కథనాలు వండి వారిస్తున్నారని వ్యంగ్యాలు చేశారు.

# వరలక్ష్మిగా అనుగ్రహించిన కనకదుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 22, ప్రభాతవార్త** శ్రీ దుర్గామలేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతాల సందర్భంగా రెండు బ్యాచ్‌లుగా నిర్వహించబడిన ఈ వ్రతాలు ఉదయం 7 గంటల నుండి 9 వరకు రు.1500 రుసుముతో ఆర్జిత సేవగాను, ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు ఉచితంగాను ఘనంగా నిర్వహించామని, ఈ రెండు బ్యాచ్‌ల వ్రతాల్లో పాల్గొన్న వారికి కుంకుమ, జాకెట్ ముక్క, శ్రీ అమ్మవారి ప్రసాదం, శక్తి కంకణం అందించామని ఈవో వికె శీనా నాయక్ తెలిపారు. వ్రతానంతరం మహిళ భక్తులకు అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం ఏలూరు న్యూ అశోక్‌నగర్‌కు చెందిన పి శ్రీరామ్ సీతారామయ్య ప్రియాంక దంపతులు త్రిలోక్య ఆర్య పేరు మీద రు.1,00,000/-ల విరాళాన్ని నిడమానూరు రామాలయం వీధికి చెందిన శివరామకృష్ణ ప్రసాద్ జేష్ఠ దంపతులు రూ.1,00,005/-లు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం, అమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.



వరలక్ష్మిగా కొలువైన దుర్గమ్మ



దాతలకు దుర్గమ్మ జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

# ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు : మంత్రి నాదెండ్ల మనోహార్



**విజయవాడ,ఆగస్టు22,,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు సంక్షేమంతోపాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తుంటారని, ఆవిధంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్దనే గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. 6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 16,67,032 రేషన్ కార్డుల అప్లికేషన్స్ కి అప్రూవల్ ఇచ్చామని,కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్ లైన్ లో ధరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రేషన్ పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు. రేషన్ డెలివరీ లో సర్వీసు పెరిగిందన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారీ స్థాయిలో సాంకేతికతను ఉపయోగించి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం దేశంలో బహుశా ఇదే మొదటిసారి అని అన్నారు. స్మార్ట్ కార్డుల్లో ప్రభుత్వ చిహ్నాంతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు, సేఫ్టీ కోసం క్యూఆర్ కోడ్, కస్టమర్ టోల్ ఫ్రీ నంబర్ కూడా ఉంటుందన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఎవరైనా ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చన్నారు. 2 నెలలుగా స్మార్ట్ రేషన్ కార్డుల కసరత్తు చేశామన్నారు. చివరి మైలులో ఉన్న వ్యక్తికి కూడా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. స్మార్ట్ కార్డులు రాష్ట్రం నుంచి జిల్లాకు అక్కడ నుంచి మండలాలకు, మండలాల నుంచి ఆయా రేషన్ షాపులకు బాక్స్ ల్లో భద్రంగా క్యూఆర్ కోడ్ తో చేరుస్తామన్నారు. దీనివల్ల ట్రేస్ బులిటీ సులువుగా ఉంటుందన్నారు.

ఇప్పటికే ప్రతి నెలా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన దాదాపు 16,73,000 మందికి రేషన్ ను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు.ఆగస్టు 25 నుంచి 9 జిల్లాల నుంచి ఉచిత స్మార్ట్ కార్డుల పంపిణీని ఆయా జిల్లాల్లో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో ప్రారంభిస్తారన్నారు.



# శ్రీలంక మాజీ అధ్యక్షుడు విక్రమ్ సింఘే అరెస్టు

## ప్రభుత్వ నిధుల దుర్వినియోగం ఆరోపణలు

### సిఐడి అదుపులో మాజీ అధ్యక్షుడు

**కొలంబో, ఆగస్టు 22:** శ్రీలంక మాజీ అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేను శుక్రవారం అరెస్టు చేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించి ఆయనపై తీవ్ర ఆరోపణలు రావడంతో ఈ చర్యలు తీసుకొన్నారు. ఈ విషయాన్ని స్థానిక పోలీసు అధికారులు ధ్రువీకరించినట్లు ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ పేర్కొంది. ప్రస్తుతం విక్రమసింఘే కొలంబో సిఐడి ఆధీనంలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆయనకు సమన్లు అందజేసి విచారణ కూడా చేపట్టారు. 2023 సెప్టెంబరులో విక్రమసింఘే లండన్‌లో పర్యటించారు. తన భార్యతో కలిసి ఓ విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్నారు. ఆ విస్తృత విదేశీ పర్యటన అధికారంగా చేపట్టింది కాదని తర్వాత ప్రకటించారు. కానీ, దానికి ప్రభుత్వ నిధులను వినియోగించారు.

హవానాలో జి-77 సద స్సులో హాజరై తిరిగి వస్తూ లండన్‌కు వెళ్లిన ప్పుడు తన భార్య ఖర్చులను ఆమే పెట్టు కుందని ప్రభుత్వ నిధులను వినియోగించలేదని విక్రమసింఘే వాదిస్తున్నారు. కానీ, సిఐడి మాత్రం ఆ పర్యటనలో ప్రభుత్వ సొమ్మునే వాడారని.. దీంతోపాటు ఆయన అంగరక్షకులకు కూడా చెల్లింపులు చేశారని చెబుతోంది. ఇక ఆయనను ఫైనాన్షియల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ విచారించి కొలంబో ఫోర్ట్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చింది.

రణిల్ విక్రమసింఘే 2022లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి వరకు పదవిలో ఉన్న గొటబయ రాజపక్సె వైదొలగడంతో ఈ బాధ్యతలను స్వీకరించారు. దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించారన్న పేరును ఆయన సంపాదించుకున్నారు. 2024 ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

## గోడదూకి లోపలికి ఆగంతకుడు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతాపరమైన ఉల్లంఘన చోటుచేసుకుంది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ ప్రాంతంలో ఒక చొరబాటుదారుడు చెట్టు ఎక్కి గోడ దూకి పార్లమెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించాడు. శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు భవన్ వైపు నుంచి గోడ దూకి కొత్త పార్లమెంట్ భవనానికి చెందిన గరుడ గేట్ వద్దకు చేరుకున్నాడని అధికారులు తెలిపారు. ఆ చొరబాటుదారుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి. 2023లో



పార్లమెంట్ శీతాకాల సమావేశాల వేళ లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగిన 22 ఏళ్లు అయిన డిసెంబర్ 13న ఆ ఘటన చోటుచేసుకోవడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదే రకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. గతేడాది ఆగస్టులో కూడా ఈ తరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు ఆ నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు. తాజా ఘటనలో పేర్కొన్న నిందితుడిది ఉత్తరప్రదేశ్. అతడి పేరు రామా అని అధికారులు వెల్లడించారు. 20 ఏళ్ల ఆ వ్యక్తి మానసిక పరిస్థితి సరిగాలేదని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే అతడు ఏ ఉద్దేశంతో ఇలాంటి చర్యకు పాల్పడ్డాడో తెలుసుకునేందుకు ఐబి, ఢిల్లీ పోలీసులకు చెందిన ప్రత్యేక విభాగం అతడిని ప్రశ్నిస్తోంది.



## ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా

# ఎథెల్ కాటర్‌హామ్ రికార్డు

**లండన్, ఆగస్టు 22 :** ఎథెల్ కాటర్‌హామ్.. ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా ఖ్యాతి గాంచారు. ఆమె తన 116వ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. గురువారం అంటే ఈ నెల 21వ తేదీ సర్రేలో లైట్‌వాటర్‌లోని సంరక్షణ కేంద్రంలో ఆమె ఈ వేడుకలు చేసుకున్నారు. తన కుటుంబసభ్యులతో కలిసి ఆమె చాలా సాదాసీదాగా ఈ జన్మదినాన్ని జరుపుకున్నాని హాల్‌మార్క్ కేర్ హోమ్స్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఎథెల్ పుట్టినరోజు సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. దీంతో ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ఎథెల్ కుటుంబసభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అయితే ఏ యేడాది జన్మదినం సందర్భంగా ఎథెల్ కేటర్ హామ్ ఎవరికి ఎటువంటి ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. అయితే కింగ్ చార్లెస్-3 ఆమెతో మాట్లాడటానికి సిద్ధంగా ఉంటే అంగీకరిస్తామని సంరక్షణ కేంద్రం వివరించింది. ఇక దేశంలో 100వ జన్మదిన వేడుకలు జరుపుకొనే పౌరులను అభినందిస్తూ.. వ్యక్తిగతంగా బ్రిటన్ చక్రవర్తి లేఖ రాసారు. ఆ క్రమంలో ఎథెల్ కాటర్‌హామ్‌కు గతేడాది 115వ పుట్టినరోజు సమయంలో కింగ్ చార్లెస్-3 లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమెను అభినందనలతో ముంచెత్తారు.

1909, ఆగస్టు 21వ తేదీన ఎథెల్ కాటర్‌హామ్ జన్మించారు. అంటే టైటానిక్ విపత్తుకు సరిగ్గా మూడేళ్ల ముందు ఆమె జన్మించారు. ఆమె.. తన 18వ ఏటా భారత్‌కు వచ్చారు. భారత్‌లో ఒక సైనిక కుటుంబానికి సహాయకురాలిగా విధులు నిర్వహించేందుకు ఆమె ఈ దేశానికి వచ్చారు. కొద్దిరోజుల తర్వాత ఆమె స్వదేశానికి పయనమయ్యారు. ఆ కొద్దిరోజులకే ఆమె ఒక పార్టీకి వెళ్లారు. ఆ పార్టీలో నార్మన్ కాటర్‌హామ్‌తో ఆమెకు పరిచయం అయింది. అది కాస్తా ప్రేమగా మారింది. ఈ నేపథ్యంలో 1933లో నార్మన్ కాటర్‌హామ్‌తో ఆమెకు వివాహం జరిగింది. తర్వాత ఆ జంట హాంకాంగ్‌కు తరలివెళ్లింది. ఆ తర్వాత జిబ్రాల్టర్‌కు మకాం మార్చింది. చివరకు దక్షిణ ఇంగ్లాండ్‌లో స్థిరపడింది. అయితే 1976లో భర్త నార్మన్ కాటర్‌హామ్ మరణించారు. ఇక ఎథెల్ కాటర్ హామ్‌కు ముగ్గురు మనవళ్లతోపాటు ఐదుగురు మునిమనవళ్లు ఉన్నారు.

ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలు ఇనా కాన్‌బారో లూకాస్. ఆమె వయసు 116 సంవత్సరాలు. నన్‌గా పనిచేసే ఆమె 116వ యేట మరణించింది. ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే అత్యంత వృద్ధురాలిగా ఎథెల్ కాటర్‌హామ్ ఖ్యాతి పొందారు.

# కర్ణాటక డి.సిఎం ఆరెస్సెస్ గీతాలాపన



## చర్చనీయాంశంగా మారిన డికె తీరు

### అసెంబ్లీలోనే ఆలపించడంపై రాజయకీయ వర్గాల్లో ఊహాగానాలు

**బెంగళూరు, ఆగస్టు 22:** కర్ణాటకలో సిఎం మార్పు అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొనసాగుతున్నాయి. అయిదేళ్లు తానే ముఖ్యమం త్రినని ఓ వైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా అటు ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ తన చేతుల్లో ఏమీలేదంటూనే ఆశ పడటంలో తప్పు లేదు కదా అనే సంకేతాలిస్తున్నారు. ఈ పరి ణామాల నేపథ్యంలో తాజాగా డికె వ్యవహ రించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన నమస్తే సదా వత్సలేను ఆయన పాడడంతో బిజెపి నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ బల్లలపై చప్పట్లు చరుస్తూ నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట చర్చ మొదలైంది. తనకు సిఎం పీఠం ఇవ్వకపోతే బిజెపిలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈ విధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో మోడీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలు వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సిఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి. అయితే సిఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికైనా ముఖ్యమంత్రి పదవి స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డికె, తన వ్యాఖ్యల వల్ల ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు.



## బెంగాల్ జైళ్లలో ఎఐ

# కరడుగట్టిన ఖైదీలపై నిఘా

**కోల్‌కతా, ఆగస్టు 22:** జైళ్లలో నేరుగా కదలికలను ఎప్పటికప్పుడు గమనించడానికి బెంగాల్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటుంది. నేరగాళ్లపై నిఘా కోసం ఎఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇటీవల బెంగాల్‌లోని పరివర్తన కేంద్రాల్లో శిక్ష అనుభవిస్తున్న కరడుగట్టిన నేరగాళ్లు బయట జరిగే నేరాలకు జైళ్ల నుంచి ప్రణాళికలు వేయడం, గంజాయి అక్రమ రవాణా, బెదిరింపులు, హత్యలు వంటి నేరాలకు ప్లాన్ చేస్తుండటంతో జైలు కేంద్రాలు నేరాలకు నిలయాలుగా మారాయన్నారు. అటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించి, అడ్డుకునేందుకు వీలుగా ఎఐ ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బెంగాల్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 60 పరివర్తన కేంద్రాల్లో ఇప్పటికే అత్యాధునిక కెమెరాలు ఉన్నప్పటికీ ఖైదీలు తమ దృష్టి నుంచి తప్పించుకుంటున్నారని పోలీసులు పేర్కొన్నారు. అందువల్లే వాటిని ఎఐతో అనుసంధానిస్తున్నామన్నారు. ప్రతి ఖైదీ బయోమెట్రిక్ వివరాలను ఇందులో పొందుపరుస్తామన్నారు. ఇవి సాధారణ కెమెరాల్లా రికార్డు అవడమే కాక జైలు లోపల అనుమానాస్పద కదలికలు, తగాదాలు, విధ్వంసం, తప్పించుకునే ప్రయత్నాలు వంటి వాటిని గుర్తించి వెంటనే జైలు గార్డులను అప్రమత్తం చేస్తాయని తెలిపారు. ఇందులో ఉన్న ముఖ గుర్తింపు ద్వారా భోజన సమయాల్లో, హాజరు తీసుకునే సమయంలో గైర్హాజరైన వారిని, పారిపోవడానికి ప్రయత్నించిన వారిని ట్రాక్ చేసి అధికారులను అప్రమత్తం చేస్తుందన్నారు. ముఖ్యమైన కేసుల్లో అరెస్టయిన కరడుగట్టిన నేరగాళ్ల ప్రత్యేక నిఘాలో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా ఎఐ ద్వారా జైళ్లలో సెల్‌ఫోన్లు, పదునైన ఆయుధాలు, మాదకద్రవ్యాలు వంటి నిషేధిత వస్తువులను గుర్తించవచ్చని తెలిపారు.

ఈ ఎ1- ఆధారిత వీడియో విశ్లేషణలు ఖైదీల ప్రవర్తన, మానసిక ఒత్తిడి, ఆత్మహత్య ధోరణులను కూడా అంచనా వేయగలవన్నారు. దీనివల్ల అధికారులు ముందుగానే జోక్యం చేసుకుని దిద్దుబాటు చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు.

# మీరు చోద్యం చూస్తున్నారా?

## ఆధార్‌కార్డును గుర్తింపుగా అంగీకరించాల్సిందే..

### 'బీహార్ ఓట్ల తొలగింపు'లో పార్టీల తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఓటర్ల జాబితా సవరణ తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. బీహార్ ఎన్నికలకు ముందు సుమారు 65 లక్షల మంది ఓట్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారంటూ వస్తున్న వార్తలు దేశవ్యాప్తంగా రాజకీయంగా తీవ్ర సంచలనంగా మారాయి. చివరికి ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరడంతో.. తాజాగా అత్యున్నత న్యాయస్థానం కీలక ఆదేశాలు ఇచ్చింది. ఓట్ల తొలగింపుపై దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. తొలగించిన ఓట్లను తిరిగి చేర్చేందుకు.. అవసరమైన ధ్రువపత్రాల జాబితాలో ఆధార్ కార్డు ను కూడా చేర్చాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని (ఇసిఐ) ఆదేశించింది. ఓటర్ల జాబితా సవరణ కోసం సమర్పించాల్సిన 11 ధ్రువపత్రాల్లో ఆధార్ కార్డు కూడా ఉండేలా చూడాలని ఈ సందర్భంగా ఈసీకి సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ ఓట్లను జాబితా నుంచి తొలగించారని లక్షలాది ఓటర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. దీనికోసం ఆ రాష్ట్రంలో ప్రస్తుతం ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కొనసాగుతోంది. ఈ ప్రక్రియపై సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు ఇచ్చింది. జాబితా నుంచి పేర్లు తొలగించిన వారు నివాస ధృవీకరణ కోసం ఆధార్ కార్డును కూడా సమర్పించవచ్చని సూచించింది. వారు సమర్పించిన ఆధార్ కార్డులను ఎన్నికల సంఘం తప్పకుండా ఆమోదించాలని తేల్చి చెప్పింది.

**రాజకీయ పార్టీలపై సుప్రీంకోర్టు అసంతృప్తి:** బీహార్‌లో ఓటర్ల జాబితాలో లక్షల మంది ఓట్లు తొలగించారంటూ దేశంలోని చాలా రాజకీయ పార్టీలు చేస్తున్న ఆరోపణలపై సుప్రీంకోర్టు స్పందించింది. ఓట్ల తొలగింపులపై ప్రతిపక్ష పార్టీలు నిరసన తెలుపుతున్నప్పటికీ.. తొలగించబడిన ఓటర్లకు సహాయం చేయడంలో మాత్రం రాజకీయ పార్టీలు సరైన రీతిలో పని చేయడం లేదని సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మీకు ఓటు హక్కు లేదా.. 15 రోజుల్లోనే ఓటర్ ఐడీ కార్డులు, అప్లికేషన్ స్టేటస్ ఇలా తెలుసుకోండి!

రాజకీయ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లు ఏం చేస్తున్నారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రాజకీయ పార్టీలు తమ పనిని తాము సరిగా నిర్వహించడం లేదని మండిపడింది. ఓటర్ల జాబితా నుంచి పేరు తొలగించబడిన వారికి రాజకీయ పార్టీలు తప్పనిసరిగా సహాయం చేయాలని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. తమ ఓటర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగిస్తున్నారని పార్టీలు ఆరోపిస్తున్నప్పటికీ.. తమ ఏజెంట్ల ద్వారా అభ్యంతరాలను సమర్పించడం లేదని.. కేవలం ఎంపీలు, ఎమ్మెల్యేలు మాత్రమే ముందుకు వచ్చినట్లు కోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా ఆదేశాలతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో మరింత పారదర్శకత వస్తుందని భావిస్తున్నారు. అర్హులైన వారు తమ పేర్లను మళ్లీ ఓట్ల కోసం నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందని చెబుతున్నారు.



# దారికి రాకుంటే.. నరకమే..

## హమాస్‌కు ఇజ్రాయెల్ హెచ్చరిక

**టెల్‌అవీవ్, ఆగస్టు 22:** హమాస్ ఆయుధాలు విడిచిపెట్టకపోతే గాజా నగరాన్ని నాశనం చేస్తామని ఇజ్రాయెల్ మరోసారి హెచ్చరించింది. హమాస్ మా దారికి రాకపోతే గాజా విధ్వంసం తప్పదని, వారికి నరకదారులు తెరుచుకుంటాయని ఇజ్రాయెల్ రక్షణమంత్రి ఇజ్రాయెల్ కట్జ్ వ్యాఖ్యానించారు. వెంటనే తమ బందీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 'హమాస్ ఆయుధాలు వదిలిపెట్టి, బందీలందర్నీ విడుదల చేసి,యుద్ధం ముగించేందుకు షరతులు అంగీకరించాలి. లేదంటే త్వరలోనే వారికి నరకానికి ద్వారాలు తెరుచుకుంటాయి' అని ఇజ్రాయెల్ మంత్రి పేర్కొన్నారు. ఇందుకు అంగీరించకుంటే గాజా నగరం మరో రఫా, బీట్ హనౌన్‌గా మారిపోతుందని హెచ్చరించారు.గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ప్రణాళికకు ఆమోదం తెలిపిన ప్రధాని నెతన్యాహు ఇందుకోసం మరో ఆపరేషన్ చేపడతామన్నారు.హమాస్‌ను అంతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్న ఆయన యుద్ధం ముగించి, బందీలవిడుదల కోసం చర్చలు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే రక్షణమంత్రి మరోసారి స్పందించారు. మరోవైపు గాజాపై మరో దశ దాడులు చేస్తామని చెబుతోన్న ఇజ్రాయెల్.. రానున్న రోజుల్లో 60 వేలమంది రిజర్విస్టులను రంగంలోకి దించేందుకు సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికకు అత్యున్నత స్థాయి సైనికాధికారులు ఆమోదం తెలిపినట్లు సైనిక వర్గాలు వెల్లడించాయి. దీంతో క్రియాశీల రిజర్విస్టుల సంఖ్య 1.2లక్షలకు చేరుకుంటుందని అంచనా.



# దేశీయ విమాన ప్రయాణం ఫ్రీ

## విదేశీ పర్యాటకులకు థాయ్ బంపర్ ఆఫర్

**బ్యాంకాక్, ఆగస్టు 22:** భారతీయులతో సహా విదేశీ పర్యాటకులను ఆకర్షించేందుకు థాయ్‌లాండ్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. తమ దేశంలోని పర్యాటక ప్రదేశాలు ఆదరణ పొందేందుకు కొత్త ట్రావెల్ స్కీమ్ ప్రవేశపెట్టనుంది. దీని కింద దేశీయ విమాన ప్రయాణాన్ని ఫ్రీగా కల్పించనుంది. థాయ్‌లాండ్‌లోని ఫుకెట్, బ్యాంకాక్ వంటి ప్రదేశాలకు మాత్రమే విదేశీ పర్యాటకులు ఎక్కువగా వెళ్తున్నారని గ్రహించిన ప్రభుత్వం.. వారు మిగిలిన ప్రదేశాలను కూడా చూసేలా తమ దేశంలో విమాన ప్రయాణం ఉచితం చేయాలని చూస్తోంది. 'బై ఇంటర్నేషనల్, ఫ్రీ థాయ్‌లాండ్ డొమెస్టిక్ ఫ్లైట్స్' పేరిట ఆ ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ ప్లాన్ కింద దేశీయ విమానాల్లో ప్రయాణించే వారికి వన్‌వే టికెట్ ధర 1,750 బాత్, రౌండ్ ట్రిప్స్ అయితే 3,500 బాత్‌ను ప్రభుత్వమే ఇవ్వాలని యోచిస్తోంది. ఈ యేడాది ఆగస్టు నుంచి డిసెంబరు మధ్యలో ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉండొచ్చని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

థాయ్‌లాండ్‌కు స్టాండర్డ్ ఇంటర్నేషనల్ టికెట్స్ తీసుకున్న ప్రయాణికులు ఎయిర్‌లైన్ వెబ్‌సైట్స్, మల్టీసిటీ ఆప్షన్స్, ఫ్లైత్రూ సర్వీసెస్, ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెంట్స్ వద్ద ఈ ఆఫర్‌ను పొందొచ్చు. ప్రతి ప్రయాణికుడు రెండు దేశీయ విమాన టికెట్లు పొందడానికి వీలుంటుంది. 20 కిలోల బ్యాగేజీని అనుమతిస్తారు. ఈ ప్రాజెక్టు కింద రెండు లక్షల మంది అంతర్జాతీయ పర్యాటకులను రప్పించాలన్నదే థాయ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీని వల్ల అన్ని రకాలుగా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ దాదాపు 21.80 బిలియన్ బాత్ మేర ప్రయోజనం కలగనుందని అంచనా. అందుకోసం ఆ దేశ టూరిజం అథారిటీ.. ఆరు దేశీయ విమానయాన సంస్థలతో పనిచేయనుంది.

# సంక్షిప్తంగా..



## గాజా సిటీలో తీవ్ర క్షామం

### ధ్రువీకరించిన ఐరాస నివేదిక

**జెరూసలేం, ఆగస్టు 22:** ఇజ్రాయిల్, హమాస్ మధ్య సాగుతున్న పోరుతో గాజా సిటీలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ సిటీలో ఆర్తనాదాలు వినిపిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన శాఖ ధ్రువీకరించింది. ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూర్టీ ఫేస్ క్లారిఫికేషన్(ఐపిసి) తొలిసారి తన వార్నింగ్‌ను అయిదో దశకు చేర్చింది. ఆ వార్నింగ్ స్థాయి బట్టి గాజాలో తీవ్ర దుర్భిక్షం ఉన్నట్లు స్పష్టం అవుతున్నది. గాజాలోని గాజా సిటీతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆకలి కేకలు వినిపిస్తున్నట్లు రిపోర్టులో వెల్లడించారు. ఆ తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఈనెలాఖరులోగా డెయిర్ అల్ బాలాహ్, ఖాన్ యూనిస్‌కు కూడా చేరనున్నట్లు తెలుస్తోంది. గాజా స్ట్రిప్‌లో ఉన్న సుమారు అయిదు లక్షల మంది ప్రజలు ఆకలితో బాధపడుతున్నారు. ఆకలి చావులను అడ్డుకోవాలంటే నిరవధిక సాయం అందాలన్నాయి.

## కొలంబియాలో పోలీసు హెడ్‌క్వార్టర్‌పై దాడి: 17 మంది మృతి

**బొగోటా, ఆగస్టు 22:** కొలంబియా దేశంలో ఒకేరోజు రెండు భయానక ఘటనలు చోటుచేసుకున్నాయి. గురువారం (స్థానిక కాలమానం ప్రకారం) రెండు వేర్వేరు ఉగ్రదాడులు జరగడంతో 17 మంది మరణించారు. అంతియోక్వియా ప్రాంతంలో కొకైన్ ఉత్పత్తికి ఉపయోగించే కోకా మొక్కల సాగును తొలగించే కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బంది హెలికాప్టర్‌లో బయలుదేరారు. ఈ హెలికాప్టర్‌ను లక్ష్యంగా చేసుకొని డ్రోన్‌తో మొదటి దాడికి పాల్పడ్డారు. ఈ దాడి కారణంగా హెలికాప్టర్‌లో భారీగా మంటలు చెలరేగేలా చేసింది. ఇక ఘటనలో 12 మంది పోలీసు అధికారులు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారని




అక్కడి అధికారులు వెల్లడించారు. ఈ దాడి ఇటీవల జరిగిన కొకైన్ పట్టి వేతకు ప్రతీకార చర్యగా జరిగినట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక రెండో దాడి కాలి నగరంలో మిలిటరీ ఏవియేషన్ స్కూల్ సమీపంలో జరిగింది. కారుబాంబు పేలడంతో ఐదుగురు మరణించగా, 30 మందికిపైగా గాయపడ్డారు. ఈ రెండుఘటనలకు కారణంగా దేశవ్యాప్తంగా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## సుదర్శన్ నక్సల్స్ మద్దతుదారుడు: అమిత్‌షా



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ జరగనుంది. అందుకోసం ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేస్తున్నది. అధికార, విపక్ష పార్టీలు ఇప్పటికే తమ అభ్యర్థులను ప్రకటించి, నామినేషన్ కూడా వేయించాయి. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి ఎన్నికలు హీటెక్కుతున్నాయి. ఈ క్రమంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిగురించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సుదర్శన్ రెడ్డి నక్సలిజానికి మద్దతుగా తీర్పులు ఇచ్చారనిఆరోపించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన మీడియాతో మాట్లాడారు. సుదర్శన్ రెడ్డి సల్వా జుడుం తీర్పు వెలువరించకపోతే, దేశంలో తీవ్రవాద వామపక్ష ఉద్యమం 2020కి ముందే ముగిసి ఉండేదని అన్నారు.

## ప్యాసింజర్ రైళ్ల నంబర్ల మార్పు

**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు ప్యాసింజర్ రైళ్ల విషయంలో అధికారులు కీలక మార్పులు చేశారు. ప్రయాణికులు ఈ కొత్త మార్పులను గమనించాలని రైల్వే శాఖ సూచించింది. కాచిగూడ స్టేషన్ నుంచి వెళ్లే ప్యాసింజర్ రైలు (57601/57602) నంబర్లను 67785/ 67786గా మార్చినట్లు అధికారులు వెల్లడిం చారు. ఈ నెల 25వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు.

అదేవిధంగా, కాచిగూడరాయచూర్ మధ్య సేవలందించే ప్యాసింజర్ రైలు (77647/ 77648) నంబర్‌ను 67787/67788గా మార్చారు. ఈ మార్పు ఆగస్టు 26 నుంచి వర్తిస్తుంది.

నంబర్ల మార్పుతో పాటు, కోచ్‌లలో కూడా కీలక మార్పులు చేస్తున్నారు. కాచిగూడ రైలులో ప్రస్తుతం ఉన్న ఐసీఎఫ్ కోచ్‌ల స్థానంలో ఆధునిక మెమూ రేక్‌ను, అలాగే కాచిగూడ -రాయచూర్ మార్గంలో డెమో స్థానంలో కూడా మెమూ రేక్‌ను వినియోగిం చనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది.

Main tab page 8_Main tab page 8.qxd 8/23/2025 12:20 AM Page 1



## విద్య ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వద్దు: జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

రాజవొమ్మంగి, ఆగస్టు 22, ప్రభాతవార్త



విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి రాజవొమ్మంగి ఏ.పి. ఆర్ పాఠశాల, ఏకలవ్య ఇంగ్లీష్ మీడియం మోడల్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీలను చేసారు. ఏ. పి. ఆర్ పాఠశాలలో విద్యార్థినుల విద్యస్థితి గతులను పరిశీలించారు. విద్యార్థినులు ఆరోగ్యపరిస్థితులు పై మాట్లాడుతూ విద్య, ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దన్నారు. నూరుశాతం ఉత్తీర్ణత కంటే అందరూ పాస్ అయ్యేలా బోధన సాగాలన్నారు. ఏకలవ్య లో డ్రైనేజీ, ప్రహరీగోడ, త్రాగునీటి సమస్యను ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు కలెక్టర్‌కు వివరించారు. పాఠశాల డిజైన్ ఆయన పరిశీలించారు. హైవేలో వీధిదీపాలు వెలుగక పోవడం వల్ల పశువులు రోడ్లపై బస చేస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.



ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఏ. పి. ఆర్ ప్రిన్సిపాల్ సత్యవేణి, ఏకలవ్య ప్రిన్సిపాల్ కృష్ణరావు, తహసీల్దార్ అల్లు సత్యనారాయణ, ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, మండల గిరిజన సంక్షేమ సహాయాధికారి కృష్ణ మోహన్, ఆర్. ఐ శాంతకుమారి, యంఇఓలు కె.వి.వి. సత్యనారాయణ దొర, టి. సూరయ్యరెడ్డి, ఎస్.ఐ నరసింహామూర్తి పాల్గొన్నారు.

## శిశువు సంరక్షణలో జాగ్రత్తలను పాటించాలి: డా. పావని


రాజవొమ్మంగి, ఆగస్టు 22, ప్రభాతవార్త



ప్రసవానికి ముందే ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి ప్రభుత్వ వైద్య సేవలు, వసతులు, ప్రోత్సహాలను పొందాలని జడ్డంగి పి. హెచ్. సి వైద్యాధికారిణి డా. పావని అన్నారు. ఈనెలలో జడ్డంగి పి.హెచ్.సి.లో రెండు ప్రసవాలు జరిగాయన్నారు. శిశువు సంరక్షణలో. తల్లులు తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. శిశువు పుట్టిన వెంటనే తల్లి మురిపాలను పట్టాలన్నారు. మురిపాలలో రోగ నిరోధకశక్తి ఉంటుందని అన్నారు. శిశువుకి పాలు పట్టి కొద్దిసేపు భుజంపై వేసుకోవాలన్నారు. పాలు పట్టి వెంటనే మంచంపై వేయడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఆయాసం, డొక్కలు ఎగురవేయడం, ఎక్కువగా ఏడవడం వంటి సమస్యలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని రావాలన్నారు. ముందుగా సమీపంలో ఉన్న ప్రభుత్వ వైద్య సిబ్బంది, ఆశ వర్కర్ కు తెలిపి ప్రాథమిక వైద్యసేవలను పొందాలన్నారు. బాలింతలు పోషకాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈకార్యక్రమంలో డా. పావని, స్టాఫ్ నర్స్ శిరీష, ఫార్మాసిస్ట్ దుర్గ, ఎంపిహెచ్ ఇఓ గొడుగు నాగవాసు, ఆశ వర్కర్ చంద్రావతి, ప్రకాష్ పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ దప్పాడి వెంకటరమణ, డైరెక్టర్లకు ఘన సత్కారం

పాడేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త



పాడేరు పిఏసిఎస్ చైర్మన్ దప్పాడి వెంకటరమణ, డైరెక్టర్లగా మర్రి కొండబాబు, వంపూరి రమేష్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు,టిడిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి,టిడిపి పాడేరు డివిజన్ నాయకులు,దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్మన్ వెంకటరమణ కు,డైరెక్టర్లు మర్రి కొండబాబు, వంపూరి రమేష్ పూలదండలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం నమ్మకంతో ఇచ్చిన పదవులను ప్రజలకు సేవ చేయాలని ప్రజ సంక్షేమ ఆర్థికంగా తోడ్పాటు అయ్యేలా చూడాలని నాగరాజు,విజయరాణి,పాండురంగ స్వామి సూచించారు.ఈ కార్యక్రమంలో లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ,మాజీ సర్పంచ్ కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీనియార్టీ కలిగిన 50 మంది కార్మికులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

పాడేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త




పాడేరు ఐటిడిఏ పరిధిలో పనిచేస్తున్న అరకు వేలీ గిరిజన మ్యూజియం, వప్పపురం గార్డెన్, కొత్తవలస హెచ్ఎంటిసి ఫారం వంటి విభాగాలలో 10 నుండి 13 సంవత్సరాల సీనియార్టీ కలిగిన సుమారు 50 మంది కార్మికులకు ఇప్పటికీ పిఎఫ్ సౌకర్యం లభించకపోవడంతో, ఐటీడీఏ వర్కర్స్ యూనియన్ – సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు జాయిన్ అయిన దగ్గర నుండి పిఎఫ్ బకాయిలను చెల్లించాలని, అందరికీ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం 20 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్న ఈ సంస్థలో పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా"కార్మిక చట్టాలు, హక్కులను ఐటీడీఏ నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు తక్షణం సమస్యను పరిష్కరించాలని తెలిపారు. రోజు రోజుకి మార్కెట్లో నిత్యవసర సరుకుల ధరల పెరుగుతున్నాయని దానికి అనుకూలంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు తక్షణ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తాం" అని హెచ్చరించారు. ధర్నాలో ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాడి రాజు, నాయకులు రాంబాబు, రాజు, రాఘవ, జయరాజ్, అర్జున్, రంభ,శాంతి, అప్పలమ్మ పాల్గొన్నారు.

## ఆ పార్టీని ఎందుకు రద్దు చేయకూడదని ఎన్నికల సంఘం నోటీసుజారీ

నర్సీపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

నర్సీపట్నం వేదికగా మణివర్మ అనే వ్యక్తి 2010లో పొలిటికల్ ఎసెన్షియల్ ఆక్యురేట్ కౌన్సిల్ ఆఫ్ ఎక్స్పర్ట్స్ అను రాజకీయ పార్టీని పెట్టారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గత ఆరు సంవత్సరముల నుండి ఎటువంటి స్థానిక, సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనందున పార్టీని ఎందుకు రద్దు పరచకూడదని ఎన్నికల సంఘం వారు విడుదల చేశారు.ఈ నోటీసును మండల పరిషత్ కార్యాలయంలో అందించడం జరిగిందని నర్సీపట్నం తహసిల్దార్ రామారావు శుక్రవారం తెలిపారు.

## విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

- చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు

చింతపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త

రాబోయే వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని చింతపల్లి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల సమస్య తలెత్త కుండా పండుగను ఆనందోత్సాహాలతో జరుపు కోవాలని చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. వినోద్‌బాబు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలు, స్థానిక ఏ ఎస్ పి. నవజ్యోతి మిశ్రా సూచనల మేరకు శుక్రవారం ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో ఈ నెల 27న జరిగే వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకొని, శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మేరకు ప్రజల సహకారంతో పాటు వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తమకు సహ కరించాలన్నారు. ఈ సందర్భం గా వినాయక మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రధానంగా మూడు అంశాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడం, మండపాల నిర్వహణ, విగ్రహాల నిమజ్జనం తదితర విషయాలను పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి వినాయక చవితి వేడుకలను ఆనందోత్సాహాల నడుమ ప్రశాంతంగా జరగడానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు అందరూ అధికారులతో సహ కరించి, వినాయక చవితి వేడుకలను సురక్షితంగా, ప్రజా శాంతికి భంగం కలగకుండా ప్రశాంతంగా జరుపు కోవాలని అన్నారు. వినాయక మండ పాలు ఏర్పాటు చర్చిలు, మసీదులు, ఆసు పత్రుల దగ్గర ఏర్పాటుకు అనుమతి లేదని, ఆన్లైన్ ద్వారా అప్లికేషన్ నమోదుచేసుకోవాలని ఎస్ఐ తెలిపారు.

# అంగరంగ వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు..

- తరలివచ్చిన మహిళలు పసుపు కుంకాలతో సత్కరించిన హోంమంత్రి "అనిత" - పూజలకు హాజరైన స్పీకర్ సతీమణి పద్మావతి.!

నక్కపల్లి, ప్రభాతవార్త

ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వరలక్ష్మీ వ్రత సామూహిక పూజ కార్యక్రమాలు మండలంలోని ఉపమాక శివారు సారిపల్లి వాణి పాలెం వద్ద ఉన్న క్యాంపు కార్యాలయం సమీపంలో శుక్రవారం అంగరంగ వైభవంగా కుటుంబ సభ్యుల సమక్షంలో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. ఈ వ్రత పూజలకు కుటుంబ సభ్యులతో కలిసి వస్తున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితకు వేలాదిమంది మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నివాసం వద్ద శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు భార్య పద్మావతి, కోడలు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు భార్య లావణ్య దేవి ,జిల్లా పార్టీ అధ్యక్షులు భక్తులు తాతయ్య బాబు నాయుడు భార్య అరుణ తో పాటు పార్టీ నాయకుల సతీమణులు నియోజకవర్గ నలుమూలల నుంచి వచ్చిన మహిళలోకం ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ పూజలకు సుమారు ఎనిమిది వేల మంది మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటుచేసి అమ్మవారిని ఆశీనులను చేసి అష్టోత్తర శతనామావళితో అర్చకులు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. వ్రత విశిష్టతను వేద పండితులు వివరించగా, హోం మంత్రి అనిత మహిళలందరితో కలిసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ముత్తయిదువులకు, మహిళలకు మంత్రి అనిత ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలకు వచ్చిన ప్రతి మహిళకు



సత్కరించి వస్త్రాలను స్పీకర్ సతీమణి పద్మావతి చేతుల మీదుగా బహూకరించి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతం అంటే మహిళలకు పెద్ద పండుగ అని అన్నారు. ప్రతీ ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా సామూహికంగా పూజలు నిర్వహించామన్నారు. నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన మహిళలు నన్ను, నా కుటుంబాన్ని ఆశీర్వదించినందుకు మీ రుణం ఎన్నటికీ తీర్చుకోలేనని మీ ఆడపడుచు గా ఆదరిస్తూ వస్తున్నారని, ఇది చాలా దేవుడిచ్చిన గొప్ప ఆస్తి అని అన్నారు . ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ఎన్డీయే నాయకులకు మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సతీమణి లావణ్యదేవి, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు సతీమణి అరుణ లు మాట్లాడుతూ రాష్ట్ర హోంమంత్రి అనిత ఇటువంటి గొప్ప కార్యక్రమం చేయడం ఎంత మంది మహిళలను సమకూర్చడం చరిత్ర అన్నారు. ఆ దేవుడు అనితకు నిండి నూరేళ్లు తన పిల్లలకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆశీర్వదించారు. పాయకరావుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు లాలం కాశీ నాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్. వినోద్ రాజు, గింజల లక్ష్మణరావు, అమల కంటి అబద్ధం, గుర్రం రామకృష్ణ, గోసల శ్రీకాంత్, కొప్పిశెట్టి బుజ్జి ,పైలా లింగం నాయుడు, చించెలుపు పద్దు, రమాకుమారి, కొప్పిశెట్టి హేమలత, మునిషా బేగం, వైబోయిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.బి.ఐ ఓంబుడ్స్‌మన్ సైబర్ మోసాలను ఎదుర్కోవడంపై సంయుక్త సమావేశం ఇరు శాఖలు తీసుకోవలసిన చర్యలపై చర్చ

విశాఖ క్రైమ్, ప్రభాతవార్త




నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రాత బాగ్చి, ఆర్.బి.ఐ ఓంబుడ్స్ మన్ సైబర్ మోసాలను ఎదుర్కొనేందుకు శుక్రవారం సీపీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఉమ్మడి సమావేశం నిర్వహించారు.. ఈ ఉమ్మడి సమావేశం నందు పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఆర్.బి.ఐ ఓంబుడ్స్ మన్ , నగర పోలీసు కమిషనర్ సంయుక్తంగా ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సమావేశం నందు ఆర్థిక చేరిక, ఆర్థిక అక్షరాస్యత, కస్టమర్ల రక్షణ యొక్క ప్రాముఖ్యతను గూర్చి చర్చించారు. మోసపూరిత లావాదేవీలు, గోల్డెన్ అవర్" పై ఇరు శాఖలు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు, వారికి సరైన మార్గదర్శకత్వం ఇచ్చేందుకు సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడం పై చర్చించారు. సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ముఖ్య అంశాలపై చర్చించారు, సైబర్ క్రైమ్ నివారణలో ఇరుశాఖలు సమన్వయము పై చర్చించి, తగు కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ సమావేశంలో సీపీతో పాటుగా డీసీపీ 1 అజిత వెజెండ్ల, డీసీపీ 2 డి. మేరీ ప్రశాంతి, డీసీపీ అడ్మిన్ కృష్ణ కాంత్ పటేల్, సీజీఎం సింగల సుబ్బయ్య, బ్యాంకింగ్ అంబుడ్స్ మన్, కళ్యాణ్ చక్రవర్తి డీజీఎం, డిప్యూటీ అంబుడ్స్ మన్, బాల తేజ సుబ్బారు, ఏటీఎం, బ్యాంకింగ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు ఆర్థిక సాక్షరత, సామాజిక భద్రతా పథకాలపై అవగాహన

- సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రజలకు ఆర్థిక సాక్షరత, సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సబ్బవరంలో సమీపంలోని గొట్టివాడ బిఎస్ఎన్ కన్వెన్షన్ హాల్ లో విజయవంతంగా నిర్వహించ బడిరది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ప్రధానమంత్రి సురక్షా బీమా యెఆజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యెఆజన , అటల్ పెన్షన్ యెఆజన వంటి సామాజిక భద్రతా పథకాల ప్రాధాన్యతను వివరించారు. ప్రజలు ఈ పథకాల ద్వారా తక్కువ ఖర్చులో ఎక్కువ భద్రత పొందవచ్చని అధికారుల సూచించారు. అదనంగా నిష్క్రియ ఖాతాలు చెవిటి ఖాతాలు , రీ కెవైసి పై అవగాహన కల్పించి ఖాతాలను సక్రియం చేసుకోవడం ఎంతో ముఖ్యమెఆ వివరించారు. ఈ రోజుల్లో పెరుగుతున్న సైబర్ మెఆసాలపై ప్రత్యేక సెషన్ లో సబ్బవరం మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ దివ్య మాట్లాడి ప్రజలు ఫ్రాడ్ కాల్స్ నకిలీ లింకులు ఓటిపి మెఆసాలు వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డెరెక్టర్ ఎం వి మురళీకృష్ణ రీజినల్ మేనేజర్ ఏ వి రమణమూర్తి, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ సత్యనారాయణ, రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ చందన్ కుమార్ దాస్, సబ్బవరం బ్రాంచ్ మేనేజర్ ఏ రమేష్ హాజరై ప్రజలకు మార్గదర్శక సూచనలు చేశారు. అలాగే సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని పథకాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రజల్లో సామాజిక భద్రతా పథకాల ప్రాముఖ్యత, ఖాతాల సక్రియత, సైబర్ మెఆసాలు నివారణ పట్ల అవగాహన కలిగింది. అనంతరం బ్యాంక్ తమ విలువైన ఖాతాదారులతో నిర్వహించిన కస్టమర్ మీట్ లో మురళీకృష్ణ పాల్గొని కస్టమర్ సంబంధాల పట్ల సంస్థ నిబద్ధతను ప్రతిబింబించారు. అనంతరం ప్రస్తుత మాజీ సిబ్బందితో జరిగిన టౌన్‌హాల్ సమావేశంలో పాల్గొని వారికి సూచనలు, అభిప్రాయాలను సేకరించారు.

## ఏసీపీ వెంకటరావుపై చర్యలు తీసుకోవాలి

- విశాఖ టీడీపీ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మీ

గాజువాక, ఆగస్టు 22, ప్రభాతవార్త




జీవీఎంసీ జోన్ 6 గాజువాక టౌన్ ప్లానింగ్‌లో అక్రమ నిర్మాణాలకు కొమ్ము కాస్తున్న ఏసీపీ వెంకటరావు పై చర్యలు తీసుకోవాలని విశాఖ టిడిపి మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి డిమాండ్ చేసారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద ఆమె ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాజువాకలో ప్రతీ వార్డు లో అక్రమ నిర్మాణాలు కోకొల్లలుగా ప్రత్యక్షం అవుతున్నాయని పట్టణ ప్రణాళిక నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలను బహిరంగంగా ఏసీపి ప్రోత్సహిస్తున్నారని, నిర్మాణ దారుడుతో కుమ్మకై లక్షలు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నాడని ప్రతీ నిర్మాణం వెనుక ఏసీపీ హస్తం ఉందని ఆరోపించారు. టీడీఆర్ లేకుండా భవంతులు నిర్మించి జీవీఎంసీ ఆదాయానికి గండి కొడుతున్నారని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి నిర్మాణాలు తనిఖీ చేయాలని ఆమె డిమాండ్ చేసారు. కమీషనర్ కేతన్ గార్గ్ గాజువాక జోన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏసీపీ వెంకటరావు పై చేస్తున్న నిర్వాహకాన్ని గమనించి ఆయన పై చట్ట పరమైన చర్యలు చేపట్టి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని ఆమె కోరారు.

## మీగడ ఇంటిలో మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు

నక్కపల్లి ప్రభాతవార్త



మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవం వేడుకలను అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు రవణం స్వామి నాయుడు ఆదేశాలు మేరకు నక్కపల్లిలో ఉన్న చిరంజీవి ఉత్తరాంధ్ర అభిమానుల సంఘం నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి ఇంటి వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ముందుగా నక్కపల్లి వేంపాడు శివారు కొత్తూరు గ్రామంలో ఉన్న ప్రముఖ వీరాంజనేయ స్వామి ఆలయాల్లో చిరంజీవి ఆరోగ్యం బాగుండాలని ప్రేత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్, రొట్టెలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెగా అభిమాని ఉత్తరాంధ్ర చిరంజీవి యువత కార్యదర్శి లంకా శ్రీనివాసరావు, నక్కపల్లి పట్టణ చిరంజీవి యువత అధ్యక్షులు కొల్నాటి దుర్గా ప్రసాద్, కర్రి సత్యనారాయణ (కె.వి), పెద్దిరెడ్డి రమేష్, ఆకేటి సత్యనారాయణ, తూము కామేశ్వరరావు, మడగల బాలాజీ, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

నర్సీపట్నం,ఆగస్టు 22,ప్రభాతవార్త



జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం నాతవరం శాంతినికేతన్ పాఠశాల వద్ద మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బిసి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ మెగాస్టార్ స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి ప్రేక్షకుల మదిలో చెరగని స్థానం సాధించుకున్నారని, కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్నారని కొనియాడారు, బ్లడ్ బ్యాంక్ స్థాపించి ఎంతో మందికి రక్తాన్ని అందించారని చెప్పారు. చిరంజీవి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సెక్రటరీ పంచాడ హరినాథ్, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు పోలువర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న

నర్సీపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం శాసనసభస్పీకర్ అయ్యన్న పాత్రుడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఒకే రోజు నియోజకవర్గం లోని 4 మండలాలకు చెందిన 18 చెక్కులు, మొత్తం రూ.12 లక్షల రూపాయల చెక్కుల రూపంలో అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 3, నాతవరం మండలానికి 5, మాకవరపాలెం 4, నర్సీపట్నం మండలం, మున్సిపాలిటీకి 6 చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తోందన్నారు. సంవత్సర కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 59 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు 46 లక్షల రూపాయల సహాయం అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఇది ఎంతో ఉపయుక్తంగా మారిందని, భవిష్యత్తులో కూడా ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మా కుటుంబం కష్టాల్లో ఉన్న సమయంలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ఆర్థిక సహాయం మా కుటుంబానికి గొప్ప బలంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు

- పేద మహిళలకు చీరలు పంపిణీ

పాడేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త




మాజీ కేంద్ర మంత్రి,మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు మెగా ఫ్యాన్స్ ప్రెసిడెంట్ జగన్, స్టేట్ వైడ్ ఆర్గనైజేషన్ సెక్రటరీ డీ.రాజు ఆధ్వర్యంలో పాడేరు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే కేకును రాష్ట్ర జానపద కళలు,సృజనాత్మక అకాడమీ చైర్మన్ డా. వంపూర్నుగగుల య్యమాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,మెగా ఫాన్స్ ఎస్.రాజు డి.జగన్ చేతుల మీదుగా కేకు కట్ చేసి చిరు అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు, రగ్గులు పంపిణీ అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో మెగా ఫాన్స్ వైస్ ప్రెసిడెంట్ మోహన్,చిరు అభిమానులు మోహన్, వెంకట్, ఖాళీ, కోటి,లక్ష్మణ్, బాబురావు, పాడేరు జనసేన అధికార ప్రతినిధి దివ్య దివ్యలత, జనసేన నాయకురాలు ఉషారాణి,పాడేరు పవన్ కళ్యాణ్ ఫాన్స్ ప్రెసిడెంట్ కొర్ర కమల్, మహేష్ బాబు ఫ్యాన్స్ అప్పలరాజు, ఎంపీటీసీ ఉషారాణి, పి.ఎస్.సి.ఎస్ చైర్మన్ దప్పోడి వెంకటరమణ, ఏఎంసీ వైస్ చైర్మన్ కుమారి, ఏఎంసీ డైరెక్టర్ సుబ్బలక్ష్మీ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు గౌరీ శంకర్రావు,చిరంజీవి అభిమానులు,గిరిజన మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్‌చెక్‌ను పంపిణీ చేసిన ఎపిజిబి బ్యాంకు మేనేజర్

నర్సీపట్నం,ఆగస్టు 22,ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం అనకాపల్లి జిల్లా అమలాపురం గ్రామంలో నర్సీపట్నం కౌన్సిలర్లు పావని, ఎల్. అప్పలనాయుడు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సమావేశం ఏర్పాటుచేసరు. ఈ సమావేశంకి ఎపిజిబి బ్యాంక్ మేనేజర్ ఎడ్వర్డ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బ్యాంకింగ్ పథకాలు, సామాజిక భద్రతా, డిజిటల్ బ్యాంకింగ్, ప్రైవేటు ఆర్థిక సంస్థల మరియు ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలపై, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్మన్ పై అవగహన కల్పించారు.అంతే కాకుండా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన అనేది ఒక వార్షిక జీవిత బీమా పథకం, ఇది ఏదైనా కారణం వల్ల మరణించిన సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ పథకం కింద, సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే, పాలసీదారు మరణించినట్లయితే నామినీకి రూ. 2 లక్షల బీమా మొత్తం లభిస్తుంది అని తెలియజేశారు.పాలసీదారు మరణించినప్పుడు కుటుంబానికి ఆర్థికంగా ఆసరా అవుతుంది అన్నారు. సమావేశానికి హాజరైన మహిళ జి. సూర్యదేవి తల్లి టేకు కన్నతల్లి అనారోగ్యం కారణంగా చనిపోయిన విషయం వారికి తెలియజేయడం జరిగింది.ఎపిజిబి బ్యాంక్ వేములపూడి పాస్‌బుక్ చూపించి ఇన్సూరెన్స్ అర్హత గురుంచి అడగగా,ఎపిజిబి బ్యాంక్ వేములపూడి బ్రాంచ్ లో స్టేట్మెంట్ తీసి చూస్తే చానిపోయిన వ్యక్తి ఖాతా నుండి పియం జెజె బివై ఇన్సూరెన్సు వుంది అని బ్రాంచ్ మేనేజర్ ఎడ్వర్డ్ నిర్ధారించడం జరిగింది. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కి అప్లై చేయ్యమని సుచించారు. నామినికి ఇన్సూరెన్స్ డబ్బులు 2లక్షల రూపాయల చెక్కు అప్పగించడంతో ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలుకు అవగాహన కలిపించిన బ్యాంక్ మేనేజర్ ఎడ్వర్డ్, ఎస్ఎస్.టి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి. అశోక్ కుమార్, కౌన్సిలర్లు పావని, అప్పలనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# విఎస్ఈజెడ్ ఎగుమతుల వృద్ధి



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

విఎస్ఈజెడ్ 1వ త్రైమాసికంలో ఈ ఏడాది ఏప్రిల్ జూన్‌లో రూ.58,565 కోట్ల ఎగుమతులను నమోదు చేసిందని విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోలిస్తే 9.82శాతం వృద్ధిని నమోదు చేసిందని విఎస్ఈజెడ్ దువ్వాడ ఎస్ఈజెడ్ విషయానికొస్తే ఏప్రిల్ జూన్ 2025 కాలంలో జోన్ రూ.1,834 కోట్ల ఎగుమతులను నమోదు చేసి 156శాతం వృద్ధి చేసింది అని తెలిపారు. ఏప్రిల్ జూన్ 2025 కాలంలో 9కొత్త సెజ్ యూనిట్ ప్రతిపాదనలు ఏపీ2, తెలంగాణ 7 ఆమెఆదించబడ్డాయి అని పేర్కొన్నారు. ఏపిలో రెండు కొత్త సెజ్ యూనిట్‌ల ప్రతిపాదనలుసబ్ స్టేట్ మానిఫ్యాక్చరస్ ఇండియ ప్రేవేట్ లిమిటెడ్, విశాఖ స్పెషల్ జోన్ ఎకనామిక్ జోన్ దువ్వాడ, విశాఖలో ప్రీ ఫ్యాబ్ స్ట్రక్చరల్ స్టీల్ సభ్యులు వాల్యూమెట్రిక్ మాడ్యులర్ పాడ్‌ల 8వ పేజీలో

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు అందించిన స్పీకర్

నర్సీపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త

స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఒకే రోజు నియోజకవర్గంలోని 4 మండలాలకు చెందిన 18 చెక్కులు, మొత్తం రూ.12 లక్షల రూపాయలు చిలకలూరి రూపంలో అందజేశారు. ఇందులో గొలుగొండ మండలానికి 3, నాతవరం మండలానికి 5, మాకవరపాలెం 4, నర్సీపట్నం మండలం, మున్సిపాలిటీకి 6 చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ "ప్రజల కష్ట సుఖాల్లో తోడుగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని. ముఖ్యమంత్రి సహాయనిధి పేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తోంది అని చెప్పారు. ఏడాది 8వ పేజీలో



# మహా కౌన్సిల్..



విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ సర్వసభ్య (సాధారణ) సమావేశంలో పలు అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని నూతన సమావేశ మందిరంలో పలువురు శాసనసభ్యులు, కార్పొరేటర్లతోపాటు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ఉన్నతాధికారులతో కలిసి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాన అజెండాలోని 84 అంశాలు, 67 అంశాలతో టేబుల్ అజెండాల తో పాటు మొత్తం 151 అంశాలు పొందుపరిచగా, వాటిని సభ్యులు చర్చించి ప్రధాన అజెండాలోని మొదటి అంశంలో నాలుగు అంశాలపై చర్చ జరిగిందని, అలాగే 40, 41 అంశాలు వాయిదా వేయగా టేబుల్ అజెండాలోని అన్ని అంశాలకు సభ్యులు ఆమోదం తెలిపారని మేయర్ తెలిపారు. కౌన్సిల్ సమావేశం ప్రారంభంలోనే కార్పొరేటర్లు అందరూ స్టీల్ ప్లాంట్ పై చర్చ జరిపి స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అనంతరం 9వ పేజీలో

**నల్లదుస్తులతో సమావేశానికి హాజరైన వైసీపీ కార్పొరేటర్లు -స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై చర్చకు పట్టు -మేయర్ పోడియం ఎదుట వైసీపీ కార్పొరేటర్ల నిరసన -వైసీపీ కార్పొరేటర్లకు సిపిఐ, సీపీఎం కార్పొరేటర్ల మద్దతు -84 అంశాలు, 67 అంశాలతో టేబుల్ అజెండాలతో పాటు మొత్తం 151 అంశాలు -40, 41 అంశాలు వాయిదా వేయగా టేబుల్ అజెండాలోని అన్ని అంశాలకు సభ్యులు ఆమోదం -జీవీఎంసీ సర్వసభ్య (సాధారణ) సమావేశంలో పలు అంశాలు ఆమోదం : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు**

# క్రీడా హబ్‌గా విశాఖ



## రూ.200 కోట్లతో కొమ్మాదిలో దివ్యాంగుల స్టేడియం : ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త

క్రీడా హబ్‌గా విశాఖను తీర్చి దిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రంగాలతో పాటు క్రీడా రంగంలో కూడా నెంబర్ వన్‌గా నిలబెడతామని ఆయన అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కొమ్మాది ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి మాదిరిగా విశాఖలో కూడా ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కొమ్మాది లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు శ్రీకారం చుట్టారన్నారు. దివ్యాంగుల కోసం దేశంలో రెండు స్టేడియంలు మంజూరు చేయగా, దక్షిణాదిలో ఒకటి 8వ పేజీలో

# ఆస్ట్రేలియాలో పోటీకి సిద్ధమైన రోలర్ స్కేటర్ చైత్ర దీపిక



నర్సీపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త

రోలర్ స్కేటర్ నర్సీపట్నానికి చెందిన పి.చైత్ర దీపిక ఆస్ట్రేలియాలో జరగనున్న వరల్డ్ స్కేట్ పసిఫిక్ కప్ -2025లో భారత్ తరపున పోటీపడబోతున్నారు. ఈ పోటీలు ఆగస్టు 28 నుంచి 31 వరకు క్వీన్స్‌ల్యాండ్‌లోని మౌంట్ వారెన్‌లో నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఇటీవల హైదరాబాద్‌లో ఆస్ట్రేలియన్ హై కమిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సమావేశం వివరాలను ఆస్ట్రేలియన్ కాన్సులేట్, బెంగళూరు తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా హై కమిషనర్ విక్ సింగ్, సంగీత కృష్ణమూర్తి (సీనియర్ డైరెక్టర్), రామకృష్ణ దస్త్రాల (డైరెక్టర్, ఆస్ట్రేలియన్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కమిషన్) భారత స్కేటర్లను కలుసుకొని ప్రోత్సహించారు. వారి ఆత్మీయ స్వాగతం, ప్రేరణాత్మక సందేశాలు భారత స్కేటర్లలో ఉత్సాహాన్ని నింపాయి. "ఆస్ట్రేలియా-భారత్ మధ్య సంబంధాలు క్రీడా రంగం సహా అన్ని రంగాల్లో బలపడుతున్నాయి. స్కేటర్లందరికీ శుభాకాంక్షలు" అని కాన్సులేట్ తమ పోస్ట్‌లో పేర్కొంది.ఈ సమావేశంలో చైత్ర దీపికతో పాటు అర్జున అవార్డు గ్రహీత అనూప్ కుమార్ యామా, వడ్లాని హృతిక్ పాల్గొన్నారు. అనూప్ కుమార్ యామా 1999లో బ్రిస్బేన్ గోల్డ్ కోస్ట్‌లో జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్ 8వ పేజీలో

# అంగరంగ వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు


6లో

# ఫ్యామిలీ ఎంటైర్టైనర్ 'సుందరకాండ' : హీరో నారా రోహిత్

విశాఖపట్నం ఆగస్టు 22 ప్రభాతవార్త

సుందరకాండ సినిమా మంచి ఫ్యామిలీ ఎంటైర్టైనర్. కుటుంబ సమేతంగా చూసి ఎంజాయ్ చేయాల్సిన సినిమా ఇది. పేరుకు తగ్గట్టే అందరి హృదయాలనూ ఆనందంలో ముంచెత్తే సినిమా 'సుందరకాండ' అని నారా రోహిత్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'సుందరకాండ'. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మాతలు. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం నోవాటేల్ హెూటల్లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో నారా రోహిత్ మాట్లాడాతు మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా చిత్రం నిలుస్తోందన్నారు. ఎంతో ఎంజాయ్ చేస్తూ చేసిన సినిమా ఇదని వివరించారు.. అనంతరం కథానాయిక శ్రీదేవి విజయ్‌కుమార్ మాట్లాడుతూ 'ఒక రూల్ బ్రేక్ చేసి రొమాంటిక్ కామెడీ తీసినప్పుడు అది కచ్చితంగా సక్సెస్ అవుతుంది. ఇది అలాంటి సినిమానే అన్నారు..అనంతరం మరో హీరోయిన్ వీర్తి వాఘాని మాట్లాడుతూ కచ్చితంగా మంచి కంటెంట్‌తో వచ్చిన సినిమాలన్నీ హిట్ అవుతాయి అలానే సుందరకాండ మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందన్నారు. అనంతరం నిర్మాత సంతోష్ మాట్లాడతు సినిమా చాలా అద్భుతంగా వచ్చింది అని అందరూ సినిమాను చుసి మమ్మల్ని ఆశీర్వాదం అందించాలన్నారు..



# 30న జనసేనపార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం


8లో

# థీమ్ బేస్డ్ పట్టణాల నిర్మాణానికి భూసేకరణ


8లో

# యూరియా అమ్మకాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ నిఘా!


8లో



## ఆస్ట్రేలియాలో పోటీకి సిద్ధమైన రోలర్ స్కేటర్ చైత్ర దీపిక

7వ తరువాయి ..

ద్వారా ఆస్ట్రేలియాలో తన తొలి అంతర్జాతీయ పోటీకి హాజరైన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. అయితే, సర్వసన్నద్ధానికి చెందిన చైత్ర దీపిక అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం స్థానికులకు, స్నేహితులకు, కుటుంబ సభ్యులకు, ప్రవాస ఆంధ్రులకు గర్వకారణంగా నిలిచింది. దేశానికి పతకాలు సాధించాలని ఆమె పట్టుదల వ్యక్తం చేసింది.

## మెగా జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీ

విశాఖపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త



మెగా జాబ్ మేళాను జనసేన పార్టీ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో ఉన్నారు అని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించి, ఆర్థికంగా ప్రతి విద్యార్థి దృఢంగా నిలబడాలనే ధ్యేయంతో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని అన్నారు. యువతకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనేది మా ముఖ్య ఉద్దేశం అని దక్షిణ నియోజకవర్గము పేదప్రజలు ఎక్కువగా ఉండే నియోజకవర్గము అని చెప్పారు. ఈ జాబ్ మేళా ఎక్కువగా దక్షిణ నియోజకవర్గ యువత ఉపయోగించుకోవాలని కోరారు. సుమారు 20 కంపెనీలు, 10008 పైగా యువతకు నేడు ఉద్యోగాలు కల్పిస్తున్నాయి అని పేర్కొన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆర్థికంగా ఎదగడానికి ఈ జాబ్ మేళా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వదులుకోకుండా ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, జీవీఎంసీ జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, దక్షిణ నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పి.శివ ప్రసాద్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లూరు రూప, ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ మంజులాదేవి, జయలక్ష్మి, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ అరుణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫీసర్ బి. చాముండేశ్వర రావు, రాజేష్, కూటమి వార్డ్ ఇంచార్జ్ డాక్టర్ మట్రేమేలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## థీమ్ బేస్డ్ పట్టణాల నిర్మాణానికి భూసేకరణ

విశాఖపట్నం ఆగస్టు 22 ప్రభాతవార్త

ఏపీలో థీమ్ బేస్డ్ పట్టణాల నిర్మాణానికి భూసేకరణ ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నగరాల చుట్టూ కొత్త థీమ్ బేస్డ్ పట్టణాల నిర్మాణానికి ప్రణాళికలను సిద్ధం చేసింది. విశాఖలో 1,000 ఎకరాలు, మిగతా 12 నగరాల్లో 1,500 ఎకరాలను ఇప్పటికే గుర్తించారు. మొదటి దశలో విజయవాడ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, కాకినాడ, కర్నూలులో అభివృద్ధి జరగనుంది. ఐటీ, పర్యాటకం, పరిశ్రమల పెట్టుబడులను ఆకర్షించేందుకు భూములు కేటాయించనున్నట్లు తెలుస్తుంది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ..

7వ తరువాయి ..

కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 59 మందికి పైగా లబ్ధిదారులకు సుమారు 46 లక్షల రూపాయల సహాయం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఇది ఎంతో ఉపయుక్తంగా మారింది. భవిష్యత్తులో కూడా ప్రతి అర్హుడికి ఈ సహాయం అందేలా కృషి చేస్తాను" అని స్పష్టం చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ "తమ కుటుంబం కష్టాల్లో ఉన్న సమయంలో అండగా నిలిచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, స్పీకర్ అయ్యన్నపాత్రుడికి, మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ ఆర్థిక సహాయం మా కుటుంబానికి గొప్ప బలంగా మారింది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా హబ్‌గా విశాఖ

7వ తరువాయి ..

ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారని పేర్కొన్నారు. కొమ్మాదిలో 22 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఈ దివ్యాంగుల స్టేడియం నిర్మించనున్నామని వెల్లడించారు. ప్రత్యేక క్రీడా పాలసీ తీసుకురావడం సహా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ స్థలం, ఉన్నత ఉద్యోగం, నగదు ప్రోత్సాహకం ఇస్తున్నామని వివరించారు. అంతర్జాతీయ క్రీడా వేదికలపై ప్రతిభ కనబరచడం ద్వారా అనేక చిన్న దేశాలు ప్రపంచ ప్రఖ్యాతి చెందాయని తెలిపారు. క్రీడా ప్రాంగణాల అభివృద్ధి, క్రీడాకారులను ఆర్థికంగా ఆదుకోవడం కోసం నిధి సి.ఎస్.ఆర్. నిధులు, దాతల సాయాన్ని తీసుకోవాలన్నారు. గెలుపు, ఓటములు కంటే ఆడడం ముఖ్యమని, క్రీడల్లో ప్రాతినిథ్యం సాధించడం వల్ల యువతను కుంగుబాటుకు దూరం చేయవచ్చని చెప్పారు. గతంలో ఎప్పుడు లేని విధంగా శాప్ ఆధ్వర్యంలో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో.. పోలీ పరీక్షల్లో.. క్రీడాకారులకు 3 శాతం రిజర్వేషన్ కోటా ఇస్తున్నామని, అందులో భాగంగా డీఎస్సీలో 427 పోస్టులు కేటాయించామని తెలిపారు. వరల్డ్ వైసీపీ పాలనలో రాష్ట్రంలో క్రీడా రంగం పూర్తిగా నిర్వీర్యమైపోయిందన్నారు. ప్రతి స్కూల్‌కి క్రీడా మైదానం ఉండేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిబంధన తీసుకు వచ్చారని పేర్కొన్నారు. యువ నాయకుడు గంటా రవితేజ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచే అవకాశాలు ఆంధ్రా విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు. జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వరరావు, శాప్ డైరెక్టర్లు ఐద్రిరాజు, జగదీశ్వర పాల్గొన్నారు.

### ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలకు సత్కారం

ద్రోణాచార్య అవార్డు గ్రహీత బి.వెంకటేశ్వరరావు, అర్జున అవార్డు గ్రహీతలు నీలంశెట్టి లక్ష్మి, ఎంవీ మాణిక్యాలరావు, ఎస్.జయరామ్ సహా విశాఖకి చెందిన జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు పూజారి శైలజ, కనకదుర్గ, పుణ్యవతి, హరి కమల్, కంచర్ల సూర్యనారాయణ, ప్రతాప్ కుమార్, సాయి సంహిత, వి. దేవుళ్లను గంటా శ్రీనివాసరావు, రవి నాయుడు సన్మానించారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న క్రీడాకారుల నైపుణ్యాలను తిలకించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో మొక్కలు నాటారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కార్పొరేటర్లు నిరసన..

విశాఖపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త



జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం శుక్రవారం ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు" పేరుతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నల్లచొక్కాలు, నల్ల వస్త్రాలు ధరించి జీవీఎంసీ కార్యాలయం వద్ద ర్యాలీ నిర్వహించారు. అనంతరం మీటింగ్ హాలుకు వెళ్ళి మేయర్ పోడియం వద్ద బయటాయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్, పార్టీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, మాజీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు అక్కరమని పద్మ - రాము నాయుడు, దౌలపల్లి ఏడుకొండల రావు, కోరుకొండ వెంకట రత్న స్వాతి దాస్, అక్కరమని రోహిణి, కటారి అనిల్ కుమార్, ముల్లి లక్ష్మి, నక్కిల లక్ష్మి, సాది పద్మారెడ్డి, పల్లా అప్పల కొండ, బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్న జానకి రామ్, గుండాపు నాగేశ్వరరావు, కోడిగుడ్ల పూర్ణిమ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ, బర్కత్ అలీ, కె.వి. శశికళ, గులివిందల లావణ్య, పి.వి. సురేష్, బల్ల లక్ష్మణ్, మహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనూష లతీష్, ఉరుకూటి రామచంద్రరావు (చందు), భూపతి రాజు సుజాత, మాదపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు ఎండి. షఫీక్, ఫాతిమా రాణి, సేనాపతి అప్పారావు పాల్గొన్నారు.

## యూరియా అమ్మకాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ నిఘా!

**రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదుబి -అవసరానికి మించి యూరియా అందుబాటులో ఉంది -ఎవరైనా యూరియాను అధిక ధరలకు విక్రయించిన, అక్రమంగా రవాణా చేసిన సమాచారం ఇవ్వండి -ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ప్రాంతీయ నిఘా, అమలు విభాగ అధికారి కె.ప్రభాకర్**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో యూరియా కొరతతో రైతులు అల్లాడుతుండగా, జిల్లాలో ఆ పరిస్థితి తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. యూరియా అమ్మకాలపై నిఘా పెంచింది. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఆదేశాల మేరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా (విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు) జిల్లాల్లో రైతులు యూరియాకోసం విశాఖపట్నం ప్రాంతీయ నిఘా, అమలు విభాగం అధికారి కె.ప్రభాకర్ ప్రకటనలో పేర్కొన్నారు. అవసరానికి మించి యూరియా అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారన్నారు. గత ఖరీఫ్ సీజన్‌తో కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో యూరియా ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ అధికారులు తెలియజేస్తున్నారు. అయితే రైతులు కూడా అవసరానికి సరిపడ యూరియా కొనుగోలు చేయమని అధికారులు సూచించారు. రైతులకు ఎరువుల అవసరాలను తీర్చేందుకు ఆ సమయానికి సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, క్షేత్రస్థాయిలో యూరియా కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందన్నారు. ఈ విషయంలో విజిలెన్స్, వ్యవసాయ, పోలీసు, రెవెన్యూ అధికారుల సమన్వయంతో జిల్లా, మండల,డివిజన్ స్థాయి టీంలు ఏర్పాటు చేసి వారి ద్వారా యూరియా కొరత లేకుండా మరియు రైతులకు సకాలంలో ఎరువులు అందజేయుటకు కృషి చేస్తున్నారని తెలిపారు. అధిక ధరలకు విక్రయించిన, అక్రమంగా రవాణా చేసిన యెడల, వెంటనే విశాఖపట్నం ప్రాంతీయ నిఘా అమలు అధికారులు ఫోన్ నెంబర్లు: 9059150042 (డిఎస్పి ఎస్. మురళీకృష్ణ ) 9440200104 (ఏవో బి. శంకర్ లాల్ నాయక్,)ఫోన్లకు సమాచారం అందించవలసిందిగా కోరారు. ఎవరైనా యూరియా కొరత సృష్టించడానికి ప్రయత్నించిన వారి పైన క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## విశాఖలో భారీ రికవరి మేళా

**గత నెల జూలై లో నమోదైన 101 కేసుల్లో 64 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు -66 మంది నేరస్తులు అరెస్ట్ - రూ.1,20,58,150 లు చోరి సొత్తును స్వాధీనం -చాట్బాట్ / సీఈఆర్ ల ద్వారా 250 సెల్ ఫోన్లను రికవరి -పలు ప్రాంతాల్లో 374 సీసీ కెమెరాల ఏర్పాటు -138 అవగాహన సమావేశాల నిర్వహణ -మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



విశాఖ నగరంలో గత జూలై నెలలో నమోదైన డెకాయిటీ, దోపిడీ ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్, వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. గురువారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఈ జూలై నెలలో నగరంలో మొత్తం 101 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు. సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 64 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ. కోటి 20 లక్షల 58 వేల 150 లు విలువైన చోరి సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 64 కేసుల్లో 2 కేసులు రోబరీ, 4 పగటిపూట ఇంటి చోరీ,11 రాత్రి ఇళ్ల చోరీలు, ఆటో దొంగతనం, 19 మోటార్ సైకిల్ దొంగతనాలు, స్నాచింగ్ కేసు, రెండు కారు దొంగతనాలు, ఐదు వైరు దొంగతనాలు, 18 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా జులై నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 374 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 138 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు. అలాగే చాట్బాట్ / సీఈఆర్ ల ద్వారా దొంగిలించబడిన కోల్పోయిన మొబైల్స్‌ను రికవరీ చేసినట్టు చెప్పారు.ఈ నెలలో రూ.37.5 లక్షలు విలువజేసే 250 సెల్ ఫోన్లను రికవరి చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరి రూ.10.17 కోట్లు విలువజేసే 6784 మొబైల్ ఫోన్లను రికవరి చేసినట్టు తెలిపారు..

## ఏ.యూ. పూర్వ రిజిస్ట్రార్‌లు కోర్టుకు హాజరు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



అరెస్టు వారెంట్ అందుకున్న ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్లు గురువారం కోర్టుకు హాజరయ్యారు. ఆంధ్ర విశ్వ కళా పరిషత్ రంగ స్థల విభాగం అధ్యాపక సిబ్బంది విషయంలో కోర్టు ధిక్కరణ కేసులో ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్ లకు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఆగస్టు 21న ఎ.యు ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్. ధనంజయ రావు సహా పూర్వ రిజిస్ట్రార్లు ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వర రావు, ఆచార్య కె.నిరంజన్, ఆచార్య వద్దాది కృష్ణమోహన్ కోర్టుకు హాజరయ్యారు. జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు హైకోర్టు ఉత్తర్వులను ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్. ధనంజయ రావు అమలు చేసి సెప్టెంబర్ నాల్గవ తేదీన హైకోర్టుకు నివేదిస్తారని ఎ.యు. స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు చక్రవర్తుల గంగా కుమార్ హామీ ఇచ్చారు. దీనితో న్యాయమూర్తి ముగ్గురు పూర్వ రిజిస్ట్రార్ల అరెస్ట్ వారెంట్లు రద్దు చేసేందుకు అంగీకరించారు. థియేటర్ ఆర్ట్స్ ఉద్యోగుల తరపున సీనియర్ కౌన్సిల్ డి.వి సీతారామమూర్తి వాదనలు వినిపించారు.

## విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో వైజాగ్ స్కిల్ సెయిల్-2025

విశాఖపట్నం ఆగస్ట్ 22 ప్రభాతవార్త



వైజాగ్ స్కిల్ సెయిల్ 2025 – స్కిల్ డెవలప్‌మెంట్ కాన్క్లేవ్ విత్ గ్రీన్ పోర్ట్ స్టార్ట్–అప్"ను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ శుక్రవారం నిర్వహించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం సముద్రరంగ నైపుణ్య అభివృద్ధిని ప్రోత్సహించడమే కాకుండా, సుస్థిర మరియు గ్రీన్ పోర్ట్ విధానాలపై దృష్టి సారించిన వినూత్న స్టార్ట్–అప్స్‌కు ప్రోత్సహించడం. ప్రభుత్వ, పరిశ్రమ, విద్యారంగ నిపుణులు, పోర్ట్ కీలక భాగస్వాములు పాల్గొని నైపుణ్యాభివృద్ధి, వ్యాపారారంభ అవకాశాలు, పర్యావరణహిత పోర్ట్ పరిష్కారాలపై చర్చించారు. డా. ఎం.అంగముత్తు, ఐఏఎస్, చైర్‌పర్సన్, వీ పి ఎ, స్వాగత ప్రసంగం అందిస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "వికసిత్ భారత్ 2047" దృష్టికోణానికి అనుగుణంగా తక్షణ దీర్ఘకాలిక ప్రణాళికలను వివరించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందీర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ "స్వర్ణాంధ్ర 2047" లక్ష్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమం గ్రీనర్ షిప్స్, క్లీన్ పోర్ట్స్, ప్లాస్టిక్–టు–ప్రోడక్ట్ ఇన్నోవేషన్స్, సర్క్యులర్ ఎకానమీ మోడల్స్, పోర్టులు మరియు నౌకలలో పునరుత్పాదక శక్తి సమీకరణ వంటి రంగాలపై దృష్టి సారిస్తోందని చెప్పారు. ఈ రంగాలు పర్యావరణ పరిరక్షణ మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన సమీకరణ పట్ల ఉన్న ప్రాధాన్యతను ప్రతిబిం బిస్తున్నాయని ఆయన తెలిపారు.'అడ్వాన్స్‌మెంట్ త్రూ కనెక్టివిటీ' సూత్రం ద్వారా భారత రవాణా వ్యవస్థను పునర్నిర్మించిన ప్రధానమంత్రి దూరదృష్టి నాయకత్వం ప్రేరణగా నిలుస్తోందని, 'హార్బర్స్ ఫర్ గ్రోత్ అండ్ హార్బర్స్ ఫర్ అడ్వాన్స్‌మెంట్' పిలుపు గ్రీన్ స్మార్ట్ పోర్టుల నిర్మాణానికి దోహదపడుతోందని పేర్కొన్నారు.

## నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త



నూకాంబిక అమ్మవారిని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ శుక్రవారం దర్శించుకున్నారు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం నూకాంబిక అమ్మవారినీ దేవస్థానంలో శ్రావణమాసం ఐదవ శుక్రవారం సందర్భంగా బాలాలయంలో ఉన్న అమ్మవారిని అలంకరించారు. వివిధ రకాల మధురఫలాలతో బాలాలయంలో అమ్మవారిని అందంగా అలంకరించడం విశేషం. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని, మండపంలో మహిళలతో కలిసి సామూహికంగా కుంకుమ పూజలో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ కేవీఎల్ సుధారాణి, ఆలయ ధర్మకర్తలు, దేవస్థానం సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం ఆగస్టు 22 ప్రభాతవార్త



దక్షిణ నియోజకవర్గంలో ఉమెన్స్ కాలేజీలో జరిగిన మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా నియమకా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ యువతలో నైపుణ్యం ద్వారా ఉద్యోగాలు సంపాదించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు ప్రతి ఒక్కరు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకునే ప్రతిరోజు కృషి చేయాలని తెలిపారు రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్‌లు, వార్డు అధ్యక్షులు, ముఖ్య నేతలు, స్థానిక మహిళా కళాశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ చాముండేశ్వరరావు, డిస్ట్రిక్ట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## 30న జనసేనపార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

విశాఖపట్నం, ఆగస్టు 22 ప్రభాతవార్త



జనసేనపార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం కోసం ఏర్పాటు చేస్తున్న ఇందిర ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంను శుక్రవారం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పరిశీలించారు. ఆగస్టు 30న జనసేనపార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం విజయవంతం కావాలని ఆయన చెప్పారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆగస్టు30వ తేదీన సాయంత్రం4 గంటలకు విశాఖలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసైని కులతో సభా కార్యక్రమం నిర్వహించబోతున్నారని అన్నారు. జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇది, ఇందులో పార్టీ ప్రతి కార్యకర్త పాల్గొంటారనీ ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలక్కుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎంతో చరిత్ర గల ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అన్నారు. అనంతరం పరిసరాలు, పార్కింగ్ ఏర్పాట్లు, ఫుడ్ స్టాల్స్ ,మిగిలిన వసతులపై గ్రౌండ్ సందర్శించారు. శనివారం నుండి సభా కార్యక్రమం పనులు ప్రారంభిస్తాము అని చెప్పారు. ముఖ్య నాయకులు పాల్గొనే ఈ కార్యక్రమం "నభూతో నభవిష్యత్" అనే విదంగా నిర్వహిస్తాము అని జనసైనికులు ఉత్సాహంగా పాల్గొని విశాఖ నగరం జనసేన జెండాలతో అలంకరిస్తాము, ఈ వారం రోజులు నగరాన్ని జనసేనమయం చేస్తాము అన్నారు. ఉత్తరాంధ్ర నాయకులు, జెండా పట్టుకున్న ప్రతి కార్యకర్త ఈ కార్యక్రమం లో పాల్గొంటారు అని తెలిపారు. రాష్ట్రంలో పిఠాపురం తర్వాత జరిగే అతిపెద్ద సభా కార్యక్రమం విశాఖలో నిర్వహించే అవకాశం దక్కడం ఆనందంగా ఉంది అని అన్నారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి, ఉషశ్రీ, నాయకులు బెహరా భాస్కరరావు, భీశెట్టి గోపికృష్ణ, మాసిపోగు రాజు,35వార్డ్ అధ్యక్షుడు లంక త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలియేట్ కేర్ పై జిమ్‌సర్‌లో శిక్షణ

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారికోసం ప్రత్యేకమైన వైద్య సంరక్షణను ముఖ్యంగా శారీరక మానసిక సామాజిక వత్తిడులను దూరం చేసే విధంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి లోని స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో విద్యార్థులకు పాలియేటివ్ కేర్ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని జిమ్‌సర్ ప్రొ.వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభిస్తూ ఆధునిక వైద్య విధానంలో పాలియేటివ్ కేర్ ప్రాధాన్యతను వివరించారు. జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్ పి రావు, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేషన్ బాలు, శిక్షణ కార్యక్రమ కోఆర్డినేటర్ టి మాలతి పాల్గొని పాలివేటివ్ కేర్ పై వివిధ అంశాలు గురించి వివరించారు. కార్యక్రమంలో హోమిబాబా కేన్సర్ ఆసుపత్రి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్‌విద్య విశ్వనాధ్, అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండట్ వి పావని, గాయిత్రి విద్యాపరిషత్ సైక్రియట్రి విభాగం ప్రొఫెసర్ డా. జి శ్రావణి, గీతం నర్సింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ ఉషా పాల్గొని పాలివేటివ్ కేర్‌కు సంబంధించిన వివిధ అంశాలను వివరించారు. అనంతరం మెడికల్ అండ్ సర్జికల్ నర్సింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

## విఎస్ఈజెడ్ ఎగుమతుల వృద్ధి

7వ తరువాయి ..

తయారీకి బ్రాండిక్స్ ఇండియా అప్పారెల్ సిటీ ప్రైవేట్ లిమిటెడ్‌లో డెకరేటివ్ రిబ్బన్‌లు, బోల తయారీకి మిస్సోటి రిబ్బన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది అని చెప్పారు. తెలంగాణలో 7కొత్తయూనిట్‌లు ప్రతిపాదనలు లభించింది అని వివరించారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీతల చిరునామా: మెస్సర్స్ సత్యదేవ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ గొంపా సాయిరామ్ దుర్గారావు, డి.నెం.2-9-18, ఉడా కాలనీ, యస్‌బిఐ ఏటియమ్ ప్రక్కన, మింది, గాజువాక, విశాఖపట్నం-530012. శ్రీ గొంపా సాయిరామ్ దుర్గారావు, తండ్రి: దుర్గారావు అప్పారావు గొంపా, ప్రొప్రయిటర్: మెస్సర్స్ సత్యదేవ ట్రేడర్స్, డి.నెం.2-9-18, ఉడా కాలనీ, యస్‌బిఐ ఏటియమ్ ప్రక్కన, మింది, పెదగంట్యాడ, విశాఖపట్నం-530012. శ్రీమతి ప్రసంగి లక్ష్మి, చట్టరీత్యా వారసురాలు, భర్త: లేటు శ్రీ ప్రసంగి చిన్న అప్పారావు, డి.నెం.20-28-34, వార్డు నెం.51, ఆర్ హెచ్ కాలనీ, సీతానగరం, పెదగంట్యాడ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530044. శ్రీమతి ప్రసంగి వర, చట్టరీత్యా వారసురాలు, తండ్రి: లేటు శ్రీ ప్రసంగి చిన్న అప్పారావు, డి.నెం.20-28-34, వార్డు నెం.51, ఆర్ హెచ్ కాలనీ, సీతానగరం, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. శ్రీమతి ప్రసంగి వెంకట గౌరి, తండ్రి: లేటు శ్రీ ప్రసంగి చిన్న అప్పారావు, డి.నెం.20-28-34, వార్డు నెం.51, ఆర్ హెచ్ కాలనీ, సీతానగరం, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044. శ్రీమతి ప్రసంగి అప్పలనరసమ్మ, లేటు శ్రీ ప్రసంగి చిన్న అప్పారావు గారి తల్లి, డి.నెం.20-28-34, వార్డు నెం.51, ఆర్ హెచ్ కాలనీ, సీతానగరం, పెదగంట్యాడ, విశాఖపట్నం-530044.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 26-04-2022న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.26-04-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.73,46,081/- (అక్షరాల డెబ్భై మూడు లక్షల నలభై ఆరు వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.27.04.2022 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.15.07.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.16-07-2022న (వార్త : విశాఖపట్నం ఎడిషన్(తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.26-04-2022 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

గిఫ్ట్ డీడ్ నెం.2216/2017, గాజువాక ఎస్ఆర్ఓ ప్రకారం లేటు శ్రీ ప్రసంగి చిన్న అప్పారావు గారు తనఖా చేసిన స్థిరాస్తి (ఇప్పుడు లీగల్ వారసులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు): విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఆర్‌హెచ్ కాలనీ, పెదగంట్యాడ గ్రామం, సీతానగరం, సర్వే నెం.36 భాగంలోని ప్లాట్ నెం.2158తోగల 107 చ॥గ॥లు లేదా 89.465 చ॥మీ॥లలో డి.నెం.18-35-5/3తోగల నివాస భవనం యావత్తు ఆస్తి గిఫ్ట్ డీడ్ నెం.2216/2017, గాజువాక ఎస్ఆర్ఓ ప్రకారం లేటు శ్రీ ప్రసంగి చిన్న అప్పారావు (ఇప్పుడు అతని లీగల్ వారసులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.2159, దక్షిణం: ప్లాట్ నెం.2171, పడమర: ప్లాట్ నెం.2157, ఉత్తరం: 30 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది: 14-08-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



**బ్యాంక్ ఆఫ్ బరోడా**

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ఎం.వి.పి.కాలనీ బ్రాంచ్, విశాఖపట్నం-530017

**డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం)

ఋణగ్రహీత'లు: శ్రీ కోట్ల ముకుందరావు, 6-343, రవీంద్ర నగర్ -2, దుర్గ సాయి గుడి దగ్గర, ఆరిలోవ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530040. వేరొక చిరునామా: శ్రీ కోట్ల ముకుందరావు, డోర్ నెం.9-165/7/7, ఫ్లాట్ నెం.401, వైష్ణోస్ హరి ప్రియ అపార్ట్‌మెంట్స్, అన్నంరాజు నగర్, కొమ్మాది, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530048. శ్రీమతి కోట్ల సత్య నాగమణి, భర్త: కోట్ల ముకుందరావు, 6-343, రవీంద్ర నగర్ -2, దుర్గ సాయి గుడి దగ్గర, ఆరిలోవ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530040. వేరొక చిరునామా: శ్రీమతి కోట్ల సత్య నాగమణి, భర్త: కోట్ల ముకుందరావు, డోర్ నెం.9-165/7/7, ఫ్లాట్ నెం.401, వైష్ణోస్ హరి ప్రియ అపార్ట్‌మెంట్స్, అన్నంరాజు నగర్, కొమ్మాది, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530048.

విషయము: బ్యాంక్ ఆఫ్ బరోడా, ఎమ్‌విపి కాలనీ బ్రాంచి, మీకు మంజూరు చేసిన - హౌసింగ్‌లోన్- (26170600027831) & టాప్-అప్ లోన్ - (26170600028012) ఫెసిలిటీ యొక్క అసలు మరియు వడ్డీ మొదలగునవి చెల్లించడంలో మీరు విఫలం అయినారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 యొక్క చాప్టర్-III యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా తేది.24-07-2025న మీకు తిరుగురసీదులతో కూడిన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. కానీ సదరు నోటీసు మీరు సదరు చిరునామాలో లేనందున / తీసుకోనందున మరియు తపాల శాఖ వారిచే బ్రాంచినకు తిరిగి వచ్చినందున ఈ పత్రికాప్రకటన ద్వారా సదరు నోటీసు ప్రచురించబడినది. సదరు నోటీసు యొక్క వివరము దిగువ తెలుపబడినది : మీ యొక్క లోన్ ఖాతా బకాయిలు సరిగా చెల్లించనందున సదరు అకౌంట్ తేది.03-07-2025 నుండి నిరర్థక ఆస్తిగా (ఎన్‌పిఎ) పరిగణింపబడినది, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా మీరు విడిగా లేదా ఉమ్మడిగా బకాయి మొత్తం తేది.20.07.2025 నాటికి రూ.41,93,228.28 పై (అక్షరాల నలభై ఒక్క లక్షల తొంభై మూడు వేల రెండు వందల ఇరవై ఎనిమిది రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.21-07-2025 నుండి వర్తించని వడ్డీ మరియు లీగల్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు మొదలగునవి మీరు చెల్లింపు చేయు తేది వరకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి చెల్లించవలెను. పైన చెప్పిన సదరు చట్టంలోని సెక్షన్ 13(13) నియమానుసారం సెక్యూరిటీగా ఉంచిన ఆస్తులకు సంబంధించి బ్యాంక్ ఆఫ్ బరోడా వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ఎలాంటి అమ్మకం, లీజు లేదా ఇతరత్రా లావాదేవీలు (సాధారణ వ్యాపార అవసరాలు తప్ప) నిషేధించబడతాయని మీరు గమనించవలెను. ఈ నోటీసు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేయబడినది.

స్థిరాస్తి వివరములు:

షెడ్యూలు-ఎ: విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ అధికార పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మధురవాడ గ్రామం సర్వే నెం.లు 2&4 లోని ఎల్.పి.నెం.34/88 ప్రకారం వుడా ఆమోదం ప్రకారం గల శ్రీ అన్నంరాజు నగర్ లే అవుట్ నందు ప్లాట్ నెం.79 వద్ద 657.77 చ॥గ॥లు లేదా 550 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.78, దక్షిణం : 60 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : 33 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.78. కొలతలు: తూర్పు: 65'-0" లేదా 19.81 మీ॥లు, దక్షిణం : 78'-0" లేదా 23.78 మీ॥లు పడమర : 95'-0" లేదా 28.96 మీ॥లు, ఉత్తరం : 70'-0" లేదా 21.34 మీ॥లు., విశాఖపట్నం జిల్లా, మధురవాడ సబ్ రిజిస్ట్రార్స్ ఆఫీస్ అధికార పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, మధురవాడ గ్రామం సర్వే నెం.లు 2&4 లోని పైన తెలిపిన మొత్తంలో 65.77 చ॥గ॥లు లేదా 54.99 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో "వైష్ణోస్ హరిప్రియ" బహుళ అంతస్తుల అపార్ట్‌మెంట్ మూడవ అంతస్తు నందు 1315 చ॥అ॥లు బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 చ॥అ॥ల ఒక కార్ పార్కింగ్ విస్తీర్ణంతో గల ఫ్లాట్ నెం.401 (ఇ/ఎఫ్). మూడవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.401కు హద్దులు: తూర్పు: కామన్ కారిడార్, మెట్లు & లిఫ్ట్, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.4463/2019, తేది.14.08.2019 ప్రకారం శ్రీ కోట్ల ముకుందరావు & శ్రీమతి కోట్ల సత్య నాగమణి గార్ల పేరున కలదు.

తేది : 24-07-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

SME సెంటర్ , కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా-530002

**ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం**

ఋణగ్రహీత పేరు : జి & ఆర్ ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ పైడా బాల విష్ణుమూర్తి

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | రిజర్వు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 39 UV 5354 | ASHOK LEYLAND DOST RLX / DIESEL | 2024/ IRISH CREAM | 9861 | రూ. 6,20,000/- | రూ. 62,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 30-08-2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం :29-08-2025 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.5,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనమును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఐడెంటిఫికేషన్ రుజువు (కెవైసి) అనగా స్వయం ధృవీకరణతో ఆధార్ కార్డు / ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ వగైరా కాపీ జతపరచవలెను. ఇవి లేనిచో బిడ్డు తిరస్కరణకు గురికాగలదు. 5) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 6) తేది.25-08-2025 నుండి 29-08-2025 వరకు బ్యాంక్ పనివేళలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ యూనిట్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్ దగ్గర, విశాఖపట్నం వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 9630834566, 8019416342. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

తేది : 22-08-2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, SBI, SMEC, విశాఖపట్నం

## నీట్ పీజీ ఫలితాల్లో మాధవధారకు చెందిన పూజారి యోగితకు 696వ ర్యాంక్



మాధవధార, ఆగస్టు 22, ప్రభాతవార్త

నీట్ పీజీ -2025 ఫలితాల్లో మాధవ ధారకు చెందిన పూజారి యోగిత జాతీయ స్థాయిలో 696వ ర్యాంక్ కైవసం చేసు కుంది. ఈమె మంగళగిరి ఎయిమ్స్‌లో ఎంబిబిఎస్ పూర్తి చేసింది.యోగిత తండ్రి పూజారి పోలినాయుడు కాంట్రాక్టర్‌గా, తల్లి విజయ గృహిణిగా ఉన్నారు.జాతీయ స్థాయి ఫలితాల్లో యోగిత ఉత్తమ ర్యాంక్ సాదించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, స్థానికులు ఆమెకు అభినందనలు తెలిపారు.వైద్య రంగంలో శస్త్రచికిత్స శాఖలను కొనసాగించాలనుకుంటున్నానని యోగిత తెలిపారు.యోగిత విశాఖలో సెయింట్ జోసెఫ్స్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి, చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసారు.

## సింహాగిరిపై సామూహిక వరలక్ష్మి వ్రతాలు

సింహాచలం,ఆగస్టు 22, ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సింహాగిరిపై వరలక్ష్మి వ్రతాలు కనుల పండుగా జరిగాయి. ఈ. ఓ. వేండ్రం త్రినాథరావు దంపతులు వ్రతాలను ప్రారంభించారు. ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసచార్యులు పరివేక్షణలో ఆగమ పాఠశాల చాట్ ప్రిన్సిపల్ శ్రీకాంత్ ఆచార్యులు ఆగమశాస్త్ర అనుసరించి వ్రతాన్ని నిర్వహించారు. వేదికపై ఉన్న అమ్మవారిని అర్చకులు ఆర్చిస్తుండగా మహిళలు తమ ముందు ఏర్పాటు చేసుకున్న మండ పాలలో అమ్మవారిని ప్రతిష్టించుకుని కుంకుమతో అర్పించారు. వందలాదిగా మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మ వారి అర్చించి తరించారు. ప్రముఖ సినీనటి అనసూయ భరద్వాజ్ కుటుంబ సమేతంగా వచ్చి కుంకుమార్చ లను తిలకించారు. సింహాద్రినాధుని దర్శించుకునిపూజలు చేయించుకున్నారు. కుంకుమార్చన అనంతరం భక్తులకు అధికారులుస్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఓ.త్రిమూర్తులు, శ్రీనివాస్, వీఆర్వో నాయుడు తదితరులు వ్రతాలను పర్యవేక్షించారు.

## సింహాద్రినాధునికి 6 పేటల బంగారు చైను బహూకరణ



సింహాచలం,ఆగస్టు 22, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారికీ శ్రీ లక్ష్మీ నరసింహ మోటార్స్, శ్రీకాకుళం నివాసి వైశ్యరాజు రాజారాం కిరణ్ రాజ్ తమ భక్తి భావంతో సుమారు 49 గ్రాముల శంఖం, చక్రనామాలు తో 6 పేటల బంగారు చైనును కానుకగా బహుకరించారు.ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, పర్యవేక్షణాధి కారి త్రిమూర్తులు సమక్షంలో ఆలయానికి సమర్పించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం, దాతకు శ్రీ స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేసి, స్వామి వారి ప్రసాదాలను అందజేశారు.దాత ఈ ఉదార విరాళానికి ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి భక్తి ఇతర భక్తులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు.

## డిజిటల్ బ్యాంకింగ్ వేదికలను వినియోగించే సమయంలో కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలి

### పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ -విశాఖలో కరూర్ వైశ్యా బ్యాంక్ కొత్త హెచ్ఎన్ఐ బ్రాంచ్ ప్రారంభం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



డిజిటల్ బ్యాంకింగ్ వేదికలను వినియోగించే సమయంలో కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలనీ పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చీ సూచించారు. తమిళ నాడు లోని కరూరులో ప్రధాన కార్యాలయం కలిగిన ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ కరూర్ వైశ్యా బ్యాంక్ (కే వి బి), తన కొత్త హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్ (హెచ్ ఎన్ ఐ) బ్రాంచ్ ను ద్వారకానగర్‌లోని జివికె ప్లాజాలో ప్రారంభించింది.ఈ బ్రాంచ్‌ను విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డా.శంక బ్రత బాగ్చీ, ఐపిఎస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పోలోక్స్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ అకడెమిక్స్ డైరెక్టర్ రాజిని చిత్ర స్ట్రాంగ్ రూమ్‌ను ప్రారంభించగా, జివికే కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జివికె విజయ్ ఏటీఎంను ప్రారంభించారు. ఈ విశిష్ట అతిథులను ఈ సందర్భంలో సత్కరించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి కరూర్ వైశ్యా బ్యాంక్ జిఎం సీబీడీఏ వినోద్ మాట్లాడుతూ బ్యాంక్ యొక్క శతాబ్ద కాల విశ్వాస పూర్వక సేవా వారసత్వం, కస్టమర్-ఫస్ట్ దృక్పథం గురించి వివరించారు. డా. బాగ్చీ తన ప్రసంగంలో సైబర్ నేరాలపై మరింత అవగాహన అవసరం అని సూచించారు. సాంప్రదాయ బ్యాంకింగ్ విలువలను ఆధునిక సాంకేతికతతో సమన్వయం చేస్తున్న కేవీబీ ప్రయత్నాలను ఆయన అభినందించారు. కార్యక్రమం చివరగా, బ్రాంచ్ మేనేజర్ సి.నరేష్ ధన్యవాదములు తెలిపారు.

## సజావుగా సక్రమంగా జరిగిన పోలీస్ కానిస్టేబుల్స్ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ



### అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఇటీవల విడుదల చేసిన కానిస్టేబుల్ ఫలితాలలో సివిల్, ఏపీఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు విశాఖపట్నం, కైలాసగిరి పోలీస్ పెరేడ్ మైదానం నందు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్ ఎల్.మోహన్ రావు పర్యవేక్షణలో సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగింది. మొత్తం 659 మంది అభ్య ర్థులు శుక్రవారం వెరిఫికేషన్ ప్రక్రియకు హాజరవ్వాల్సి ఉండగా 627 మంది అభ్యర్థులు శు క్రవారం హాజర య్యారు. మొత్తం 32 మంది అభ్యర్థులు ఈ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కాలేదు. ఈ 659 మంది అభ్యర్థుల్లో 70 మంది మహిళ అభ్యర్థులు ఉన్నారు వీరిలో ఒకరు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కాలేదు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియ కోసం కైలాసగిరి మైదానం నందు మొత్తం పది కౌంటర్లు ఏర్పాటు చేశారు. మహిళల కొరకు ప్రత్యేకంగా రెండు కౌంటర్లు ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు మరియు టాయిలెట్ వంటి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేశారు. ఏ.ఆర్. డి.ఎస్.పి పి.నాగేశ్వర రావు, సోషల్ మీడియా, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ బి.వెంకటరావు, ఆర్.ఐ.లు మస్తురావు రామకృష్ణారావు, డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్.తిలక్ బాబు, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డు సమస్యలపై కమిషనర్‌కు కార్పొరేటర్ కెల్లా సునీత వినతి

ఆరిలోవ, ఆగస్టు 22, ప్రభాతవార్త



జీవీఎంసీ కౌన్సిల్ సమావేశాలు సందర్భంగా శుక్రవారం తూర్పు నియోజకవర్గం 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ జీవీఎంసీ కమిషనర్ కేతన గార్గ్‌కు వార్డు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ముడసర్లోవ పార్కు అభివృద్ధి మరియు నీటి గ్యాలరీ అధునీకరణ, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ, శ్రీకాంత్ నగర్, పైనాపిల్ కాలనీ వద్ద గల ఆక్సీ ప్లాంట్ ప్రారంభం కొరకు, పైనాపిల్ కాలనీ, శ్రీ కృష్ణాపురంలో కాలువలు రోడ్లు నిర్మాణం విషయంపై, రామకృష్ణాపురంలో సీసీ రోడ్ల అభివృద్ధి మరియు శ్రీకాంతనగర్ వద్ద నిర్మాణం పనులు నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ విషయంపై కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. వీటిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ త్వరలోనే వార్డులో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపినట్లు కార్పొరేటర్ తెలిపారు.

## ప్లాస్మాఫెరెసిస్ చికిత్సతో ప్రాణాలను కాపాడిన అపోలో హాస్పిటల్స్ వైద్యులు

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



రామ్ నగర్‌లోని అపోలో హాస్పిటల్స్ వైద్యులు ప్లాస్మాఫెరెసిస్ చికిత్సను అందించటం ద్వారా 35 ఏళ్ల వ్యక్తి ప్రాణాలను కాపాడారు. ప్రామాణిక విషపు విరుగుడు మందులు పని చేయక పోయిన వేళ, అందించిన ఈ చికిత్స ఆ వ్యక్తి తన కాళ్ళ మీద తాను నిలబడేందుకు తోడ్పడిందని న్యూట్రీ ఇంటర్నల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ కె.లక్ష్మీ నారాయణ తెలిపారు. ఈ చికిత్స విధానం, అపోలో టాక్సికాలజీ సేవకు కొత్త విజయాన్ని జోడించిందని చెప్పారు. దాదాపు అర లీటరు అధిక సాంద్రత కలిగిన ఫ్లోరిపాయిఫోస్ తీసుకున్న రోగి అపోలో అత్యవసర విభాగానికి మగతగా చేరుకున్నప్పటికీ, వెంటనే అపస్మారక స్థితిలోకి జారిపోయారని చికిత్స తర్వాత అతను నాలుగు రోజులు వెంటిలేటర్‌పై గడిపారన్నారు. "ప్లాస్మాఫెరెసిస్ చికిత్సను వేగవంతంగా ప్రారంభించటం, క్లిష్టమైన పరిస్థితి నుంచి పూర్తి కోలుకునేలా చేసింది" అని అన్నారు. మల్టీడిసిప్లినరీ బృందంలో డా. సెట్టి అనిల్ పాత్రో (నెఫ్రాలజిస్ట్), డా.రమేష్ బాబు మటికి (న్యూరాలజిస్ట్), (క్రిటికల్-కేర్ లీడ్ డాక్టర్ (శ్రీ వాస్ సిహెచ్ /డాక్టర్ మంజుషా పి, ఇతర వైద్య బృందం ఉన్నారన్నారు. అపోలో హాస్పిటల్స్ 24 గంటల స్పెషలిస్ట్ కవర్ మరియు మార్గదర్శక చికిత్సతో టాక్సికాలజీ, క్రిటికల్ కేర్‌ను బలోపేతం చేస్తూనే ఉందన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

### అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి : వన్ టౌన్ సిఐ జీడి బాబు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు భద్రతా చర్యలు, వన్ టౌన్ పోలీసుల మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ జిడి బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండాల్ నిర్వాహకులు విద్యుత్ పనులు ప్రారంభించే ముందు, పండాల్ లోపల, బయట పవర్ లైన్ పరిసరాలను శ్రద్ధగా పరిశీలించాల న్నారు. విద్యుత్ తీగలు పండాల్‌కు తాకకుండా చూడాలన్నారు. మండపాల లో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను ఎవరూ అనవసరంగా తాకరాదనీ ,షార్ట్ సర్క్యూట్ నివారణ కోసం అధిక వేడి ఉత్పత్తి చేసే బల్బులు, కవర్ లేని హాలోజన్ లాంపులు వాడకూడద న్నారు. చిన్న పిల్లలను విద్యుత్ తీగల సమీపానికి అనుమతించరాదన్నారు. విద్యుత్ తీగలు తెగినపుడు లేదా మరమ్మత్తుల అవసరమున్నపుడు, ఏపీ ఈపీడీసీఎల్ సిబ్బందిని సంప్రదించాలన్నారు.కేవలం 3-పిన్ ప్లగ్‌లు, ఎంసిబి సాకెట్లు మాత్రమే వాడాలన్నారు. ఓవర్‌లోడ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యుత్ పనులు సర్టిఫైడ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్లచే మాత్రమే నిర్వహించాలనీ సూచించారు. ఊరేగింపులు, నిమజ్జన స్థలాల్లో సరైన బారికేడింగ్, లైటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీసీ కెమెరాలు, జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. కుక్కలు, పందులు వంటి జంతువులు మండపాల దగ్గరికి రాకుండా నివారించాలనీ,మండప వేదిక వద్ద మట్టి దిగబడకుండా కప్పాలన్నారు.విగ్రహాల నిమజ్జనం అధికారికంగా గుర్తించిన ప్రదేశాల్లో మాత్రమే జరగాల న్నారు.మండపాల్లో పేలుడు పదార్థాలు ఉంచకూడదన్నారు. నూనె దీపాలు వెలిగించేటప్పుడు అత్యంత జాగ్రత్త అవసరం అని సూచించారు. మండపాన్ని ప్రతి రోజు మూసివేసే ముందు, వెలిగించే ముందు దీపాలు పూర్తిగా ఆర్పాలన్నారు. మండపాల సమీపంలో అగ్నికి గురి చేసే పదార్థాలు ఉంచరాదనీ,నీరు , ఇసుక తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.అగ్నిప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలనీ, అత్యవసర పరిస్థితుల్లో 101 ఫైర్ స్టేషన్‌కు కాల్ చేయాలన్నారు.నిమజ్జన ఊరేగింపుల్లో పటాసులు వాడకూడదన్నారు. లౌడ్‌స్పీకర్లు, మైకుల వినియోగంపై పరిమితులు ఉండాలన్నారు. పిసిబి నిర్ణయించిన డెసిబెల్ పరిమితిని అతిక్రమించకూడదనీ, రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మైకులు నిషేధించబడ్డా యన్నారు. ఊరేగింపు మార్గాల్లో ప్రజలు రంగులు వేయకూడదనీ,మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలన్నారు. పిఓపి విగ్రహాల వాడకాన్ని నిరోధించేందుకు పాఠశాలలు, కళాశాలల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో తగినంత ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు.మండపాల్లో కనీసం 3 వాలంటీర్లు 24/7 అందుబాటులో ఉండాలనీ,వారి కాంటాక్ట్ నంబర్లు స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఇవ్వాలన్నారు. మండపాల కార్యకలాపాలు ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చూడాలనీ, సరైన క్యూలైన్లు, మల్టిపుల్ గ్యాంగ్వేస్ ఏర్పాటు చేయాలన్నారు.అనుమానాస్పద వస్తువులు/వస్తువులు కనబడితే వెంటనే పోలీసు లకు తెలియ జేయాలన్నారు. భక్తులు తెచ్చే పెద్ద బ్యాగులు, సూట్‌కేసులు, పార్సెల్స్ అనుమతించరాదనీ, మండపం రోడ్డులో ఒక వైపు మాత్రమే ఉండాలి. ట్రాఫిక్‌కు అడ్డంకి కాకూడదన్నారు. మండపాల వద్ద వాహనాలు పార్క్ చేయకూడదనీ,అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు.చెడు ఉద్దేశాలున్న వ్యక్తులు మండపాల వద్ద సమస్యలు సృష్టించే అవకాశముంధని వారు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. డీజే సిస్టమ్‌లు మండపాలో,ఊరేగింపుల్లో అనుమతించబడవన్నారు. మండ పాల్లో జూదం, మత్తు పదార్థాల వినియోగం పూర్తిగా నిషిద్ధం. కమిటీ సభ్యులు దీనిపై బాధ్యత వహించాలన్నారు. మండపాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేసి, 24%ఇ%7 ఫుటేజ్ రికార్డ్ చేసి మానిటర్ చేయాలనీ,సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా వచ్చే పుకార్లను నమ్మకూడదు, ఫార్వర్డ్ చేయకూడదన్నారు. పుకార్లు వచ్చినచోట వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. వాట్సాప్: 7995095799, లేదా 100/ 112కు కాల్ చేయాల న్నారు. బలవంతంగా డొనేషన్లు వసూలు చేయకూడదనీ, లక్కీ డిప్స్, లాటరీలు నిర్వహించకూడదన్నారు.

## మహా కౌన్సిల్..

7వ తరువాయి ..

మేయర్ జీరో అవర్ ప్రకటించగా సభ్యులు తమ వార్డులలోని పలు అంశాలతో పాటు అభివృద్ధి పనులపై జీరో అవర్లో చర్చించగా, ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని సభ్యులకు మేయర్ తెలిపారు. జీవీఎంసీ సర్వసభ్య సమావేశంలో జీరో అవర్ ముగిసిన అనంతరం టేబుల్ ఎజెండాలో 67వ అంశం సభ్యులు చర్చించగా ఆ అంశాన్ని వాయిదా వేయడమైనదని మేయరు తెలిపారు.

### విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు.. స్టీల్ ప్లాంట్ పై తీర్మానానికి జీవీఎంసీ కౌన్సిల్‌లో వైసీపీ డిమాండ్...

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ వైసీపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. కౌన్సిల్ వేదికగా ఆ పార్టీ సభ్యులు పోడియం ఎదుట నల్ల కండువాలు ధరించి ప్ల కార్డులు చేతబట్టి నినదించారు. సేవ్ స్టీల్ ప్లాంట్ అంటూ సీపీఐ, సీపీఎం కార్పొరేటర్ల మద్దతుతో కౌన్సిల్ లో ఈ విషయమై తీర్మానం చేయాలంటూ డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు అనేక ఉద్యమాలు చేపట్టామని, జీవీఎంసీ, అసెంబ్లీలోనూ తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్టీల్ ప్లాంట్ ను ముక్కలు ముక్కలు చేస్తోందని గుర్తు చేశారు. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరికీ మంచి జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అజెండాలో పొందుపర్చాలని సభ్యులు డిమాండ్ చేయగా మేయర్ సరేనన్నారు.

### స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జీవీఎంసీలో తీర్మానం...


స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించాలి..2021లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన శతశాతం అమ్మకాల ప్రకటనను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి..44 విభాగాల్ని ఈవోఐకు ఇచ్చిన పిలుపునకు సంబంధించిన టెండర్ల ప్రకటనను రద్దు చేయాలి..అంటూ జీవీఎంసీలో ప్రతిపక్ష వైసీపీ, సీపీఐ, సీపీఎం పార్టీల కార్పొరేటర్ల విజ్ఞాపనను కౌన్సిల్ ఆమోదించింది. ఈ మేరకు మేయర్ పీలా శ్రీనివాసరావు..సభ్యులు అందజేసిన విజ్ఞాపన పత్రాన్ని కౌన్సిల్ లో ఆమోదిస్తున్నట్టు ప్రకటించారు. అంతే కాకుండా జీవీఎంసీ కౌన్సిల్ లో ఈ డిమాండ్‌ను ఆమోదిస్తూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవాలని తీర్మానం చేశారు. ఇదే విషయమై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య తొలుత కాస్త వాగ్వాదం జరిగినా మేయర్ ప్రకటనతో అంతా శాంతించారు.

### జీవీఎంసీలో టీడీఆర్‌ల జారీ అక్రమం..గత ప్రభుత్వంలో భారీ కుంభకోణాలు..

గత ఐదేళ్లలో జీవీఎంసీ అనేక టీడీఆర్ బాండ్లను అక్రమంగా ఇచ్చేశారని, విశాఖ పౌరులు కాళ్ళరిగేలా తిరుగుతున్నా నిబంధనల మేరకు ఇవ్వని టీడీఆర్‌లను అప్పటి సీసీపీ విద్యుల్లత ఆధ్వర్యంలో భారీగా ఇచ్చే శారని ఆరోపించారు. శ్మశానం, మురికివాడలు, పార్కు స్థలాలేవీ చూడకుండా మధురవాడ, సిరిపురం, రాజేంద్రనగర్, ఎండాడ ప్రాంతాల్లో స్థలాలకు టీడీఆర్ లు కొట్టేశారని మండిపడ్డారు. ఆన్ లైన్ లో వివరాలు పెట్టాల్సి ఉన్నా అధికారులు పెట్టలేదని, సర్వే నంబర్లు 162/1, 37/2, రెవెళ్లలో 6/3లలో జరిగిన అక్రమా లపై తక్షణమే విచారణ జరిపించాలని మూర్తి యాదవ్ డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో ఎన్ని కోట్ల రూపా యల టీడీఆర్ లు జారీ చేశారు, ఎందుకు వాటిని ఆన్ లైన్‌లో పెట్టలేదు అన్న విషయాలపై దర్యాప్తు జరిపిం చాలని, అప్పటి సీసీపీ విద్యుల్లతను కౌన్సిల్‌కు రప్పించి దర్యాప్తు ముమ్మరం చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం కూటమి నేతలు కూడా అనేక టీడీఆర్ లకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో తప్పులు జరిగినట్టు భావిస్తే అప్పటి కమిషనర్ సహా అధికారుల పైనా చర్యలు చేపట్టాలని బాణాల డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కౌన్సిల్ ప్రత్యేక ఆహ్వానితులు పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ అనకాపల్లిలో పెరుగు బజార్ ప్రాంతంలోనూ పలు అన్యాయాలు జరిగాయని గుర్తు చేశారు.

### వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాదు... జీవీఎంసీ కౌన్సిల్ వేదికగా స్పష్టం చేసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖ స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ కాదని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, విష్ణు కుమార్ రాజు స్పష్టం చేశారు. జీవీఎంసీ కౌన్సిల్ వేదికగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ కు వచ్చేముందు కూడా తాను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తో మాట్లాడే వచ్చానని, తాను మాట్లాడేదంతా బీజేపీ తరఫునేనని పేర్కొన్నారు. వాస్తవానికి డిజిన్వెస్ట్ మెంట్ అనేది కాంగ్రెస్ ప్రభుత్వం నుంచే ప్రారంభమైం దన్నారు. కేవలం సంస్థాగత, విధాన పరమైన నిర్ణయాల కోసమే ఇప్పుడంతా చర్చ నడుస్తోందని తెలిపారు. అదేవిధంగా కాంప్రహెన్సివ్ కాంట్రాక్టు సిస్టంలో భాగంగానే ఇటీవల 44 విభాగాల్ని స్టీల్ ప్లాంట్ యాజ మాన్యం సరళీకరణ చేయనుందన్నారు. జన సేన దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ, అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే, జీవీఎంసీ ప్రత్యేక ఆహ్వానితులు పీలా గోవింద సత్యనారాయణ ఉన్నారు. విశాఖ ఉక్కు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ కాదు అని సాక్ష్యాత్తు బీజేపీ ఎమ్మెల్యే అయిన విష్ణు కుమార్ రాజే స్పష్టం చేయడంతో కౌన్సిల్ సభ్యులంతా ఆనందోత్సవలతో చప్పట్లు చరిచారు.



## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆడారి ఆనంద్


విశాఖపట్నం ఆగస్టు 22 ప్రభాతవార్త

బిజెపి రాష్ట్ర కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. ఇందులో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆడారి ఆనంద్ నీ నియ మిస్తున్నట్లు ప్రయాణించింది. వీటి పైఆనంద్ అభిమానులుఆనందోత్సవాలతో సంబరాలు చేసుకుంటుంటారు.

## క్యాన్సర్ రోగికి నగదు నిత్యావసర సరుకులు అందజేత

### గ్రామ స్థాయి సమస్యలు పరిస్కారనికి కృషి -ఏపీటీడీపి అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, ఆగస్టు 22, ప్రభాతవార్త



సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా తమ దృష్టికి వచ్చిన గ్రామ స్థాయి సమస్యలు పరిస్కారనికి కృషి చేస్తున్నామని ఏపీటీడీపీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీని వాసరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం 75 వార్డులో విజయవంతంగా చేపట్టిన సందర్భంగా శుక్రవారం సీతానగరం గ్రామంలో 75వ వార్డు నాయకులకు అనుబోజు సత్తిబాబు అనే క్యాన్సర్ పేషెంట్ పడుతున్న ఇబ్బందులు వారి దృష్టికి వచ్చింది. ఈ సమస్య తెలుసుకున్న వార్డు నాయకులందరూ అతనికి 6 నెలలకు సరిపడా నిత్యవసర వస్తువులు, రూ 10,000నగదును గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీని వాసరావు చేతుల మీదుగా వార్డు కమిటీ సభ్యులందరూ కలసి అందజేశారు. విశాఖ జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి మొల్లి పెంటిరాజు, 75వ వార్డు అధ్యక్షుడు నమ్మి అప్పారావు, ప్రధానకార్యదర్శి ములకలపల్లి పెంటయ్య, 75వ వార్డు క్లస్టర్ ఇంచార్జి ఉరుకూటి అప్పలరాజు, సీనియర్ నాయకులు ఉరుకూటి అప్పారావు, బొంగు రాజు, వంగలపూడి అప్పలరాజు, వార్డు పరిశీలకులు ఆరుగుల మణికుమార్, కణితి సన్యాసమ్మ, నమ్మి పుష్పలత, పెద్దాడ సరోజిని, నక్కా సింహాచలం, నక్కా గంగరాజు, మొల్లి నరసింహా రాజు, నమ్మి రాము, గోక్యాడ లక్ష్మణరావు, ఊరుకూటి ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన

ఆరిలోవ, ఆగస్టు 22, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 9 వార్డ్ లో శుక్రవారం జోన్ - 2 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఎన్ కిషోర్ నేతృత్వంలో పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతి పారిశుద్ధ్య కార్మికుడు తప్పనిసరిగా ఇంటిం టికి వెళ్లి చెత్త సేకరణ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పనిచేయాలని సూచించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికుల హాజరు పట్టికను పరిశీలించారు. వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం.చిన్నాజీ రావు శానిటరీ సూపర్వైజర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కు 68వ వార్డు అభివృద్ధి సమస్యలపై వినతి

గాజువాక,ఆగష్టు 22,ప్రభాతవార్త



జీవీఎంసీ కౌన్సిల్ సమా వేశంలో శుక్రవారం 68వ వార్డు పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను విపులంగా చర్చించి, వాటి పరిష్కారానికి సంబంధించిన అంశాలను లేఖ రూపంలో వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష లతీష్ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌కు సమర్పించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ కోరారు.

## యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



గాజువాక,ఆగష్టు 22,ప్రభాతవార్త

కంప్యూటర్లలో వైరస్‌ను వ్యాప్తి చేయడం, ఆన్ లైన్ మోసాలు, మొబైల్ ఫోన్ల ద్వారా ప్రతిష్టను దెబ్బతీసే సందేశాలు పంపడం, ఐడెంటిటీ దొంగత నం, కాపీ రైట్ హక్కుల ఉల్లంఘన, అనధికార ఇ- మెయిల్స్ పంపడం మొదలైనవన్నీ రక రకాల సైబర్ నేరాలని, వీటిపట్ల యువత అప్రమత్తంగా ఉండాల ని ప్రముఖ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణులు సి.హెచ్.దుర్గా మల్లేశ్వర్ అన్నారు. సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సైబర్ నేరాల అవగాహన సదస్సు లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ యువత తెలియని లింకులను, ఇ- మెయిల్స్‌ను ఉపయోగించ కూడదని అన్నారు. సైబర్ భద్రత కోసం పాస్వర్డ్ క్లిష్టంగా ఉండేలా చూసుకోవాలని, అనుమానంగా ఉండే మెయిల్స్‌కు, ఫోన్ కాల్స్ కు సమాధానాలు ఇవ్వకూడదని, యాంటీ వైరస్‌ను ఏర్పరచుకోవాలని, పబ్లిక్ వైఫై ను ఎక్కువగా వ్యక్తిగత విషయాలకు ఉపయోగించకూడదని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయదేవి కూడా సైబర్ భద్రత పై ప్రసంగించారు. పెద్ద ఎత్తున విద్యార్థినులు, జాతీయ సేవా పథకం కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపతి మండపాలకు అనుమతి తప్పనిసరి

### డీజేలకు అనుమతి లేదు -పీఎంపాలెం పోలీస్ స్టేషన్ సీఐ బాలకృష్ణ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతి పొందాలని పీఎం పాలెం పోలీస్ స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. పీఎం పాలెం పీఎస్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీలు, డీజే నిర్వాహకులు పోలీ సులు ఇచ్చే సూచనలు తప్పనిసరిగా పాటించా ల్సిన అవసరం ఉందని చెప్పారు. పందిర్లకు 11 రోజు లకు మించి అనుమతులు ఇవ్వబడవని, పర్యావర ణానికి హాని కలిగించే ఎటువంటి కార్యక్రమాలు సహించబోమని స్పష్టం చేశారు. చవితి మండపాలలో డీజేలు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రాత బాగ్చి ఆదేశాల మేరకు వినాయక చవితి ఉత్సవాలలో "డాన్స్ బేబీ డాన్స్", అసాంఘిక నృత్యాలు, డీజే డాన్సులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు లేవని తెలిపారు. మండపాలలో కూడా సాధారణ శబ్దం వచ్చే చిన్నపాటి మైకులు మాత్రమే వాడుకోవచ్చని నిర్వాహకులకు సూచించారు. వినాయక మండపాలలో, ఊరేగింపులలో, నిమజ్జనం సమయా లలో డీజే సాంగ్స్ వాడటానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, దరఖాస్తులో నిర్వాహకులు చిరునామా, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లు, నిమజ్జనం తేదీ, నిమజ్జనం కోసం ఉపయోగించే వాహనం వంటి వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.అదనంగా, పోలీసులు మండప ప్రాంతాన్ని పరిశీలించి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఎన్ఓసీ జారీ చేస్తారని, దాన్ని ఆన్లైన్ నుంచే డౌన్‌లోడ్ చేసుకుని మండప ఏర్పాట్లు చేసుకోవచ్చని తెలిపారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయరాదని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

## శ్రీ సుందర వస్త్ర మహాగణపతి వినాయక ఉత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



గాజువాక,ఆగష్టు 22,ప్రభాతవార్త

గాజువాక లంకా మైదానంలో ఎస్వి ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న శ్రీ సుందర వస్త్ర మహాగణపతి వినాయక ఏర్పాట్లను హీరో నారా రోహిత్, హీరోయిన్లు శ్రీదేవి, వృతి వాఘాని,గంటా రవి, సుందర కాండ సినిమా యూనిట్ సభ్యులు పరిశీలించి వినాయక ఉత్సవ గోడపత్రికను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా హీరో నారా రోహిత్ మాట్లాడుతూ గాజువాక లంక మైదానంలో లక్ష చీరలతో ఏర్పాటు చేస్తున్న శ్రీ సుందర వస్త్ర మహాగణపతి వినాయకుని ఏర్పాటు చేస్తున్న ఎస్వి ఎంటర్టైన్మెంట్ చైర్మన్ కోసిరెడ్డి గణేష్ ను అభినందించారు. వినాయక ఉత్సవ ఏర్పాట్లు చాలా బాగున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చట్టి గోపి, చింతపల్లి సతీష్ కొసిరెడ్డి పృథ్వీరాజ్, రంభ రాము, తుంపాల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పండుగ వస్త్రాల సంబరం


విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



రాబోయే పండుగలు, వివాహాది వేడుకల కొరకు అద్భుతమైన ప్రత్యేక వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలను స్థానిక గ్రీన్ పార్కు హోటల్ వాల్తేరు మెయిన్ రోడ్డు నందు శుక్రవారం నేషనల్ సిల్క్ ఎక్స్ పో ప్రారంభించారు. ఈ ప్రదర్శన 21 ఆగస్టు నుంచి 26 ఆగస్టు వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వినాయక చవితి దసరా, వివాహాది వేడుకలకు అవసరమైన సంప్రదాయ ఆధునిక ఫాషన్లు సమ్మిళితమైన విభిన్న వస్త్రాలను ఈ ప్రదర్శన లో ఉంచినట్లు వారు చెప్పారు. నేషనల్ సిల్క్ పో ఎగ్జిబిషన్ కమ్ సేల్ సందర్శన షాపింగ్ చేయటంలో ఒక గొప్ప అనుభూతి కలిగిస్తుంది అన్నారు. విభిన్న ప్రాంతాల సాంస్కృతిక సాంప్రదాయ వస్త్రాలను వివిధ రాష్ట్రాల నుంచి మగ్గాలపై తయారైన ఉత్పత్తులను అన్నింటిని ఒకచోట అందుబాటులో ఉంచినది. దేశంలోని వివిధ చేనేత వస్త్ర సంపదను అంతటిని ఇక్కడే చూడవచ్చును. వివిధ డిజైన్‌లు నమూనాలలో చీరలు, దుపట్టాలు, సల్వార్ మెటీరియల్ వంటి లభిస్తాయని తెలిపారు. తమిళనాడు కంజీవరంతో పాటు ఎంబ్రా యిడరీ సిల్క్ జమ్మూ కాశ్మీర్ నుంచి తాబి సిల్క్ చీర ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి బనారస్ సిల్క్ చీరులుజ లక్నవి చికాన్ వర్క్ , రాజస్థాన్ నుంచి బంధిని, బంధేజ్ హ్యాండ్ బ్లాక్ ప్రింట్ చీరలు కూడా కూడ ఈ ప్రద ర్శనలో లభిస్థాయి ఈప్రదర్శన ప్రతి రోజు ఉదయం 11గంటల నుంచి రాత్రి 9గంటల వరకు సందర్శకులకు అందుబాటులో ఉంటుంది. ప్రవేశం ఉచితం, అన్నిడెబిట్ క్రెడిట్ కార్డులు చెల్లింపులు స్వీకరిస్తారు.

## శ్రీ సత్యసాయి విద్యా విహార్ విద్యార్థుల చేతుల మీదుగా 300పర్యావరణ హిత గణేశులు

విశాఖపట్నం, ఆగస్టు 22, ప్రభాతవార్త



పర్యావరణ హిత గణేశోత్సవానికి శ్రీ సత్యసాయి విద్యా విహార్ విద్యార్థులు స్కూల్ ఆవరణలో వినూత్న కార్యక్రమం చేపట్టేరు. భగవాన్ సత్యసాయి బాబా బోధించిన విలువలతో పాటు ప్రకృతి పట్ల ప్రేమను ప్రతిభింబిస్తూ శ్రీ సత్యసాయి విద్యా విహార్ 6వ 7వ తరగతి విద్యార్థులు స్వయంగా 300గణేష్ విగ్రహాలను తయారు చేశారు. సహజ మట్టితో తయారైన ఈ గణపతులు అం దంగా అలంకరిం చబడి పర్యావరణ హితమైన వేడుకల పట్ల అవగాహన కల్పించేలా ఉం టాయి. అలంకరణ అనంతరం ఈ విగ్రహాలను విద్యా ర్థులు విద్యావిహార్ పరిసర వాసులకు పంపిణీ చేయను న్నారు. ఈ వినూత్న కార్యక్రమం పర్యా వరణ పరిరక్షణతో కూడిన భక్తి భావనను ప్రతిబింబిస్తూ సమా జానికి పాజిటివ్ సందేశాన్ని అంది స్తోంది.

CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MANNAM LAKSHMANA KUMAR S/O MANNAM VENKATESWARLU previously called MANNAM LAKSHMAN KUMAR R/O 6-9/4/12, PRAGATHI NAGAR, PENDURTHI, VIZAG, now changed my name from MANNAM LAKSHMAN KUMAR to MANNAM LAKSHMANA KUMAR Henceforth I will be called as MANNAM LAKSHMANA KUMAR for all purposes.
(Ro.No.19709)

LOST AND FOUND

★ నేను, B V S S Sanjay, S/o B Raja Sekhar Reddy, నా పాస్పోర్టు నంబర్ M2139638 09/09/2014న విశాఖపట్నంలో జారీ చేయబడింది కోల్పోయాను. దీని గురించి పోలీస్ కంప్లైంట్ కూడా చేశాను. దయచేసి ఎవరికైనా దొరికితే 9966368368 నంబర్కు సంప్రదించగలరు.
(Ro.No.19656)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/23/2025 12:20 AM Page 1






# రైతులకు ఎరువులు తగినంతగా సరఫరా చేయాలి

- అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి
- కల్తీ ఎరువులు, పురుగుమందుల అమ్మకాలను అరికట్టాలి
- రైతుకూలీ సంఘం డిమాండ్



**చోడవరం, ఆగస్టు 22, (ప్రభాతవార్త)**

చోడవరంలో శుక్రవారం ఏపీ రైతుకూలీసంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు మాట్లాడుతూ "రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఖరీఫ్ సీజన్లో రైతాంగానికి కావాల్సిన యూరియా, డిఏపి, పొటాష్ మొదలైన ఎరువులు సరఫరా చేయడంలో తీవ్రంగా విఫలమవుతున్నదనీ విమర్శించారు. ముఖ్యంగా వరి పంటకు రైతులు అధికంగా వినియోగిస్తున్న యూరియా ను స్థానిక గ్రామ సచివాలయాలలోనూ, కోఆపరేటివ్ సొసైటీలోనూ తగినంతగా అందుబాటులో ఉంచలేదనీ, దీనివలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇదే అవకాశంగా తీసుకొని ప్రైవేట్ వ్యాపారులు, డీలర్లు బ్లాక్ మార్కెట్లో 267రూపాయలకు అమ్మాల్సిన యూరియాను, 350 నుండి 500 రూపాయలకు పైగా అమ్ముకొని రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు.డి ఏ పి, సూపర్ ఫాస్పేట్ తదితర ఎరువులను కూడా అధిక ధరలకు అమ్ముతున్నారన్నారు. మరోవైపు కల్తీ ఎరువులను సైతం రైతులకు అంటగట్టి నష్టాలకు గురి చేస్తున్నారనీ మండిపడ్డారు. మొన్న చోడవరంలో శ్రీలక్ష్మి ఫెర్టిలైజర్స్ డిఎపి ఎరువులు కల్తీ విషయం బయటపడిందనీ,కానీ "దొరికినవాడు దొంగ దొరకనివాడు దొర" అన్నచందంగా అనేక చోట్ల ఇంకా కల్తీ వ్యాపారాలు, కొనసాగుతున్నాయన్నారు.వీటి పై సమగ్రంగా దర్యాప్తు జరిపి, చర్యలు తీసుకోవాలనీ, వీరిపై వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం "ఎరువులు నియంత్రణ చట్టం1985" ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, ఎక్కడా కూడా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవట్లేదనీ విమర్శించారు. అందుకే ప్రతి ఏడాది కల్తీలు,అధిక ధరలు, రైతులకు నష్టాలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఈ మధ్యకాలంలో పడిన వర్షాలకు జిల్లాలో ముమ్మరంగా వరి నాట్లు అవుతున్నాయి.అనకాపల్లి జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీలు మూతపడి, చెరకు సాగు విస్తీర్ణం తగ్గడంతో,గతం కంటే అధికంగా వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు.ఈ పరిస్థితుల్లో యూరియా తక్షణ అవసరంగా మారిందనీ,కానీ దానికి అనుగుణంగా యూరియా అందుబాటులో లేకుండా పోతుందన్నారు. రాష్ట్రంలో ఆగస్టు నెల నాటికి నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం ఉంటే, ఇంకా విదేశాల నుంచి, కేంద్ర ప్రభుత్వం పంపించే నౌకల ద్వారా వచ్చే ఎరువుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి కొనసాగుతుందన్నారు. స్వాతంత్ర భారత దేశంలో, వ్యవసాయక దేశంలో నేటికీ ఎరువులు విదేశీ కంపెనీలపైన, కార్పొరేట్ కంపెనీల పైన ఆధారపడడంతోనే "ఓడ పోర్ట్ కి చేరితేనే రైతులకు ఎరువులు అందే పరిస్థితి మారిందన్నారు. దేశంలోనూ, రాష్ట్రం లోనూ ఎరువులు, పురుగుమందుల తయారీలో స్వయం సమృద్ధి సాధించకపోగా ఉన్న వాటిని కూడా కార్పొరేట్ కంపెనీలపరం చేస్తూ రైతాంగాన్ని తీవ్రదోపిడికి గురి చేస్తున్నారన్నారు. ఇంకా ఈ సమావేశంలో నవ యువ సమాఖ్య రాష్ట్ర నాయకులు నందారపు భాస్కరరావు, రైతు కూలీ సంఘం నాయకులు, సభ్యులు, ఐతిరెడ్డి అప్పలనాయుడు,రాము,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లమారమ్మ పండుగ జాతరలో యువకుల మధ్య ఘర్షణ.. ఒకరికి తీవ్ర గాయాలు..

**ఎలమంచిలి, ఆగస్టు 22, ప్రభాతవార్త**



కసింకోట మండలం అచ్చుతాపురం గ్రామంలో జరిగిన నల్ల మారమ్మ తల్లి పండుగలో ఏర్పాటు చేసుకున్న డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాం వద్ద గురువారం రాత్రి పదిన్నర గంటల సమయంలో ఘర్షణ జరుగుతుందని ఒకరికి తీవ్ర గాయాలైనట్లు ఫిర్యాదు అందడంతో దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ఉపేంద్ర తెలిపిన వివరాలు ప్రకారం గురువారం అచ్యుతాపురం నల్ల మారమ్మ పండుగ సమయంలో ఏర్పాటు చేసుకున్న డాన్స్ బేబీ డాన్స్ ప్రోగ్రాం వద్ద ఘర్షణ జరగగా అక్కడ వారు సర్దిచెప్పి పంపించగా పెద్ద షేక్ కిల్ల పాలెం కి చెందిన భీముని అశ్విన్ అతనికి చిన్న షేక్ కిల్లపాలెం గ్రామానికి చెందిన చంటి మనిషా శంకర్ మధ్య చిన్న గొడవ జరుగుతుండగా గ్రామస్తులు పంపగా భీముని అశ్విన్ పెద్ద షకీల పాలెం గ్రామానికి చెందిన మరో పదకొండు మంది యువకులను వెంటబెట్టుకుని రాత్రి 11:30 గంటల సమయంలో చంటి ఇంటి వద్దకు వెళ్లి అక్కడ గొడవపడి ఉండేటి చంటి అన్నయ్య గోవిందును ఏది కడియంతో తలపై బుద్ధి గాయపరిచి అక్కడ నుండి మణిశంకర్ ఇంటికి వద్దకు వెళ్లి వాళ్లతో గొడవపడి శంకరి యొక్క భార్య





మెడలో ఉన్న గోల్డ్ చైన్ తినిపి వేసినారని గాయంతో ఉన్న గోవిందుని ఎలమంచిలి ప్రభుత్వాసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి బెనర్జీ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తున్నారని తెలిపారు. గాయపడిన గోవిందు యొక్క తల్లి వరహాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ఇది ఎలా ఉండగా శుక్రవారం ఉదయం షేకిలపాలెం గ్రామానికి చెందిన గాయపడిన వ్యక్తి తరపున మహిళలు పెద్ద ఎత్తున రూరల్ పోలీస్ స్టేషన్కు తరలివచ్చారు. అర్ధరాత్రి సమయంలో ఇంటి పై దాడి చేసి గాయపరిచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ రూరల్ ఎస్సై ఉపేంద్రకు తెలిపారు. దీనిపై రూరల్ ఎస్సై దర్యాప్తు చేసిన అనంతరం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## జెండా వేడుకలల్లో సర్పంచ్ ఫిర్యాదుపై విచారణ

**గొలుగొండ ఆగస్టు 22, ప్రభాతవార్త**



సిహెచ్ నాగ పురం పాఠశాలలో ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఎగురవేతపై సర్పంచ్ ఎలమంచిలి రఘురాంచంద్రరావు పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు సత్యనారాయణ, ఎంఈఓ 2 కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పాఠశాలలో విచారించారు. ఈ విచారణలో విద్యార్థుల తల్లిదండ్రులు తోపాటు సర్పంచ్ రఘురాం చంద్రరావు ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో స్కూల్ కమిటీ చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులను విచారించామని అన్నారు. సర్పంచ్ సమయం మించిపోయాక వచ్చారని అప్పటికే పిల్లలు ఎండలో ఉన్నారని ఉద్దేశంతో స్కూల్ కమిటీ చైర్మన్ ఆవిష్కరణ చేయడం జరిగిందని వివరణ ఇచ్చారన్నారు. ఇందుకు తగిన స్టేట్మెంట్లను సర్పంచ్ తో సహా నమోదు చేసి ఉన్నతా అధికారులకు పంపించడం జరిగిందన్నారు. అయితే విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల ప్రకారం స్కూల్ కమిటీ చైర్మన్ ఆయా పాఠశాలలో జెండా ఆవిష్కరణ చేయాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఈ విచారణలో మాజీ సర్పంచ్ కొలగాన రామారావు తోపాటు పలువురు పాల్గొన్నారు. ఎంఈఓ 1 సత్యనారాయణ వివరంగా తెలియజేశారు.

## విద్యార్థులకు పాఠ్యాంశ బోధన అర్థమైన రీతిలో బోధించాలి

**- ఏ.ఏం.ఓ. కృష్ణవేణి**

**కసింకోట, ఆగస్టు 22, ప్రభాతవార్త**



పది, ఇంటర్ లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి అని అసిస్టెంట్ అకాడిమిక్ మొనటరింగ్ అధికారిని కృష్ణ వేణి అన్నారు, మండలం లో తేగాడ మోడల్ స్కూల్ ను శుక్రవారం తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కు అర్థం అయ్య రీతిలో పాఠ్యంసాలు బోధించాలి అన్నారు, విద్యార్థులు తరగతి వారి గా ఇస్తున్న బోధన పరిశీలించారు, విద్యార్థులకు బోధన సరిగా లేకపోయినా, భోజన సరిగా అమలు చేయకపోయినా బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి కరమైన భోజనం అందించాలి అన్నారు, ముందు గా హాజరు పట్టి ని పరిశీలించారు, అనంతరం ఉపాధ్యాయలు తో ముఖా ము ఖ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయలు, విద్యార్థులు పాలుగున్నారు

## సామూహిక వరలక్ష్మీ దేవి వ్రతాలు

**గొలుగొండ ఆగస్టు 22, ప్రభాతవార్త**



గొలుగొండ మండల కేంద్రం దళిత కాలనీ శ్రీ సిద్ధి వినాయక శ్రీరామ శ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ దేవి వ్రతాలను నిర్వహించారు. దానధర్మ చారిటీ బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆఖరి శుక్రవారం సామాజిక వరలక్ష్మీ దేవి వ్రతం చేయించడం జరిగింది. వరలక్ష్మీ దేవి వ్రతం ముగిసిన అనంతరం మహిళలకు 30 చీరలు వితరణగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా సరమండ లోవరాజు మరో 20 చీరలు 20 సమకూర్చి అక్కడికి వచ్చిన మహిళలందరికీ పంపిణీ చేశారు. మహిళలంతా భక్తిశ్రద్ధలతో అమ్మవారి వ్రతాన్ని ఆచరించి తమ మొక్కులను సమర్పించుకున్నారు.

## రెడ్డి రేవంత్ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్

**మాకవరపాలెం ఆగస్టు 22 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం భీమ బోయినపాలెం గ్రామానికి చెందిన ఇటీవల ప్రమాదానికి గురైన రెడ్డి రేవంత్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ,1,77,000 చెక్కును స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ మేరకు శుక్రవారం నర్సీపట్నంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసం లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. బీమబోయినపాలెం సర్పంచ్ రుత్తల నందకిషోర్ సమక్షంలో స్పీకర్ చెక్ ను అందజేశారు. సందర్భంగా బీబీ పాలెం సర్పంచ్ కిషోర్ మాట్లాడుతూ తన గ్రామానికి చెందిన రెడ్డి రేవంత్ గత కొంత కాలం క్రితం ప్రమాదం జరిగి తీవ్ర స్థాయిలో గాయపడినట్లు తెలిపారు. ప్రమాదంలో రేవంత్ చేతికి, కాలుకి తీవ్ర ప్రమాదం జరిగిందని తెలిపారు. తన అభ్యర్థన మేరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి వచ్చే విధంగా కృషి చేసినందుకు కిషోర్ స్పీకర్ అయ్యన్న పాత్రుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నష్టపరిహారం రేవంత్ కుటుంబానికి ఎంతో కొంత ఊరట కలిగిస్తుంది అన్నారు. అదేవిధంగా శెట్టిపాలెం గ్రామానికి చెందిన గొర్లి గంగతల్లి అనారోగ్యం కారణంగా ఆసుపత్రికి ఖర్చులో కొంత భాగాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి కింద స్పీకర్ మంజూరు చేయించారు. గంగతల్లికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ, 26,000 ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయింది. ఈ చెక్కును శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు సమక్షంలో శేఖర్ అయ్యన్నపాత్రుడు గంగతల్లికి అందజేశారు. సందర్భంగా ముఖ్యమంత్రి సహాయనిధి వచ్చే విధంగా కృషిచేసిన అయ్యన్నపాత్రుడకు రామునాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండ్జల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్. వై. పాత్రుడు, టిడిపి సీనియర్ నాయకులు, శెట్టిపాలెం సర్పంచ్అల్లు రామునాయుడు, టిడిపి నాయకులు చింతల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు


**అగనంపూడి ప్రభాతవార్త**



అగనంపూడి చిరంజీవి అభిమానుల సంఘం ప్రతినిధి (విందుల చిరు రాజు) ఆధ్వర్యంలో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో చిరంజీవి గారి పేరు మీద ప్రత్యేక పూజలు జరిగాయి. పెదమడక మండల పరిషత్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం కార్యక్రమం జరిగింది. అనంతరం అగనంపూడి ప్రభుత్వాసుపత్రి నందు రోగులకు, పాలు, పండ్లు, రొట్టె పంపిణి చేశారు. అనంతరం అభిమానులఆధ్వర్యంలో చిరంజీవి గారు బర్త్డే కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు మంత్రి మురళి కృష్ణ, రాయి రమణ, దాసరి త్రినాద్, చిక్కాలఅ ప్పారావు, కొలిపాక అప్పారావు,అమరాపిన్ని, వరహాలరావు, అమరాపిన్ని గోవింద్, మాడుగులనూకరాజు, విందుల సూర్య,కర్ణం శంకర్. కర్ణం పైడిరాజు, పలక కొండలరావు, మాడుగుల కనకరాజు, మాడుగుల బుజ్జి,గొట్యాడ, నగేష్, కర్ణం సన్నీ,ప్రసాద్,అనిల్, బుజ్జి, సతీష్, జాని, శంకర్, సతీష్, కనకరాజు, భాస్కర్, మోహన్, దొరబాబు, సత్యనారాయణ, శ్రీను, లోవరాజు, కుమార్,చిరంజీవి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొండపూడిలో ఘనంగా దుర్గాలమ్మ జాత

**చోడవరం,ఆగస్టు 22, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు రావికమతం మండలం దొండపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గాలమ్మ తల్లి పండగ శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ మహోత్సవానికి ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు ఆహ్వానం మేరకు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరప విజయకుమార్ విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు .పి.వి.జి.ఆర్. నాయుడు చోడవరం శాసనసభ్యులు కె.ఎస్.ఎన్. ఎస్.రాజు,దక్షిణం నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ యాదవ్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు విశాఖ మేయర్. పీలా శ్రీనివాసరావు,పీల గోవింద సత్యనారాయణ గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేందర్ దాడి రత్నాకర్, బుద్ధ నాగ జగదీష్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి రావు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలిసి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రావికమతం మండలం టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారిపై ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి

**- డీఎస్పీ శ్రావణి**

**కశింకోట, ఆగస్టు 22, ప్రభాతవార్త**



రహదారి ప్రమాదాల నివారణ చర్యలు లో భాగంగా కశింకోట పోలీసు స్టేషన్ పరిధిలోని రోడ్డు ప్రమాద బ్లాక్ స్పాట్ ప్రదేశాలను డీఎస్పీ శ్రావణి శుక్రవారం పరిశీలించారు. జాతీయ రహ దారిపై బ్లాక్ స్పాట్స్ను పరిశీ లించిన ఆమె మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు అధికంగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలపై నివేదిక తయారు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ను, కారు ప్రయాణాకులు సీటు బెల్ట్ ధరించడం తప్పని సరి అని సూచించారు. హైవేపై ప్రయాణికులు వేగానికి తగ్గట్టు నిర్దేశించిన లైన్లలో వెళ్లాలని సూచించారు. జాతీయ రహదారిపై వాహనాలు ఉంచడానికి పార్కింగ్ బే కేటాయించారని, భారీ వాహనాలు అక్కడే పార్కింగ్ చేయాలన్నారు. ఆమెతోపాటు సీఐ అల్లు స్వామి నాయుడు, రాజమండ్రి జాతీయ రహదారి మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు జయప్రదం చేయండి : ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు

**చోడవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త**



ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్న చోడవరం స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి గణపతి నవరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం అయినా స్వయంభు ఆలయ ప్రాంగణంలో గణపతి నవరాత్రి ఉత్సవాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఏర్పాట్ల గురించి చర్చించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరపాలని ముందుగా కావలసిన ఏర్పాట్లు చూడాలని భక్తులకు అసౌకర్యం కలగకుండా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా తాగునీరు పారిశుద్ధం పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. క్యూలైన్లు కూడా సక్రమంగా ఏర్పాటు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పసుమర్తి సాంబ, తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ జీవి సత్యనారాయణ, శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎర్రం శెట్టి చిన్న, టిడిపి యువ నాయకుడు కోటేశ్వరరావు, చేకూరి నాని పండు, రవీంద్ర, రొంగళి మంగ, ఆలయ కమిటీ సభ్యులు ఉపాధ్యాయుల శ్రీనివాసరావు ఈవో ఎస్ వి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

## విశ్వ సాహితీ కళా వేదిక విశాఖ జిల్లా అధ్యక్షునిగా బుర్రి కుమార్రాజు

**చోడవరం, ఆగస్టు 22, ప్రభాతవార్త**



విశ్వ సాహితీ కళా వేదిక విశాఖ జిల్లా అధ్యక్షునిగా చోడవరం నివాసి బుర్రి కుమార్ రాజు నియామకం అయ్యారు. వృత్తి రీత్యా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాగా ప్రవృత్తి రచనలు చేయడం,సాహితీ వేత్త, కవి, రచయిత కూడా. ఈ నేపథ్యంలో ఆయన్ని జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ సంస్థ చైర్మన్ కొల్లి రమావతి శుక్రవారం నియామక పత్రం అందజేశారు. మంచి సాహిత్యం, కళలు, అందరికీ అందించాలనే ఉద్దేశంతో ఆవిర్భమైన విశ్వ సాహితీ కళా వేదిక ఆశయం,సాహిత్యాభిలాష నిరంతర సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలనే తలంపుతో ప్రారంభించడం జరిగిందన్నారు. సంస్థ అభివృద్ధికి విశేష కృషి చేయాలని కోరారు. తనను విశాఖపట్నం జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసిన అధ్యక్షురాలు కొల్లి రమావతి కి, గౌరవ అధ్యక్షులు రంగిశెట్టి రమేష్ కి,కన్వీనర్ ఈ వేమన కు కృతజ్ఞతలు తెలిపారు.సాహితి సంస్థ ఆశయ సాధనలో తనవంతు కృషి చేస్తానన్నారు.

## ఎంపీడీవో బదిలీ.. ఇంచార్జ్ ఎంపీడీవోగా బాబురావు బాధ్యతలు

**గొలుగొండ ఆగస్ట్ 22, ప్రభాతవార్త**





ఎంపీడీవో మేరీ రోజ్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఇన్చార్జిగా డిప్యూటీ ఎంపీడీవో బాబురావు బాధ్యతలు స్వీకరించారు. గొలుగొండ ఎంపీడీవో మేరీ రోజును డి ఎల్ డి ఓ ఆఫీస్ కి ఆకస్మికంగా బదిలీ ఉత్తర్వులు రావడంతో ఆమె బదిలీపై శుక్రవారం వెళ్లారు. ఈ మేరకు పని తీరుపై అధికారులు వద్ద ఉన్న సమాచారం మేరకు ఈ బదిలీ జరిగినట్లు తెలిసింది. బదిలీపై వచ్చి ఏడాదికి ఆకముందే ఎంపీడీవో బదిలీ కావడం మండలంలో చర్చాంశం అయింది. ఇటీవలే మండల పరిషత్ కు పూర్తిస్థాయి సిబ్బంది నియామకం జరిగి రెండు నెలలు గడవకముందే ఎంపీడీవో బదిలీపై వెళ్లడం తోటి సిబ్బందికి ఆశ్చర్యం కలిగించిందని చెప్పవచ్చు. డిప్యూటీ ఎంపీడీవో వచ్చిన బాబురావుకు అతను బాధ్యతలుగా అప్పగించారు.

## జమ్మాదేవిపేటలో వైద్య శిబిరం

**గొలుగొండ ఆగస్టు 22 ప్రభాతవార్త**



ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ప్రజలంతా జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్య శాఖ సూచనలు పాటించాలని వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పప్పుశెట్టిపాలెం పంచాయతీ శివారు గ్రామం జమ్మాదేవిపేట లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. సీజనల వైదుల పట్ల ప్రజలకు అవగహన కల్పిస్తూ వైద్య శిభిరంలో రోగులకు వైద్య అందించారు. ప్రతి ఒక్కరు కాచిన నీళ్లను తాగాలని, జ్వరాలకు అన్ని విధాల వైద్య సదుపాయం ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## దువ్వాడ రైల్వే స్టేషన్ సంబందించి సమస్యలు పరిష్కరించండి

**అగనంపూడి, ప్రభాతవార్త**



దువ్వాడ రైల్వే స్టేషన్ సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని జనరల్ మేనేజర్ సందీప్ మాతృ కి దువ్వాడ యూజర్ రిజిస్ట్రేషన్ ప్రతినిధులు విన్నపించుకున్నారు. శుక్రవారం ఆయన కలిసి. దువ్వాడ స్టేషన్లో వందేమాతరం ట్రైన్ హాల్కి ఇచ్చే విధంగా కృషి చేయాలని, నరసాపురం ఎక్స్ప్రెస్ పునర్ధించాలని, స్టేషన్ ఆవరణలో కోచులకు మెయింటినెన్స్ సదుపాయం కల్పించాలని, కోరరు. సీనియర్ డివిజన్ కమర్షియల్ మేనేజర్ కు దువ్వాడ రైల్వే స్టేషన్ పరిధిలో టూ వీలర్స్ ఫోర్ వీలర్ వాహనాలకు ధరలు తగ్గించాలని విన్నపించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ మూర్తి, అధ్యక్షులు వి జాషువా, ఉపాధ్యక్షులు బి కామేశ్వర రావు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా ఇర్రోజు స్వప్న కుమారి నియామకం

**పాడేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గాన్ని శుక్రవారం బీజేపీ అధిష్టానం ప్రకటన చేశారు. అల్లూరి జిల్లా నుండి ఎస్టీ మహిళకు చోటు రాష్ట్ర బీజేపీ కార్యవర్గంలో అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామానికి చెందిన ప్రస్తుతం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యిన స్వప్న కుమారి కి రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కింది. గత 2019 ఎన్నికల ముందు ఆమె బీజేపీలో చేరారు. గత జిల్లా కమిటీలో జిల్లా కార్యదర్శి గా ఆమె పనిచేశారు,2024 ఎన్నికల సమయంలో చురుగ్గా పని చేశారు. ఆదివాసీ జెఏసిలో చురుగ్గా పనిచేశారు. 2024 టీడీపీ అభ్యర్థి శిరీష గెలుపుకు కృషి చేసా రు. స్వప్న కుమారి,ఆమె భర్త టీచర్గా ఉన్నారు. ఆమె సామాజిక వర్గం ఎస్టీ వాల్మీకి, భర్త ఎస్టీ కమ్మర సామాజిక వర్గానికి చెందిన వారు, తనను ఎంపికచేసిన నేతలకు ఆమెధన్యవాదాలుతెలిపారు,




# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలి

- వినతుల పరిష్కారం వేగవంతం చేయాలి
- పిజిఆర్ఎస్ కు 119 అర్జీలు
: జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ

**పాడేరు, ఆగష్టు 22, ప్రభాతవార్త**

వినతుల పరిష్కారానికి వేగవంతం చేయాలి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. పాడేరు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన తాగునీటి, రహదారులు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, అటవీ హక్కు పత్రాలు, రోడ్డు విస్తర్ణలో దుకాణాలు నష్టపోయి దుకాణాలకు ప్రత్యామ్నాయంగా భూములు కేటాయింపుపై ఫిర్యాదులు అర్జీదారుల నుండి 119 వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధితశాఖ అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అర్జిదారులు మీ కోసం కాల్ సెం టర్ 1100 సేవలను వినియోగించుకోవాలని, తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చన్నారు. అర్జీదారులు వారి అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్‌ను సంప్రదించవచ్చన్నారు. స్వీకరించిన ఫిర్యాదులు: చింతపల్లి మండలం బెన్నవరం గ్రామ పంచాయితీ నక్కమెట్ట గ్రామం చెందిన వంతల త్రినాద్, పోతురాజు గుమ్మాలు గ్రామానికి చెందిన మర్రి సాంబ శివరావు గ్రామంలో మినీ గోకులాల షేడ్స్ నిర్మించడం జరిగిందని వాటికీ సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లింపులు జరగలేదని, సంబంధిత బిల్లుల సొమ్ము ఇప్పించమని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.. హుకుంపేట మండలం మర్రిపుట్టు గ్రామానికి చెందిన సిహెచ్ కాంతమ్మ తను గిరిజన కులానికి చెందిన వికలాంగుల రాలునని తనకి వికలాంగుల పెన్షన్ ఇప్పించవలసినదిగా కోరుతూ వినతి పత్రం సమర్పించారు.. హుకుంపేట మండలం కొంతిలి గ్రామానికి చెందిన ఎ సత్యవతి తనకి కొంతిలి గ్రామంలో 80 సెంట్ల భూమి ఉన్నదని, ఆ భూమి కొందరు అన్యాయం ఆక్రమించు కున్నారని తనకు న్యాయం చేయవలసినదిగా కోరుతూ వినతి పత్రం సమర్పించారు.. హుకుంపేట మండలం బి. బొడ్డ పుట్టు పంచాయతీ, దబ్బ గురువు గ్రామానికి చెందిన గిరిజన కులానికి చెందిన వి. రాజులమ్మ తన భర్త 2021 వ సంవత్సరం మరణించారాని పెన్షన్ కోసం అప్పటి నుండి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తనకి నేటికీ పెన్షన్ మంజూరు కాలేదని తనకి పెన్షన్ మంజూరు కోరుతూ వినతి పత్రం సమర్పించారు.. డుంబ్రి గూడ మండలం కొల్లాపుట్టు గ్రామ పంచాయితీ పరిధి లో డెక్కపారు గ్రామములో సుమారు 25 కుటుంబాలు నివాసిస్తున్నారని, గ్రామానికి రోడ్డు సౌకర్యము లేనందున చాలా ఇబ్బందులు పడుత్తున్నారని, బొడ్ల మామిడి జంక్షన్ నుండి డెక్కపారు గ్రామం వరకు సుమారు 1కి.మీ దూరం ఉంటుందని, డెక్కపారు గ్రామం వరకు తారురోడ్డు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు..జి. మాడుగుల మండలం కొత్తపల్లి గ్రామనివాసి వంతల మచ్చమ్మ హౌసింగ్ లిస్ట్‌లో తనపేరు ఉందని, సిస్టమ్‌లో ప్రపోజుడ్ సైట్ అని చూపిస్తుందని హౌసింగ్ అధికారులు అంటున్నారు. లింటల్ లెవెల్ వరకు నిర్మాణం చేయడం జరిగింది, బిల్లు పెట్టడానికి అవడం లేదని విన్నవించుకుంటూ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్డిసి, ఎంవిఎస్ లోకేశ్వరరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. విద్యాసాగర్, జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నందా, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ అధికారి డా.వి.ఏ.స్వామి నాయుడు వివిధ శాఖల అధికారులు, తాహాసిల్దార్లు తదితరులు ఉన్నారు.



## పి.హెచ్.సిలో మందులు కొరత..

- భారీగా వస్తున్న రోగులు.. కనీస వ్యాధి నిర్ధారణ కిట్లు లేవు..

**రాజవొమ్మంగి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

జడ్డంగి పి.హెచ్.సిలో మందుల కొరతతో కొనసాగుతుంది. వ్యాధుల నిర్ధారణకు కిట్లు లేని పరిస్థితి ఏర్పడింది. పి. హెచ్. సి పరిధిలో 17 వేల జనాభా కాకుండా అడ్డతీగల, రాజవొమ్మంగి, లాగరాయి పి.హెచ్.సి ల పరిధిలో గల గ్రామాలు నుండి రోగులు వైద్య సేవలు పొందటానికి వస్తున్నారు. జాతీయ రహదారి ప్రక్కనే ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినా ప్రమాద బాధితులు ఇక్కడికే వస్తున్నారు. ప్రతీ రోజు రోజులు 140 మందికి పైగా వైద్య సేవలకు వస్తుంటారు. ప్రతీ వంద మంది రోగుల్లో 10 మందికి టైఫాయిడ్ కేసులు వస్తుంటాయని సమాచారం. టైఫాయిడ్ వ్యాధి నిర్ధారణ కు కిట్లు లేవు. టగ్గోమ్ ఇంజక్షన్ లు లేవు. కఫాలు, లవణాల పరీక్షలకు కూడా కిట్లు లేవని తెలిసింది. ఈ విషయంపై పి. హెచ్. సి వైద్యాధికారిణి డా. పావనిని ప్రభాతవార్త వివరణ కోరగా సమస్యలను అధికారులకు తెలిపామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస సౌకర్యాలపై జిల్లా అధికారులు తనిఖీలు లేవని ఆరోపణలు విన్పిస్తున్నాయి. జిల్లా కేంద్రానికి 130 కి. మీ దూరంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి.



## ఖరీఫ్ వచ్చినా.. పూర్తికాని పంట కాలువ వంతెన నిర్మాణం..!

- సాగునీటికి నోచుకోక 500 ఎకరాల ఆయకట్టు రైతుల ఆందోళన

**కొయ్యూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త**

ఖరీఫ్ వచ్చినా పంట కాలువ వంతెన నిర్మాణం పూర్తికాక పోవడంతో సుమారు 500 ఎకరాల ఆయకట్టు ప్రాంత రైతులు సాగునీటికి నోచుకోక లబోదిబోమంటున్న వైనమిది. మండలంలోని మర్రివాడ పంచాయతీ దొడ్డవరం, తాళ్లపాలెం, మర్రివాడ తదితర గ్రామాల రైతులకు చెందిన సుమారు 500 ఎకరాల ఆయకట్టు ప్రాంతానికి సాగునీటిని అందించే పంట కాలువ వంతెన పూర్తిగా శిథిలమవడంతో గత ఏడాది రైతులంతా శ్రమదానంతో తాత్కాలికంగా పంట కాలువ వంతెన నిర్మించుకున్న విషయం తెలిసిందే. దీనికి స్పందించిన అధికారులు పంట కాలువ వంతెన నిర్మాణానికి రూ. లక్షల నిధులు మంజూరు చేసారు. అయితే దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వని చందంగా గుత్తేదారు పనులను పూర్తి చేయకపోవడంతో ఈ ఖరీఫ్ కు కూడా సాగునీటికి నోచుకోక రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.



## ఏమిటీ పెన్షన్ తికమక.. అర్థం కాని మకతిక..!

- వికలాంగ పెన్షన్లు నిలిపివేతపై ఎంపీపీ బడుగు రమేష్ ఆగ్రహం

**కొయ్యూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త**

సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోనికి వచ్చిన కూటమి ప్రభుత్వం, వికలాంగుల పెన్షన్లు నిలిపివేసి వారిని అయోమయానికి గురిచేస్తూ బంపర్ ఆఫర్ ఇచ్చినట్టయిందని ఎంపీపీ బడుగు రమేష్ బాబు ఎద్దేవా చేశారు. తొలగించిన పెన్షన్లను మానవతా దృక్పథంతో తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు. శుక్రవారం ఆయన మండలం లోని రాజేంద్రపాలెం గ్రామం లోని వికలాంగురాలు జరీనా బేగం ఇంటికి వెళ్లి, మంచానికే పరిమితమైన ఆమె పరిస్థితిని చూసి చలించిపోయారు. శత శాతం అర్హురాలైన షీని జరీనా బేగం పెన్షన్ నిలిపివేయడం బాధాకరమన్నారు. వికలాంగుల పెన్షన్లను యధావిధిగా కొనసాగించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఏదైనా నిబంధన విధించే ముందు పెన్షన్లను యధావిధిగా కొనసాగిస్తూ, ఆ నిబంధన లబ్ధిదారులకు అందరికీ చేరేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందన్నారు. ఇటీవల మరణించిన వారి పెన్షన్లనే వారి భార్య లేక భర్త లకు అందిస్తున్న ప్రభుత్వం, గత ఐదారు సంవత్సరాలుగా మరణించిన వారి పెన్షన్లను అలా ఎందుకు కేటాయించడం లేదని ఆయన ప్రశ్నించారు.



## అసెస్మెంట్ బుక్స్ మూలంగా ఉపాధ్యాయులకు అదనపు ఒత్తిడి: ఎపీటీఎఫ్

**పాడేరు,ఆగస్టు22, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ( ఎ పీ టీ ఎఫ్ 257) జిల్లా శాఖ ఆధ్వర్యంలో విద్యాశాఖ పాఠశాలలలో అసెస్మెంట్ బుక్స్ మూలంగా ఉపాధ్యాయులకు అదనపు ఒత్తిడి తప్ప ఎటువంటి ఉపయోగం లేదు. ఇప్పటికే మాన్యువల్‌గా పేపర్ లో దిద్దడం జరుగుతుంది అలానే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డు రూపంలో మార్కుల నమోదు చేస్తున్నారు అలానే ఆన్లైన్ లో కూడా నమోదు చేస్తున్నామన్నారు.. ముఖ్యంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులే ఉన్నారు. దీని మూలంగా ఉపాధ్యాయులకు అదనపు భారం అవుతుంది కావున ఈ అసెస్మెంట్ పుస్తకాల భారాన్ని నుండి విముక్తి కలిగించాలని డిఇఓ ద్వారా విద్యాశాఖ కమిషనర్‌కి తెలియ జేయాలని డిఇఓ పీ.బ్రహ్మజీ రావుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావుల జగన్ మోహన రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎ. శ్యాంసుందర్,ఎస్. శాంతకుమారి,జే.కృష్ణారావు, ఎల్.వి . దొర, భైరవమూర్తి, వి. స్వప్న, ఎస్. గిరి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు చట్టాలపై అవగాహన అవసరం

- కేజీబీవీ విద్యార్థునులతో డిఎస్పి వేణుగోపాల్

**కొయ్యూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త**

సమాజంలో మంచి చెడులపై బాలికలకు అవగాహన ఎంతో అవసరమని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం మండలంలోని కేజీబీవీలో విద్యార్థునులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్, శక్తి యాప్, బాల్యవివాహాలపై వచ్చే అనర్థాలు గూర్చి వివరించారు. అలాగే ఉమెన్ సేఫ్టీ విషయాలపై వారికి వివరించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారి పిల్లలకు సమాజంలోని మంచి చెడుల పై అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరమణ, కొయ్యూరు ఎస్సై కిషోర్ వర్మ, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ పరిమళ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అతిమారుమూల జాజులబందకు ఐసిడిఎస్ టీం

**కొయ్యూరు ఆగస్టు 22 ప్రభాతవార్త**

మండలంలోని మూలపేట పంచాయతీ, అతిమారుమూల జాజులబంద గ్రామాన్ని శుక్రవారం ఐసిడిఎస్ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా బాల బాలికల తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలతో మాట్లాడి అంగన్వాడి కేంద్రం ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యతను వారికి వివరించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు విజయలక్ష్మి, సత్యవతి, కనక మహాలక్ష్మి, బిపిసి సోమశేఖర్ పాల్గొన్నారు.

## వైసిపి సీనియర్ నేత శెట్టి అప్పాలును పరామర్శించిన పాత్రికేయులు

**అరకులోయ, ఆగస్టు 22, ప్రభాతవార్త**

వైసిపి ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు ను శుక్రవారం అరకులోయ మండల పాత్రికేయులు పరామర్శించారు. వైసిపి అరకులోయ మండల సీనియర్ నాయకుడు, ఎస్టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో మండలానికి చెందిన పాత్రికేయులు బెంజిపూర్ గ్రామంలో నివాసం ఉంటున్న శెట్టి అప్పాలు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ మండల మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఓలేసి సంజీవరావు, దూరియా ప్రశాంత్ కుమార్, కాపుగంటి హరిబాబు, పైడిరాజు, రహీం, వెంకీ, సింహాద్రి, సన్యాసి, మాజీ ఎంపీపీ కార్తికో అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు..

**రాజవొమ్మంగి, ఆగస్టు 22, ప్రభాతవార్త**





యూరియా కొరతతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విస్తారంగా వర్షాలు కురిసాయి. వరి నాట్లు కు ముందు దమ్ము లో వేసుకోవడానికి అవసరమైన యూరియా కోసం రైతులు అన్ని ఎరువులు దుకాణాల్లో తిరిగారు. ఈవిషయంపై మండల వ్యవసాయాధికారి చక్రధర్ ను ప్రభాత వార్త వివరణ కోరగా వరి సాగులో దమ్ము, దుబ్బు, అంకుర దశల్లో యూరియా అవసరమని అన్నారు. ఖరీఫ్ లో ఎకరానికి 60 కిలోలు, రబీ సాగులో 120 కిలోలు మూడు దశల్లో వేయాలని ఏ. ఓ వెల్లడించారు. వరి సాగు మండలంలో 6,300 ఎకరాల్లో జరుగుతుందన్నారు. ఇప్పటికి 2,350 ఎకరాల్లో నాట్లు జరిగాయన్నారు. 6,300 ఎకరాలకు వ్యవసాయశాఖ లెక్కలు ప్రకారం 378 టన్నులు యూరియా అవసరంగా తెలుస్తోంది. రైతులు దీనికంటే ఎక్కువగా యూరియా వేసే అవకాశం ఉంది. రాజవొమ్మంగి సొసైటీ, గ్రోమోర్, డీలర్ల ద్వారా 100 టన్నులు యూరియా అమ్మకాలు జరిగాయన్నారు. యూరియా అవసరం పై రాజవొమ్మంగి, జడ్డంగి, కొమరాపురం రైతు సేవా కేంద్రాలకు 60 టన్నులు అవసరంగా ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాడేరు మార్క్‌ఫెడ్ నుండి యూరియా రావాల్సి ఉందన్నారు. 200 ఎకరాల్లో పత్తిసాగు జరిగిందన్నారు. యూరియా కొరతను పరిష్కరించాల్సి ఉంది.

## గణపతి ఉత్సవాలకు నిబంధనలు పాటించాలి: ఎస్.ఐ చిన్నబాబు

**రాజవొమ్మంగి, ఆగస్టు 22, ప్రభాతవార్త**



గణపతి ఉత్సవాలకు ఖచ్చితంగా అనుమతులను పొంది, నిబంధనలను పాటించాలని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు ఉత్సవకమిటీ లకు తెలియజేస్తున్నారు. ఉత్సవ కమిటీలు ముందుగా ఆన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలన్నారు. అనుమతి లేకుండా ఎక్కడా గణపతి విగ్రహాలు ప్రతిష్టించరాదన్నారు. విగ్రహాల ఎత్తు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మించకూడదన్నారు. మండపాలు రోడ్డు రవాణాకు అడ్డంకిగా లేకుండా ఏర్పాటు చేయాలన్నారు. అగ్నిమాపక సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్ సదుపాయాలు సురక్షితంగా ఉండాలని సూచించారు. ఊరేగింపులు శాంతియుతంగా, సమయానికి ముందే రాత్రి కాకుండా ముగియాలన్నారు. డీజే సౌండ్స్, అధిక శబ్దం, మద్యం సేవించడం, ర్యాలీలో రౌడీష్ ప్రవర్తనకు పాల్పడరాదని తెలిపారు. విగ్రహాల నిమజ్జనం కోసం గుర్తించిన చెరువులు, కాలువలను మాత్రమే ఉపయోగించాలని, నిమజ్జన సమయంలో వాగులు ప్రవాహాలను పరిశీలించిచిన్నపిల్లలు నీటిలో దిగకుండా చూడాలన్నారు. విగ్రహాలు ఊరేగింపు ప్రాంతాలను ముందుగా తెలుపాలన్నారు. విభేదాలు, వివాదాలు రాకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో ఉండాలన్నారు. ఉత్సవాలు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా జరుపుకోవాలని, మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను జరుపుకోవాలని కోరుతున్నారు.

## మహిళా సంఘాల లావాదేవీలుపై ఆడిట్

**రాజవొమ్మంగి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి మండల మహిళా సమాఖ్య పరిధిలో గల 59 గ్రామ సమాఖ్యలు, ఒక ఎఫ్. పి.ఓలు ఏడాది పాటు చేసిన అన్ని రకాల కార్యక్ర మాలు, ఆర్థిక లావాదేవీలపై ఆడిట్ శుక్రవారం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల బాలమ్మ అధ్యక్షతన జరిగింది. 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 2025 మార్చి 31తేదీ వరకు జమా ఖర్చులు, అప్పులు, నిల్వలు, ఓచర్స్, రసీదులు, క్యాష్ బుక్, జనరల్ లెడ్జర్, లోన్ లెడ్జర్, మినిట్స్ బుక్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ వంటి అన్ని రికార్ధులన్నీ విజయనగరం నుండి వచ్చిన ఆడిటర్లు మోళీ, మణి సమగ్రంగా పరిశీలన చేశారు. శనివారం కూడా ఆడిట్ కొనసాగనుంది. ఈకార్యక్రమంలో పప్పుల బాలమ్మ, సీసీలు రామాంజనేయులు, లింగమ్మ, చిలకమ్మ, రామకృష్ణ, సిబ్బంది రాజశేఖర్, వి.ఓఏ లు పాల్గొన్నారు.



## నెల్లిమెట్లలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**రాజవొమ్మంగి, ఆగస్టు 22, ప్రభాతవార్త**

లబ్బర్తి పంచాయితీ నెల్లిమెట్ల గ్రామంలో శుక్రవారం దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, బిజెపి మండల అధ్యక్షులు తాము సూరిబాబు ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలను నిర్వహించడం జరిగింది. 30 మంది మహిళలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారు అందించిన చీరలు, వెండితో గల అమ్మవారి రూపులను తాము సూరిబాబు అందించారు. అనంతరం శాస్త్రోక్తంగా మహిళలతో పురోహితులు పూజలను చేయించారు. ఈ కార్యక్రమంలో తాము సూరిబాబు, బొరగా రామకృష్ణ, ఈకా వెంకటేష్, ఈకా శ్రీరామ్ కుమార్, మిరియాల బాబూ రావు, తాము రాము, సుర్ల రమణ, తాము మనోహర్ బాబు, 30 మంది మహిళలు పాల్గొన్నారు.



## పదవ తరగతి ఉత్తీర్ణత శాతం సున్నాపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం

- డుంబ్రిగుడ కేజీబీవీ లో సందర్శించిన అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం
- విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**డుంబ్రిగుడరూరల్, ఆగస్టు 22, ప్రభాతవార్త**



డుంబ్రిగుడ లోని కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం సున్నా రావడంతో అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రం కేజీబీవీ పాఠశాలలో ఎమ్మెల్యే మత్స్య లింగం శుక్రవారం సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మెనుపై అడగక విద్యార్థులు తికమ అవ్వడంతో తిన్న మెనూ చెప్పేందుకు ఎందుకు ఆలోచిస్తున్నారని విద్యార్థులకు ఎమ్మెల్యే చెప్పారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టికను తనిఖీ చేసి, ఇంటర్ విద్యార్థినిలతో మాట్లాడిసమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ కూడా 10వ తరగతిలో ఉత్తీర్ణత శాతం సున్నా రావడంపై అసంతృప్తిగా ఉందని చెప్పారు. ఉన్నత స్థాయికి ఎదగాలన్న విద్యపై దృష్టి సారించాలని విద్యార్థులకు చెప్పారు. తల్లితండ్రుల ఆశయాలు, ఉపాధ్యాయులు చేసిన శ్రమకు తగ్గ ఫలితం రావాలంటే ప్రతి ఒక్కరు విద్యపై దృష్టి పెట్టి సతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు కష్టపడాలని చెప్పారు. విద్యార్థులపై తల్లితండ్రుల తర్వాత ఉపాధ్యాయులకె బాధ్యతఉంటుందని చెప్పారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో సన్నిహితంగా ఉండి ఎటువంటి సమస్యలు వచ్చిన, వ్యక్తిగత సమస్యలు ఉన్న ఉపాధ్యాయులకు చెప్పాలనిచెప్పారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందించడంతోపాటు అప్పుడప్పుడు విద్యార్థులకు ఏ ఏ సమస్యలు ఉన్నాయని దానిపై అడిగి తెలుసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉపాధ్యాయులకు ఉందని చెప్పారు. ప్రతి విద్యార్థి ఒక్క విద్యపై మాత్రమే దృష్టి పెట్టాలని, చెడు ఆలోచనలకు దృష్టి పెట్టి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా ఉండాలని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలు అన్నింటిలోనూ ఉత్సాహంగా ముందుండాలని చెప్పారు. ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి విద్య బోధించినప్పుడు దానికి ఫలితం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదవాలని చెప్పారు. తల్లితండ్రుల ఆశలతోపాటు ఉపాధ్యాయుల గౌరవాన్ని కూడా విద్యార్థులు కాపాడేందుకు ఉన్నత చదువులు చదవాలన్నారు. తల్లితండ్రుల ఆశలు ఆవిరి అవ్వకుండా, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్క విద్యార్థిని చదువుపై దృష్టి సారించి బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలనిచెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు పరశురాం, మండల వైస్ ఎంపీపీ ఆనందరావు, స్థానిక సర్పంచ్ వెంకట్రావు, గుంటసీమ సర్పంచ్ నాగేశ్వరరావు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు హరి, వైసిపి మండల నాయకులు విజయదశమి, శంకర్, కృష్ణ, భవిత తదితరులు పాల్గొన్నారు.

## రహదారులు బంద్ అయిన అన్ని గ్రామాలకు నిత్యవసరాలు పంపిణీ చేయాలి

- కూనవరం మండలం శబరి బెల్టు గ్రామాలకు విద్యుత్ ప్రత్యామ్నాయాన్ని చూపాలి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి. కిరణ్

**చింతూరు, ఆగస్టు 22 ప్రభాతవార్త**




గత ఐదు రోజుల నుండి చింతూరు డివిజన్ 4 మండలాల్లో వరదల వలన రహదారులు బంద్ అయి అనేక గ్రామాల ప్రజలు నిత్యవసరాలు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రహదారులు బంద్ అయినా అన్ని గ్రామాలకు నిత్యవసరాలు పంపిణీ చేయాలని మరియు చిన్న పాటి వరదలకె కూనవరం మండలంలోని శబరి బెల్టు గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నదని తక్షణమే దానికి ప్రత్యామ్నాయ పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి కిరణ్ డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పల్లపు వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు సీసం సురేష్ మండల నాయకులు పొడియం లక్ష్మణ్, కారం నాగేష్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రి అప్గ్రేడ్ పట్ల టీడిపి హర్షం

- ఆసుపత్రి సూపరింటెండెంట్ కోటిరెడ్డి
- స్వీట్లు పంచిన టీడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్

**చింతూరు, ఆగష్టు 22, ప్రభాతవార్త**



చింతూరు ఏ రియా ఆసుపత్రిని 100 పడక ల ఆసుపత్రిగా టీడిపి ప్రభుత్వం అప్ గ్రేడ్ చేయటం పట్ల టీడిపి మండల అధ్యక్షులు యండి జమాల్ ఖాన్, సీనియర్ నాయకులు ఏం డి జహంగీర్ హర్షం వ్యక్తం చేశారు. ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డికి స్వీట్ లను తినిపించి హర్షం వ్యక్తం చేశారు. చింతూరు ఏరియా ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రి గా అప్గ్రేడ్ చేయడంలో కీలకపాత్ర వహించిన రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి ఆమె భర్త మఠం భాస్కర్ సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరణం లక్ష్మణ్, మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్, అజీజ్, యాకుబ్ పాషా, ఎస్ కే జానీ తదితరులు.

## 25 నపాడేరు పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

**పాడేరు, ఆగష్టు 22, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో పాడేరు పాలిటెక్నిక్ కాలేజ్ నందు ఈ నెల 25వ తేదీ ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 4గం.ల వరకు 12 కంపెనీ లతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి డా.పీ. రోహిణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ జాబ్ మేళా అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్, కేర్ ఫర్ యు, మీ షో ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయన్నారు. ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఆపై చదువు పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు, ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలన్నారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు రూ. 10,000/ నుండి 20,000 వరకు జీతం ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా నైపుణ్యాభి వృద్ధి అధికారి డా.పి.రోహిణీ తెలిపారు. మరిన్ని వివరములకు లేదా పవన్ : 6302636174, నవీన్ : 7569923256 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చు ఆమె తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..
### టిడిపి దేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు
చీపురుపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను పరిష్కారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యణ్ తలుగుదేశం పార్టీ కార్యదర్శి కిమిడి మల్లికినాయుడు అన్నారు. శుక్రవారం చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. అనంతరం సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానిక కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామునాయుడు, మాజీ ఆర్ఎస్ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, గరివిడి మండలం నాయకులు పైన బలరాం, ఆరిపాక సురేష్, తదితరులు పాల్గొన్నారు

## ఐ డోంట్ కేర్ అధికారులు చెప్పినా మేం వినిపించుకోం ...!
సాలూరు ఆగస్ట 22 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఇదేవిధంగా వ్యాపారులు తీరు కొన సాగుతుందని విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే మున్సిపల్ శానిటేషన్ అధికారులు ఇచ్చినమ్మా వాయనం పుచ్చు కుంటునమ్మ వాయనం అన్నట్లుగా హెూటల్స్, దుకాణాలు, షాపులకు వెళ్లి వార్నింగ్ ఇచ్చి యజమానుల వద్ద నుండి చిన్న అమౌంట్ ఫైన్ వెయ్యడంతో వ్యాపారులు రెచ్చిపోతున్నారు. అసలు విషయం ఏమిటంటే ప్రభుత్వాలు ప్లాస్టిక్ భూతం వినియోగం ఆపండీ అంటు గోల పెడుతుంటే అధికారులు తూతూ మంత్రంగా దాడులు చేస్తూ పనికానిస్తున్నారు. ఏదేమైనప్పటికి శుక్రవారం ఉదయం శానిటర్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో దుకాణాలు షాపులపై తనిఖీలు నిర్వహించారు. అంతేకాకుండా పాలిథిన్ కవర్లు గుర్తించి దుకాణయజమాలకు హెచ్చరికలు జారిచేశారు. ఇదే విధంగా కొనసాగితే చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చి వదిలేసారు. మరలా ఇది రిపీట్ అయితే అధికారులు ఏం చేస్తారో అని పట్టణ ప్రజలు క్యూరీసిటీతో ఎదురుచూస్తున్నారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కలెక్టర్ అంబేద్కర్..
శృంగవరపుకోట,ఆగస్టు21,ప్రభాతవార్త



మండలంలోని ముషిడిపల్లి పంచాయతీ చినఖండేపల్లి సమీపంలో ఉన్న శ్రీ సత్యసాయి దివ్యామృతం ట్రస్టుకు వెళ్ళే రోడ్డు నిర్మాణానికి సంభందించి కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ తో పాటు ట్రస్టు నిర్వాహకులు కుమార్ సాయి బాబా శంఖుస్థాపన చేశారు. ఆర్డీవో డి.కీర్తి, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ,తహశీల్దార్ శ్రీనువాసరావు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్,మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, పిఏసీఎస్ చైర్మన్ మేడపురెడ్డి శ్రీను,సాయి ట్రస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కవి సామ్రాట్ సదస్సుకి నవలా రచయిత్రి హరిప్రియకు ఆహ్వానం
గరివిడి ఆగస్టు,22 ప్రభాతవార్త

వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ(నంబూరు), విశ్వనాథ సాహిత్య అకాడమీ (గుంటూరు) సంయుక్త నిర్వహణలో సెప్టెంబర్ 7న త్యాగరాజ సాంస్కృతిక సంఘం గుంటూరులో నిర్వహించే విశ్వనాథ పదంలో యువత కవి సామ్రాట్ నవలా సాహిత్య సదస్సుకి గరివిడి కి చెందిన నవలా రచయిత్రి పంతుల వి.ఎన్.ఎస్. హరిప్రియకు ఆహ్వానం లభించింది. హరిప్రియ "నీల పెండ్లి "అనే సాంఘిక నవల రచించారు. హరిప్రియ ఒక సాఫ్ట్ వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తూ నవలలు, కథలు రాయడం,వీణలో ప్రావీణ్యత సాధించడం అభినందనీయం. హరిప్రియ తండ్రి పివిఎస్ఎస్ ఆర్ మూర్తి ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తూ ఇటీవల రిటైర్ అయ్యారు.



## ఎంటిఎస్ టీచర్ల జీతాల సమస్య పరిష్కరించండి సార్ ...!
సాలూరు ఆగస్ట 22 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లాలో మినిమం టైం స్కేల్ ప్రాతిపదికన పనిచేస్తున్న 1998 ఇంకా 2008 ఉపాధ్యాయులకు జూన్, జూలై నెలలకు సంబంధించిన జీతాలు నేటికీ అందకకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా ఎంటిఎస్ టీచర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లి రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతు రెగ్యులర్ టీచర్లకు సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ సకాలంలో జీతాలు అందడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. కేవలం 32వేల 670 రూపాయల వేతనంతో బ్రతుకు ఈడుస్తున్న తమను ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూడడం సరికాదని జిల్లాలో క్లస్టర్ టీచర్లుగా సర్దుబాటు చేసి, క్లస్టర్ స్కూల్ హెచ్ఎంల పరిధిలోనికి తీసుకువచ్చిన నాటినుండి పలు సాంకేతిక కారణాలు చూపు తున్నారే తప్ప జీతాలు పడేలా చేయడం లేదని ఆక్షేపించారు. మా కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని త్వరితగతన జీతాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## పశువుల్లో పునరుత్పత్తిపై రైతులు దృష్టి సారించాలి .. పశు వైద్యాధికారిణి గాయత్రి
వేపాడ, ఆగస్టు22, ప్రభాతవార్త



పశువుల్లో పునరుత్పత్తిపై రైతులు దృష్టి సారించినప్పుడే పాడి పరిశ్రమ లాభదాయకంగా ఉంటుందని మండల పశువైద్యాధికారిణి డా.కోరాడ గాయత్రి సూచించారు. శుక్రవారం భర్తవానిపాలెం పాలకేంద్రం ఆవరణలో ఉచిత పశు ఆరోగ్య ,గర్భకోసవ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించి 35 పశువులకు చికిత్సలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పశువుల్లో వచ్చే పునరుత్పత్తి సమస్యల వల్ల అధిక శాతం పశువుల నుండి ఏడాదికి ఒక దూడ పొందలేక రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని వివరించారు. వేపాడ పశువైద్య సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు, స్థానిక గోపాలమిత్ర, పాల్గొన్నారు.



## బయట నిల్వ నీటి వలన వ్యాధులు ప్రబలే అవకాశం
పార్వతీపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఏడీస్ దోమల వల్ల పట్టణ ప్రాంతాలలో డెంగ్యూ జ్వరాలు ప్రబలు తాయని, నీరు ఇంటి పరిసర ప్రాంతాలలో నిల్వ లేకుండా చూసుకోవా లని జిల్లా మలేరియా అధికారి వై.మణి అన్నారు.తమ పరిధిలో ప్రస్తుత మలేరియా డెంగ్యూ వ్యాధుల తీవ్రతను వైద్యాధికారి డా.చాంద్‌ని అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం పట్టణ ప్రాంతాలలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయా వీధులలో దొరికిన లార్వాలను ప్రజలకు చూపించి వాటివల్ల కలిగే అనర్ధాలను ప్రజలకు తెలియ జేసారు. సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, ఏఎన్ఎమ్‌లు శ్యామల,లీల సుజాత, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..
### ప్రజా దర్బార్‌లో విప్ తోయక జగదీశ్వరి
కురుపాం, ఆగస్ట22 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు ఇచ్చారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.



## వినాయక మండపాల ఏర్పాటుకు అనుమతులు ఉండాలి-సీఐ
శృంగవరపుకోట,ఆగస్టు22,ప్రభాతవార్త

రానున్న వినాయక నవరాత్రులలో భాగంగా వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు ఉండాలని సీఐ విఎన్.మూర్తి తెలిపారు. మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము చెల్లించవసరం లేదని ఆన్ లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. మండపాలు ఏర్పాటు చేయబోయే ప్రదేశం,కమిటీ నిర్వాహకుల ఫోన్ నెంబర్లు విగ్రహం ఎత్తు,నిమజ్జనం తేదీ వంటి వివరాలను కమిటీ ముందుగా సమాచారం ఇవ్వాలని తెలిపారు. డీజేకు అనుమతులు లేవని ఎలాంటి అశ్లీలత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కమిటీ నిర్వాహకులపై ముందుగా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సీఐ మూర్తి తెలిపారు.

## పారసాం పాఠశాలకు మ్యూజికల్ డ్రమ్ వితరణ
నెల్లిమర్ల ఆగస్టు 22 ప్రభాతవార్త



మండలంలోని పారసాం ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలకు నూతనంగా బదిలీపై వచ్చిన ఆరుగురు ఉపాధ్యాయులు ప్రార్థన సమయం లోను, క్రీడా పోటీల ప్రారంభ వేడుకలలోను, మార్చి ఫస్ట్ సందర్భం లోనూ ఉపయోగించే మ్యూజికల్ డ్రమ్ము ను సొంత నిధులతో కొనుగోలు చేసి పాఠశాలకు వితరణగా అందజేశారు. సుమారు పదివేల రూపాయలు విలువైన ఈ డ్రమ్మును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధాంతం త్రినాధరావుకు ఆ ఉపాధ్యాయులు లక్ష్మీ, ఉమాదేవి, సాయి, రజని, మూర్తి, గణేష్ తదితరులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు త్రినాధరావు, పాఠశాల ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్ దమయంతి, తల్లిదండ్రులు ఉపాధ్యాయులను అభినందించారు.



## తోటపల్లి కాలువలో పడి ఒకరు మృతి
తెర్లాం ఆగష్టు 22, ప్రభాతవార్త

మండలం లోశుక్రవారం కవిరాయనివలస గ్రామానికి చెందిన జమ్మల శంకరరావు తండ్రి రాము,( 50) గ్రామ సమీపం లోని తోటపల్లి కాలువలోపడి మృతి చెందిన సంఘటన ఇది. అందుకు సంబందించి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన జమ్మల శంకర్ రావు బహిర్భూమికి కి కి వెళ్లి ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించాడు.సమాచారం తెలుసుకున్న ఎస్ ఐ సాగర్ బాబు, తహసీల్దార్ హేమంత్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కాలువలో నున్న శవాన్ని బయట కి తీయించి శవ పంచనామా జరిపి, పోస్ట్ మార్టం నిమిత్తం బాడంగి సి హెచ్ సి కి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు,

## ఆత్మ రక్షణకు "తైక్వాండో"శిక్షణ దోహదం: ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు
గజపతినగరం, ఆగస్టు 22, ప్రభాతవార్త



మహిళలు, బాలికల ఆత్మ రక్షణకు తైక్వాండో శిక్షణ ఎంతో దోహదపడుతుందని స్థానిక ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గత రెండు రోజులుగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో మండలంలో గల ఉన్నత పాఠశాలల విద్యార్థినీలకు స్థానిక ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో తైక్వాండో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తమ స్వీయ రక్షణ కోసం బాలికలు వీటిని శ్రద్ధగా నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా కోచ్ శ్రీనివాసరావు ప్రాథమిక నైపుణ్యాలను విద్యార్థినిలకు నేర్పించారు. ప్రధానోపాధ్యాయులు సి.హెచ్. రమేష్ కుమార్, కోచ్ శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎంఈఓ సూర్యనారాయణమూర్తికి ఘన సత్కారం
నెల్లిమర్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త

జిల్లా కేంద్రం విజయనగరంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా అవార్డును ప్రశంస పత్రాన్ని అందుకున్న ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తికి మండలంలోని మల్యాడ పంచాయతీ మధుర గ్రామం వెంకన్నపాలెం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘన సత్కారం జరిగింది. ఎంఈఓ మూర్తికి జిల్లాస్థాయి ఉత్తమ అధికారి రావడం ఆయనకు వ్యక్తిగతంగాను, నెల్లిమర్ల మండల విద్యా విభాగానికి కీర్తి ప్రతిష్టలు పెరిగినట్లు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిల సన్యాసిరావుతో పాటు సి ఆర్ పి ఈశ్వరరావు, అంగన్వాడి బోధకురాలు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

## విజయ ఆసుపత్రి అందరికీ కార్పొరేట్ వైద్య అందిస్తోంది
పార్వతీపురం, ఆగస్టు22, ప్రభాతవార్త



కార్పొరేట్ వైద్యమును విజయ ఆసుపత్రి సామాన్యుడికి అందిస్తోందని డిఎంఅండ్‌హెచ్‌వో భాస్కరరావు అన్నారు. శుక్రవారం విజయ మల్టీ సెష్పాల్టీ ఆసుపత్రి పాలకొండ వర్కింగ్ జర్నలిస్టులకు ఆరోగ్య శ్రీ కార్డులను డిఎంఅండ్‌హెచ్‌వో చేతుల మీదుగా అందించారు. ఆరోగ్య శ్రీ మేనేజర్ దూబ రాంబాబు, మేనేజర్ ధర్మా, విజయ ఆసుపత్రి సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సంజీవరావును పరామర్శించిన ఎంఎల్‌ఏ నాగ మాధవి
నెల్లిమర్ల,ఆగస్టు 22, ప్రభాతవార్త.



నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట గ్రామంలో సుదీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అవనాపు సంజీవరావును ఎంఎల్‌ఏ లోకం నాగ మాధవి, జనసేన పార్టీ నాయకుడు లోకం ప్రసాద్ పరామర్శ చేశారు. సంజీవరావు అనారోగ్య కారణాలను, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. సంజీవరావుకు వస్తున్న పింఛన్ మొత్తాన్ని 6000 నుంచి 15 వేల రూపాయిలకు పెంపుదల చేయాలని, సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయాలని ఎమ్మెల్యే నాగమాధవికి కుటుంబీకులు విజ్ఞప్తి చేశారు. ఎంఎల్‌ఏ వెంట జనసేన పార్టీ నాయకులు ఎం.ఎం.నాయుడు, మాత మురళి, అవునాపు మురళి, డొంక కృష్ణ, సుంకర ముత్యాల నాయుడు,జన ప్రసాదు, రవ్వనాని, అప్పికొండ రవికుమార్ పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ప్రజావేదిక
### 19వ విడత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం
గరుగుబిల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలంలో 19వ విడత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడినది. పార్వతీపురం మన్యం జిల్లా డో మా పీడీ రామచంద్ర రావు పాల్గొన్నారు. ఈ సామాజిక తనిఖీ ఏప్రిల్ ఒకటి 2024 నుండి మార్చి 31 2025 వరకు జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. 20 కోట్ల 7 లక్షల 46వేల 472 రూపాయలతో చేపట్టిన పనుల పనులపై మండలంలో 25 గ్రామపంచాయతీల ఉపాధి హామీ పనుల తనిఖీ జరిగినది. ఈ కార్యక్రమంలో పిడి రామచంద్రరావు మాట్లాడుతూ వల్లరి గొడవ గ్రామంలో జరిగిన ఉపాధి హామీ పనులు నిర్వహణలో కొలతలు సరిగా లేకపోవడం, లేకుండా అధర్వు జంగిల్ క్లియరెన్స్ రికార్డు చేయడం అలాగే పాస్వర్డ్ పై ఎంపీడీవో సంతకము లేకుండా పేమెంట్ చేయడం, పనులు జరిగినట్లు ఫోటోలు లేకపోవడం, అదనముగా 1,58,000 పేమెంట్ జరిగినట్లు తెలిపారు ఎస్ఆర్పిలు, డిఆర్పిలు, సంబంధిత అధికారులతో పాటు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## జవహర్ నవోదయు నలుగురు విద్యార్థులు ఎంపిక : తిరుమల సాయి హైస్కూల్ కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి
కురుపాం, ఆగస్ట22 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా జి ఏం వలస మండలం మేరంగి సెంటర్ సమీపంలో గల తిరుమల సాయి హై స్కూల్ నలుగురు విద్యార్థులు మూడవ జాబితాలో 8వ తరగతికి జవహర్ నవోదయ కు ఎంపికైనట్లు కరస్పాండెంట్ రౌతు సరళ కుమారి తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఏ జాహ్నవి, బి.స్వర్ణ, కే.రమ్యశ్రీ, బడే శ్రావణి . ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఇప్పటివరకు ఈ పాఠశాల నుండి 6, 8 తరగతులకు జవహర్ నవోదయ కు 16 మంది ఎంపికైనట్లు ఆమె చెప్పారు. తిరుమల సాయి హై స్కూల్ ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు తమ పాఠశాల నుండి 141 మంది విద్యార్థులు జవహర్ నవోదయ కు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. జవహర్ నవోదయ కు ఎంపికైన విద్యార్థులకు ఆ పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ రౌతు వెంకటరమణ,ప్రధానోపాధ్యాయులు సత్తి వాడ శంకరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

## అందని నీరు....ఆందోళనలో రైతులు.. తోటపల్లి కాలువ నీరు కొన్నిగ్రామాలకే ...
గరివిడి ఆగస్టు, 22 ప్రభాతవార్త



తోట పల్లి కాలువ ద్వారా నీరు అందితే తమ పంటపొలాలకు జల కళ వస్తుందని రైతులు తలచారు. నీటితో తమ పంటలు పండుతాయని ఆశించారు.తోట పల్లి కాలువ ద్వారా జల ప్రవాహాన్ని చూసి ఆనంద పరవశులవ్వాలని భావించిన రైతాంగానికి నీరు అందని స్థితిలో కొట్టిమిట్టాడే పరిస్థితి ఉత్పన్నమైంది. మండలం లోని దుమ్మెద, దేవాడ గ్రామాలకు కాలువ ద్వారా నీటి చుక్కలే వచ్చాయి తప్ప అవసరమైన మేరకు నీరు అందలేదు. పాలకులు, అధికారులు కి మొర పెట్టుకున్నా వారు స్పందించక పోవడం దారుణమని దుమ్మెద, దేవాడ గ్రామ రైతాంగం మొర్రో అంటోంది. తీవ్ర వేదనకు లోనవుతున్న రైతులు కన్నీళ్లు తుడిచే క్రమంలో పాలకులు, అధికారులు ఆయా గ్రామాలకు తోటపల్లి కాలువ నీరుతక్షణమే అందివ్వాల్సిన అవసరం,అవశ్యం ఎంతైనా ఉంది.ఆ దిశగా అధికారులు చర్యలు చేపడతారని రైతన్నలు నిరీక్షిస్తున్నారు.

## ఎస్‌కోట నియోజకవర్గం ఈ సారి అయినా విశాఖపట్నం జిల్లాలో కలిసేనా
లక్కవరపుకోట, ఆగస్టు, 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన, మార్పు చేర్పులపై 3 బృందాలుగా విభజించి మంత్రుల పర్యటన షెడ్యూల్ ఖరారు చేసింది - ఈ నెల 29, 30 శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూ.గో.జిల్లాల్లో మంత్రులు అనగాని, బీసీ జనార్ధన్ రెడ్డి, హోమ్ మినిస్టర్ అనితల పర్యటన అలాగే వచ్చే నెల 2న అల్లూరి జిల్లాలో మంత్రుల బృందం పర్యటన - ఈ నెల 29న వేరే బృందం పర్యటన - కృష్ణా జిల్లాల్లో మంత్రులు నాదెండ్ల, నారాయణ పర్యటన - ఈ నెల 30న చిత్తూరు, కడప జిల్లాల్లో మంత్రుల పర్యటన - ఈ నెల 30న ప్రకాశం, నెల్లూరులో మంత్రులు నిమ్మల, సత్యకుమార్ పర్యటన - వచ్చే నెల 2న గుంటూరు జిల్లాలో మంత్రుల పర్యటన ఇలా నిర్వహించడం జరుగుతుంది ఈ సారి అయినా విశాఖపట్నం జిల్లాలో ఎస్ కోట నియోజకవర్గంను కలపాలి అనే ఇక్కడి ప్రజల వాంఛ నేరవేరు తుందోలేదో చూడాలి.టీడీపీ ప్రభుత్వం గెలిస్తే ఎస్ కోట నియోజకవర్గం ను విశాఖపట్నంలో కలిపేలా తన కృషి చేస్తాను అని ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రజలకు హామీ ఇచ్చారు ఎంపీ శ్రీ భరత్ కూడా ఈ హామీ ని నిలబెట్టుకుంటానని పలు సమావేశాలలో ప్రజలకు హామీ ఇచ్చారు ఇప్పుడు మళ్ళీ జిల్లా ల పునర్విభజ పై పునః పరిశీలన చేయడం ద్వారా ఈ సారి అయినా విశాఖపట్నం కీ అతి దగ్గర లో వున్నా ఎస్ కోటను విశాఖపట్నం జిల్లా లో కలుపుతారనే ఆశ ప్రజల్లో మొదలయ్యింది చూడాలి మంత్రుల కమిటీ ఏ రిపోర్ట్ ఇస్తుందో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో.



## శాస్త్రోక్తంగా అమ్మవారి పూజలు
మక్కువ ఆగస్టు 22 ప్రభాతవార్త

మార్కొండ పుట్టి పంచాయతీ పెదగాసిల గ్రామ దేవత ఏడూ ల్ల పోలమాంబ ఆలయం వద్ద ఆఖరి శ్రావణ శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు గాడేపల్లి శర్మ నిర్వహించారు. నాలుగు గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కోటబొమ్మాళి పట్టణ అధ్యక్షుడుగా గోవింద్
కోటబొమ్మాళి-ప్రభాతవార్త

రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు కోటబొమ్మాళి మండల కేంద్రానికి చెందిన కోరాడ గోవింద్‌ను పట్టణ అధ్యక్షుడుగా శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో పార్టీ నాయకుడు ఎన్నుకున్నారు. రాష్ట్ర టిడిపి కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, పార్టీ నాయకులు పూజారి శైలజ, కర్రి అప్పారావు, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, గోవింద్‌కు అభినందనలు తెలిపారు.



## మట్టి గణపతిని పూజిద్దాం.. ప్రకృతిని రక్షిద్దాం
కవిటి, ఆగస్టు 22 ప్రభాతవార్త

మట్టి గణపతిని పూజిద్దాం.. ప్రకృతిని రక్షిద్దాం అంటు మండలం కవిటి గ్రామంలో గల శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు శుక్రవారం ఉదయం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మట్టి గణపతిని వినియోగించడం వల్ల పర్యావరణానికి హాని ఉండదని, అయితే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటిని కలుషితం చేయడంతోపాటు జలచరాల ప్రాణనష్టం కలిగిస్తాయని వివరించారు. ప్రకృతి కాపాడాలంటే మట్టి వినాయకులను మాత్రమే ఉపయోగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఏవో రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

శ్రీకాకుళం వార్త



## లోవోల్టేజ్ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం : డి.ఈ త్రినాథ్
మెరకముడిదాం, ఆగస్టు 22, ప్రభాతవార్త



మండలంలో ఇపిడిసిఎల్ గర్భాం సెక్షన్ ఆఫీసులో డి.ఇ.పి. త్రినాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాప్రతినిధు లతో సమావే శాన్ని నిర్వహించారు. తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు మాట్లాడుతూ గర్భం సెక్షన్ ఆఫీస్ పరిధిలో ఉన్న గ్రామాల్లో సమస్యలను వివరించారు. దీనికి డిఇ పి.త్రినాథ్ స్పందిస్తూ వినియోగదారులతో డిపార్ట్మెంట్ వారు వినయంగా సమాధానం చెప్పాలని గ్రామాల్లో లో వోల్టేజ్ సమస్యను రాకుండా చేస్తామని రైతులకు వ్యవ సాయ విద్యుత్ కలెక్షన్ల త్వరగా ఇస్తామని హామీ ఇచ్చారు. బైరిపురం ఏఎంసీ చైర్మన్ తాడ్డి చంద్రశేఖర్, వైఎ స్సార్ సీపీ మండల నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, ఏడీఈ, ఏ.ఈ, గర్భం సెక్షన్ ఆఫీస్ స్టాఫ్, పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా శత సహస్రనామ కుంకుమార్చన
నెల్లిమర్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త



రామతీర్థం, శ్రీరామస్వామి వారి దేవాలయంలో ఉపాలయం శ్రీమహాలక్ష్మి అమ్మ వారికి శ్రావణ మాస ఐదో శుక్రవారంని పురస్కరించుకొని అర్చకులు శతసహస్ర నామ కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 30 మంది శ్రీ వైష్ణవ రుత్విక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ అమ్మవారి సన్నిధిని వివిధ పుష్పాలతో అందంగా అలంకరించారు. దేవస్థానం కార్యనిర్వహణధికారి వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు, ఖండవిల్లి కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పానంగపల్లి ప్రసాద్. రాంగోపాల్ ఈ కార్యక్రమాన్ని శాస్త్రవ్యాప్తంగా నిర్వహించారు. విజయనగరంకి చెందిన భక్తులు గొడవర్తి సూర్యనారాయణ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి : బొబ్బిలి సిఐ నారాయణరావు
తెర్లాం ఆగష్టు 22, ప్రభాతవార్త



వినాయక చవితిని జరుపుకునే వారు మండపాలు ఏర్పాటు చేయడానికి పోలీస్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని బొబ్బిలి సి ఐ నారాయణ రావుశుక్రవారం తెలిపారు .నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి పర్మిషన్లు లేకుండా మండపాలు ఏర్పాటు చేయకూడదని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు విగ్రహాన్ని మండపాలలో ఎన్ని రోజులు ఉంచుతారు నిమజ్జన సమయాలు స్థానిక పోలీస్ స్టేషన్లో తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. మండపాల వద్ద అశ్లీల డాన్సులు, డీజే లు నిషిద్ధమని తెలిపారు.వీలైనంత వరకు చీకటి పడకుండా నిమజ్జనం పూర్తి చేయాలన్నారు.వదంతులను, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దన్నారు.

## త్రాగునీటి కోసం మండల కేంద్ర మహిళల నిరసన
మక్కువ ఆగస్టు 22 ప్రభాతవార్త:



మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి మండల కేంద్రం లో గల కూరాకుల వీధి, నాయి బ్రాహ్మణ వీధి జాలారి వీధులకు చెందిన మహిళలు నీళ్ల బిందెలతో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా నీళ్లు కొళాయిలు సరిగా రాక నరకయాతన అనుభవిస్తున్నామని అన్నారు. కుళాయి విడిచిపట్టినప్పటికీ ఇవ్వాల్సిన సమయం కన్నా తక్కువగా ఇవ్వటంతో ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. ప్రభుత్వం వీధిలో ఇంటి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామని చెప్పినప్పటికీ వీధి కొళాయి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. నీటి సమస్యను గురించి ఆర్డబ్ల్యూఎస్ డీఈ పిఎంకె రెడ్డి వద్ద తమ సమస్యలను మహిళలు విన్నవించుకున్నారు. సమస్యలు విన్నడిగి మూడు నాలుగు రోజులలో సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని మహిళలకు ఆయన హామీ ఇచ్చారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,
ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ శ్రీ రామ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి: శ్రీ గొలివే మాధవరావు, డి.నెం.5-1-54, కృష్ణా హాలు దగ్గర, నర్సీపురం, చినబాదం, కాశీబుగ్గ, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా-532222. శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి: శ్రీ గొలివే మాధవరావు, డి.నెం.5-1-54, కృష్ణా హాలు దగ్గర, నర్సీపురం, చినబాదం, కాశీబుగ్గ, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా-532222. హామీదారు(లు): 1) శ్రీ గొలివే మాధవరావు, తండ్రి: లేటు చిన్నయ్య, డి.నెం.5-1-54, కృష్ణా హాలు దగ్గర, నర్సీపురం, చినబాదం, కాశీబుగ్గ, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా-532222. 2) శ్రీమతి పాండా సుశీల, భర్త: శ్రీ నిత్యానంద్ పాండా, డి. నెం.15-1-411/1, శివాజీ నగర్, మదర్ థెరిస్సా స్కూల్ దగ్గర, పురుషోత్తపురం, పలాస, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా - 532221.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 05-12-2020న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 30-11-2020 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.32,96,977.78 పై (అక్షరాల ముప్పై రెండు లక్షల తొంభై ఆరు వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) + తేది.01.12.2020 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.21.10.2021న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 24-10-2021న (ఈనాడు : శ్రీకాకుళం జిల్లా ఎడిషన్(తెలుగు) మరియు ది హిందూ : విశాఖపట్నం అప్కంట్ స్టేషన్ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.05-12-2020 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1: డాక్యుమెంట్ నెం.2359/05, తేది.17.06.2005 ప్రకారం శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి : శ్రీ గొలివే మాధవరావు గారు తనఖా పెట్టిన ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, కృష్ణా హాలు దగ్గర, తర్లకోట మధుర నర్సీపురం గ్రామం, వార్డు నెం.6, సమీప డోర్ నెం.1-54బి, పట్టా నెం.51, సర్వే నెం.153/21లోని 88 చ॥గ॥ల స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ క్రింది అంతస్తు & మొదటి అంతస్తులతో కూడిన యావదాస్తి డాక్యుమెంట్ నెం.2359/05, తేది: 17-06-2005 @ కాశీబుగ్గ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి: శ్రీ మాధవరావు గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: బలగా భగవాన్ దాసు గారి స్థలం, తూర్పు: 4 అ॥ల డ్రెయిన్, పడమర: రోడ్డు, దక్షిణం: బి.లక్ష్మణరావు గారి స్థలం.

ఆస్తి నెం.2: డాక్యుమెంట్ నెం.3199/04, తేది.01.12.2004 ప్రకారం శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి : శ్రీ గొలివే మాధవరావు గారు తనఖా పెట్టిన ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, కృష్ణా హాలు దగ్గర, నర్సీపురం గ్రామం, సమీప డోర్ నెం.1-54, పట్టా నెం.51, సర్వే నెం.153/21 లోని 80 చ॥గ॥ల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.3199/04, తేది: 01-12-2004 @ కాశీబుగ్గ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ గొలివే మహేశ్వరరావు, తండ్రి: శ్రీ గొలివే మాధవరావు గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: పొందాల రామారావు గారి ఖాళీ స్థలం, తూర్పు: రోడ్డు, పడమర: హైస్కూల్ యొక్క స్థలం, దక్షిణం: తమడ బాబురావు గారి ఖాళీ స్థలం.

ఆస్తి నెం.3: డాక్యుమెంట్ నెం.191/1984, తేది.07.02.1984 ప్రకారం శ్రీ గొలివే మాధవరావు, తండ్రి : శ్రీ లేటు చిన్నయ్య గారు తనఖా పెట్టిన ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, కృష్ణా హాలు దగ్గర, నర్సీపురం గ్రామం, పట్టా నెం.51, సర్వే నెం.153/21లోని 80 చ॥గ॥ల స్థలం అందు అసెస్‌మెంట్ నెం.1084007671, డోర్ నెం.15-1-411/బితో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.191/1984, తేది: 07-02-1984 @ కాశీబుగ్గ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీ గొలివే మాధవరావు, తండ్రి: లేటు చిన్నయ్య గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: పొందాల రామారావు గారి ఖాళీ స్థలం, తూర్పు: దిక్కల కృష్ణారావు గారి ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, దక్షిణం: హనుమంతు సుగుణ కుమారి గారి ఖాళీ స్థలం.

ఆస్తి నెం.4: డాక్యుమెంట్ నెం.1944/2001, తేది.28.09.2001 ప్రకారం శ్రీమతి సుశీల పాండా, భర్త : శ్రీ నిత్యానంద పాండా గారు తనఖా పెట్టిన ఆస్తి: శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ, పురుషోత్తపురం గ్రామం, పట్టా నెం.112, సర్వే నెం.54/1లోని 35 చ॥గ॥ల స్థలం అందు అసెస్‌మెంట్ నెం.1084012288, డోర్ నెం.15-1-411/బితో నిర్మించిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం.1944/2001, తేది: 28-09-2001 @ కాశీబుగ్గ ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి సుశీల పాండా, భర్త: శ్రీ నిత్యానంద పాండా గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: డ్రెయిన్, తూర్పు: శాంతి మిశ్రి గారి ఖాళీ స్థలం, పడమర: ప్రభ పాణిగ్రహి గారి ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు.

తేది: 14-08-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పంచాలి

## నేడు పిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ, అడ్వైజరీ కమిటీ సమావేశం



**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో బిసి రిజర్వేషన్, పదవుల పంపిణీ వంటి అంశాలు ఉత్కంఠ రేపుతోంది. హైదరా బాద్ గాంధీభవన్‌లో శనివారం సాయంత్రం ఎఐసిసి వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రు లు, కమిటీల సభ్యులు పాల్గొననున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో తదుపరి కార్యాచరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే ఎన్నికలకు వెళ్ళాలి అని ప్రభుత్వం చూస్తుండగా అది రాష్ట్రపతి వద్ద పెండిం గ్‌లో ఉంది.మరోవైపు గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్ కూడా న్యాయ సలహా కోసం పంపడంతో అది కూడా పెండింగ్‌లోనే ఉంది. కాగా స్థానిక ఎన్ని కలపై హైకోర్టు ఇచ్చిన గడువు సెప్టెంబరు 30 సమీపి స్తుండగా.. ఎన్నికలపై ఏం చేయాలా అని ప్రభుత్వం ఆలోచనలో పడింది. రిజర్వేషన్ల అంశం ఇంకా కొలిక్కి రాకపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ చేపట్టాలా వద్దా? ఒక వేళ ఎన్నికలకు వెళ్లాలని భావి స్తే రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వాలా లేదా మరేదైనా మార్గం చూడాలా అనే విషయంలో పార్టీలోని మెజార్టీ నేతల అభిప్రాయం మేరకు నిర్ణయించ బోతున్నారు. దీంతో శుక్రవారం సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే పిఎసి సమావేశం ముగిశాక ఈ నెల 25న రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగబోతోంది. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలు, రిజర్వేషన్ల విషయంలో అధికార పక్షం తుది నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌పై యాదవ సామాజికవర్గ నేతలు అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే తమకు పదవుల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మంత్రి పదవి, ప్రభుత్వ సలహాదారు, 5 కార్పొరేషన్ ఛైర్మన్లు, 5 డీసీసీ అధ్యక్ష పదవులు ఇవ్వా లని డిమాండ్ చేస్తున్నారు. అలాగే వైన్ షాపులలో ఎస్సీ, ఎస్టీ, గౌడ్స్‌తోపాటు బీసీలకు 30 శాతం రిజర్వే షన్లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# మట్టి గణనాథుల పంపిణీకి 34 కేంద్రాలు ఏర్పాటు చేసిన హెచ్ఎండిఏ

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** వినాయక ఉత్సవాలు మరికొద్ది రోజుల్లో మొదలు కానున్నాయి. అయితేపర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను వాడొద్దని, మట్టి గణపతులనే పూజించాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండిఏ) పిలుపు నిచ్చింది. పర్యావరణహిత వినాయకులను పూజించాలని పిలుపునివ్వడమే కాదు, ప్రతియేడులాగే ఈ యేడాది కూడా వేలాది మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా పంచేందుకు సిద్ధం అయింది. నగరంలో పలు కేంద్రాల్లో మట్టి వినాయకులను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. దాదాపు 34 కేంద్రాల్లో ఈ మట్టి గణపతుల పంపిణీ పూర్తిగా ఉచితం అని పేర్కొంది. నగరవ్యాప్తంగా ఆయా కేంద్రాల్లో ఈనెల 24, 25, 26 తేదీల్లో లక్ష వినాయక ప్రతిమలను అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపింది.

# యాదాద్రి-వరంగల్ జాతీయ రహదారి 163 సర్వీస్ రోడ్ల పనులు పూర్తి చేయాలి

## కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీకి వరంగల్ ఎంపి కడియం కావ్య విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 22:** కేంద్ర రహదారి రవాణా



శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో ఢిల్లీలో శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యాదాద్రి- వరంగల్ జాతీయ రహదారి 163 (హైదరాబాద్-భూపాలపట్నం రోడ్) లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు.నేషనల్ హైవేను నాలుగు లైన్లుగా విస్తరించినప్పటికీ, కొన్ని గ్రామాల వద్ద సర్వీస్ రోడ్లు అనుసంధానం లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ కేంద్ర మంత్రికి వివరించారు.నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్నపెండ్యాల్, కరుణాపురం గ్రామాల వద్ద రోడ్లు ఉన్నా, జనగాం నుంచి ఈ గ్రామాల మధ్యలో లింకులు లేకపోవడం పెద్ద సమస్యగా మారిందని చెప్పారు. దీంతో గ్రామాల వాహనాలు నేరుగా ప్రధాన హైవేపైకి రావడం వల్ల రద్దీ పెరుగుతోందని, ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని ఎంపీ కడియం కావ్య తెలిపారు. నాలుగు లైన్ల సమయంలోనే అవసరమైన భూమి సేకరించారని, ఇప్పుడు కేవలం నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉందని త్వరితగతిన పనులు ప్రారంభించాలని ఎంపీ డా.కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు.వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని పరిశీలిస్తానని, అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారని ఎంపీ కావ్య తెలిపారు.

# పాత పెన్షన్ సాధించే దాకా పోరాడుదాం

## ఉపాధ్యాయులతో టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** పాతపెన్షన్ విధానం సాధించే వరకు పోరాడదామని నల్లగొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులతో శుక్రవారం ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి.. పాత పెన్షన్ విధానాన్ని సాధించేందుకు జరిగే పోరాటంలో ప్రతీ ఉపాధ్యాయుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే సెప్టెంబర్ 1న పీఆర్‌టీయూటీఎస్ నేతృత్వంలో పెన్షన్ విద్రోహ దినం మహాధర్నా చేపట్టాలని నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాల్లోని టీచర్లకు ఫోన్ చేసి ఆయన నేరుగా మహాధర్నా ఆవశ్యకతను వివరించారు. ప్రతీ ఉపాధ్యాయుడిని పాత పెన్షన్ కోసం చేపట్టే ఆందోళన వైపు నడిపించాలని సూచించారు. సిపిఎస్ రద్దు కోసం అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని, ఈసారి తమ గళాన్ని గట్టిగా వినిపించాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి ఉపాధ్యాయుల దృష్టికి తెచ్చారు. జిల్లా బాధ్యుల నుంచి ఫోన్లు అందుకున్న టీచర్లు ఇతర ఉపాధ్యాయులతో మహాధర్నా అవసరాన్ని ఫోన్ ద్వారా వివరిస్తారని శ్రీపాల్ తెలిపారు. గ్రామ స్థాయి ఉపాధ్యాయుల వరకు ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని తీసుకెళ్తున్నట్లు ఎమ్మెల్సీ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ నేతలు గుండు లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

# వివిధ సెట్స్ ప్రవేశాల్లో బేషరతుగా అడ్మిషన్స్ కల్పించాలి

## ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు ఎబివిపి విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ సెట్స్‌కి సంబంధించిన అడ్మిషన్స్‌లో ఎలాంటి షరతులు లేకుండా చూడాలని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబివిపి) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు శుక్రవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డికి వినతి పత్రం అంద చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గసభ్యులు జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాజు, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షుడు దృహన్, విద్యానగర్ విభాగ్ కన్వీనర్ హరి ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐ సెట్, ఎడ్ సెట్, లా సెట్‌కి సంబంధించిన ప్రవేశాలు జరుగు తున్న తరుణంలో కళాశాలలు, ప్రభుత్వ యూనివర్సిటీలు కూడా విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను సాకుగా చూపి సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని రాంబాబు ఉన్నత విద్యా మండలి చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. సర్టిఫికెట్స్ ఇవ్వాలంటే మొత్తం ఫీజు విద్యార్థులే కట్టాలని ఒత్తిడి చేస్తున్నాయని ఆవేదన వ్యకనతం చేశారు. విద్యార్థులు వారు గతంలో చదివిన కళాశాలల నుండి కస్టోడియన్ సర్టిఫికెట్ తీసుకొచ్చినప్పటికి కూడా అడ్మిషన్ పొందిన ప్రస్తుత కళాశాలలు వాటిని అంగీకరించట్లేదన్నారు. ఈ కారణాల వల్ల అడ్మిషన్ వచ్చిన విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కష్టపడి చదివి ర్యాంక్ సాధించినప్పటికీ ఇలాంటి కారణాల వల్ల విద్యార్థులు ఉన్నత కోర్సుల్లో అడ్మిషన్ పొందలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడమేనని రాంబాబు విమర్శించారు. ప్రభుత్వ తప్పులకు విద్యార్థులు మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. కాబట్టి ఎలాంటి షరతులు లేకుండా అడ్మిషన్స్ చేసుకోవాలని కాలేజీలు, యూనివర్సిటీలను ఆదేశించాలని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# ఐసెట్ కౌన్సెలింగ్‌కు 13,056 మంది దరఖాస్తు

## మొదటి రోజు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 2992 మంది హాజరు

## 25 నుంచి వరకు వెబ్ ఆప్షన్లు.. సెప్టెంబరు 2న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఎంబిఏ, ఎంసిఏ సీట్ల భర్తీ కోసం నిర్వహించిన ఐ సెట్-2025 కౌన్సెలింగ్ బుధవారం నుంచి ప్రారంభం కాగా.. ఇప్పటి వరకు 13,056 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటనలో తెలిపారు.

ఈ నెల 28 వరకు ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. శుక్రవారం నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రారంభం కాగా.. మొదటి రోజు 2992 మంది హాజరయ్యారు.

ఈ నెల 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరగనుంది. అయితే ఈ నెల 27 ఆదివారం కావడంతో ఆ రోజు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉండదని ప్రకటించారు. ఈ నెల 25 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి సెప్టెంబర్ 2న సీట్ల కేటాయింపు చేయనున్నారు.



సంక్షేమభవన్ ముందు ధర్నాకు దిగిన ఆర్.కృష్ణయ్య, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

# ఫీజు బకాయిలు చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు

## ఎంపి ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

## మహాధర్నాలో పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్


**హైదరాబాద్ (మెహిదీపట్నం), ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉదృతం చేస్తామని రాజ్యసభ సభ్యులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్ షిప్ విధానాన్ని నీరుగారిచే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నినాదాలతో సంక్షేమ భవన్ దద్ద రిల్లింది. మహా ధర్నాలో ఆర్ కృష్ణయ్య, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ... పేద విద్యార్థుల చదువు కోసం ఎంతగానో ఉపయోగపడే స్కాలర్షిప్ పథకానికి ప్రభుత్వం నిధులను కేటాయిస్తున్నామని గొప్పలు చెప్ప డం తప్ప అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని ఆరోపిం చారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఫీజులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, నందగోపాల్, ప్రీతం, సుధాకర్, చంద్రశేఖర్, రాజేందర్, లింగయ్య, రాఘవేందర్, మణికంఠ, నరసింహా గౌడ్, ఉమేష్‌రాకేష్, అరవింద్ పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులకు బదలీలు.. మాకు సస్పెన్షన్‌లా?

## ఆందోళనకు సిద్ధమవుతున్న అర్చకులు, పూజారులు

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** దేవాలయాల్లో పనిచేసే అర్చకులు, పూజారులు బయట ఇతర కార్యక్రమాల్లో పాల్గొనకూడాదనే దేవాదాయ శాఖ ఉత్తర్వులను వ్యతిరిక్తి ఆందోళనలు చేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఎవరో ఒకరు ఇద్దరు చేస్తున్న పనిని దృష్టిలో ఉంచకుని ఈ విధంగా పూజారులు, అర్చకులను కించపరిచే విధంగా ఉత్తర్వులు జారీ చేయడం సరికాదంటు న్నారు. తాము ఆహర్నిషలు కృషించి దేవాల యాల అభివృద్ధికి తమ వంత సహాకారం అందిస్తున్నామని, ఇటువంటి సమయంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసి తమను అవమా నిస్తోందని మండి పడుతున్నారు.

తమ పూజాపునస్కారాలతో ఉదయం లేచి ఆ భగవంతుని సేవలో తరిస్తూ అందరూ క్షేమంగా ఉండాలని భగవంతుని ప్రార్థి స్తున్నామన్నారు. ఎటువంటి సెలవులు, వారాంత రపు సెలవులు లేకుండా పని చేస్తున్న తమపై ఇటువంటి బలవంతపు ఉత్తర్వులు సరికాదం టున్నారు. పుణ్యదినాలు, పండగ రోజుల్లో తాము ఎటువంటి విరామం విసుగు లేకుండా పని చేస్తున్నామని, పండగ రోజుల్లో ఉదయం 3.30 గంట లకు లేచి దేవాలయాన్ని శుభ్రం చేసుకొని పూజా కార్యక్రమాలు అనంతరం మరోసారి దేవాలయాన్ని పరిశుభ్రం చేసుకుని కంటిమీద కునుకు లేకుండా శ్రమిస్తున్న తమ శ్రమను గుర్తించకుండా ఇటువంటి అర్థంపర్థం లేని ఉత్తర్వులతో తమ ఇబ్బంది పెట్టడమే అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్త లోకోసుఖినో భవంతు: అని భావించి తాము భక్తులను దీవిస్తామని, దీని వెనుక ఎటువంటి ఉద్దేశ్యాలు ఉండవని లేనిపోనివి అభాండాలు, మాకు ఆపాదించి భగవంతునికి భక్తునికి అనుసంధా నంగా ఉండే మమ్మల్ని అవమానించడం కాక మరేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.దేవాలయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పలు అభివృద్ధి పనులు చేపడుతుండటంతో ఆయా ఆలయాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తుండటంతో ఆలయాలకు కూడా పెద్ద మొత్తంలో కానుకలు,ఇతర రూపాల్లో ఆదాయం కూడా భారీగా పెరుగుతోందం టున్నారు. ఒక వైపు ఆలయాల అభివృద్ధికి చర్యలు చేపడుతూ మరో వైపు ఆ దేవుళ్ళన్న నమ్ముకుని వారినే ఆరాధిస్తున్న జీవితాలను గడుపుతన్న మమ్మల్ని ఈ నూతన ఉత్తర్వులు ఎంతో కృంగదీయడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోగులాం గద్వాల్ దేవాలయంలో నూతన ఉత్తర్వులు ప్రకారం ఇద్దరి అర్చకులను సస్పెండ్ చేసి, ఇఒను మాత్రం బదిలీ చేయడం ఎంతవరకు సబబుని వారి ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు అధికారులకు ఒకలా అర్చకులు, పూజారులకు మరోలా ఉండవని కానీ ప్రభుత్వం ఈ విషయంలో ఉన్నత స్థాయి అధికారులను ఒకలా అర్చకులను,పూజారులను మరోలా చూస్తూ పక్షపాత ధోరణి అవలంబిస్తోందని వారు ఆరోపిస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇటువంటి నిబంధనల పెట్టి వేద మంత్రోచ్ఛరణ చేసే తమ నోర్లు మూయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర్వులను వెనక్కి తీసుకోకపోతే పెద్దఎత్తున ఆందోళన చేసేందుకు కూడా వెనుకాడమని ఆయా సంఘాల నేతలు హెచ్చరి స్తున్నారు.



ధర్నాలో నినాదాలు చేస్తున్న రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నేతలు

# రేషన్ డీలర్ల హామీలను అమలు చేయాలి

## డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు ఇచ్చిన అమలుచేయాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేష్‌బాబు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సం క్షేమ సంఘం ఆధ్వర్యంలో శాంతియుత ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి రమేష్‌బాబు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కనీస గౌరవవేతనం ఐదు వేల రూపాయలు, 300 రూపాయల కమీషన్ పెంపును తక్షణమే ప్రకటించాలని కోరారు. ఏప్రిల్ నుండి ఆగస్ట్ వరకు రావల్సి న ఐదు నెలల కమీషన్‌ను వెంటనే ఇప్పించి, రేషన్ డీలర్ల కుటుంబాలను ఆర్థికంగా ఆదు కోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ షాపులను మిని సూపర్‌మార్కెట్‌లుగా గుర్తించి, మరిన్ని నిత్యావసర సరుకులను పేదప్రజలకు అందుబాటులోకి తేవాలని, రేషన్‌డీలర్ల కుటుంబాలకు హెల్త్‌కార్డులు జారీ చేయాలని, బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలని, పాత బకాయిలను చెల్లించాలని కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మండ్లు మా ట్లాడుతూ గోదాం ప్రాంగణంలో శాశ్వత ప్రాతిపదికన వేబ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని, పోర్టబిలిటీ సిస్టం వచ్చినందున రేషన్‌కార్డుల బైఫర్గేషన్ విధా నాన్ని నిలుపుదల చేసి, కొత్తషాపుల ఏర్పాటు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఇచ్చిన పార్టీని చులకన చేయడం తగదు

## కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీ నేడు కెటిఆర్‌కు చిల్లర పార్టీ అయిందా, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన నేతలు ఉన్న పార్టీని చులకన చేయడం తగదని అని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మండిపడ్డారు. గాంధీభవన్‌లో శుక్రవారం మీడియాతో మాట్లాడతూ అసలు ఇన్నాళ్లు కల్వకుంట్ల కుంటుంబం రాజకీయాల్లో కొనసాగుతున్నారంటే తమ పార్టీ పెట్టిన భిక్షేనని అన్నారు.నాడు సోనియాగాంధీ ఇంటికి వెళ్లి కలిసినప్పుడు ఏం అనిపించ లేదా సెటైర్లు వేశారు. కెసిఆర్, కెటిఆర్ వెలిగిపోవడానికి కారణం కాంగ్రెస్ అన్న విషయం గుర్తు పెట్టుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కెటిఆర్ వ్యక్తిత్వం లేని వాడని అన్నారు. ఇంకా ఆయనకు రాజకీయ పరిపక్వత రావాల్సి ఉందని తెలిపారు. నిండు అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియాగాంధీ అని చెప్పిన విషయం మరిచారా అని గుర్తు చేశారు. కాంగ్రెస్‌పార్టీ థర్డ్ క్లాస్ పార్టీ అయితే.. కెటిఆర్ అయ్య కూడా అదే థర్డ్‌క్లాస్ వ్యక్తి అంటూ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సిపిఐ సిద్ధం కావాలి

## పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి




గాజులరామారంలో జరిగిన రాష్ట్ర సిపిఐ నాలుగో మహాసభ మూడోరోజు సమావేశంలో ప్రసంగిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి.

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), ఆగస్టు 22, ప్రభాత వార్త:** ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ శ్రేణులు తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధం కావాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలలో ప్రాతినిత్యం పెంచుకోవడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం పొట్లూరి నాగేశ్వరరావు నగర్ లోని కామ్రేడ్ ఎన్.బాల మల్లేశ్ హాలు (మహారాజా గార్డెన్స్)లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి నాలుగవ మహాసభల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

భూమి కోసం, భుక్తికోసం వెట్టిచాకిరీ విముక్తికోసం పోరాడిన కమ్యూనిస్టుపార్టీ వద్దకు వెళితేనే తమకు ఇంటిస్థలం దొరుకుతుందన్న నమ్మకం ప్రజల్లో నిలిచిఉంటడం తమపార్టీ గొప్పదనమన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీకి ఉధ్యమాలే ఊపిరి అని ఉధ్యమాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ఉధ్యమించి ప్రజాప్రతినిధులుగా గుర్తింపుకోసం నిరంతరం శ్రమించాలన్నారు. మతోన్మాద ఆర్.ఎస్.ఎస్ మద్దతుతో బిజెపి గత 11ఏళ్లుగా డిల్లిలో ఎర్రకోటపై జాతీయజెండాను ఎంతో దురష్టకరమన్నారు.

బిజెపి ప్రభుత్వ ఫాసిస్టు విదానాలకు వ్యతిరేకంగా బిజెపి హఠావో దేశ్‌కు బచావో నినాదంతో దేశవ్యాప్తంగా ప్రచారాన్ని సిపిఐ నిర్వహిస్తుందని తెలిపారు. సమావేశంలో భారత కమ్యూనిస్టుపార్టీ మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి ఇ. ఉమా మహేశ్ ప్రసంగించారు. మహాసభ ఆహ్వానసంఘ అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్, సమావేశానికి జిల్లా నలుమూడల నుండి భారీగా మహిళా నాయకులు, కార్యకర్తలు, వివిధ పరిశ్రమల ట్రేడ్‌యూనియన్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ప్రాంగాణమంతా ఎర్రరంగు పులుకున్నతీరుగా మారింది.

# 33 బాటిళ్ల డిఫెన్స్ మద్యం పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో బేకర్ దుకాణం. మరో పక్క బ్యాంకుల్లో రుణాలు కావాల్సి న వారికి రుణాలు ఇప్పిం చడం చేస్తున్న జి.సుదర్శన్‌రెడ్డి అనే వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా డిఫెన్స్ మద్యం బాటిళ్లను అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ సమా చారం అందుకున్న మహబూబ్‌నగర్ ఎక్సైజ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సీఐ కవిత, ఎస్సై రాజేందర్,

సిబ్బంది కలిసి సుదర్శన్‌రెడ్డి ఇంట్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 33 డిఫెన్స్ లిక్కర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టు కున్న మద్యం విలువ రూ. 1.50 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. నిందితుడిని మహబూబ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించారు. డిఫెన్స్ క్యాంటిన్‌లో నెలవారి కోటా కింద తీసు కునే మద్యం బాటిళ్లను తక్కువ ధరలకు సేకరిస్తూ ఉంటాడు.డిఫెన్స్ బాటిళ్లు అంటూ ఎక్కువ ధరలకు అమ్మ కాలు జరుపుతూ సొమ్ము చేసు కుంటున్న సుదర్శన్‌రెడ్డిని అరెస్టు చేశారు.

# ఎప్‌సెట్ ఇంటర్నల్ స్లైడింగ్‌లో 3,590 సీట్ల కేటాయింపు

## నేడు కొత్త బ్రాంచ్‌ల్లో చేరాలి.. 9,419 మంది వెబ్‌ఆప్షన్లు

## ఇంటర్నల్ స్లైడింగ్ అనంతరం 85 శాతం సీట్ల భర్తీ.. 13,453 సీట్లు ఖాళీ

**హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల్లో ఇంజనీరింగ్‌తోపాటు అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్ సెట్-2025 కౌన్సెలింగ్‌లో భాగంగా ఇంట ర్నల్ స్లైడింగ్ వెబ్ ఆప్షన్లు ముగియగా శుక్రవారం సీట్ల కేటాయింపు చేపట్టారు. ఇంటర్నల్ స్లైడింగ్‌లో భాగంగా 9419 మంది తమ బ్రాంచ్‌లను మార్చుకోవడం కోసం 9419 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 3590 మందికి సీట్లను కేటాయించారు. ఇంటర్నల్ స్లైడింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు నేడు(శనివారం) కొత్త బ్రాంచ్‌ల్లో చేరాలని సాంకేతిక విద్య శాఖ కమిషనర్ శ్రీదేవసేన శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎప్ సెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా 97,369 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించారు.

రాష్ట్రంలో 180 కాలే జీల్లో 90,246 కన్వీనర్ కోటా సీట్లు ఉన్నా యి. వాటిలో ఇంటర్నల్ స్లైడింగ్ పూర్తయ్యే నాటికి 76,793 సీట్లు భర్తీ అయ్యాయి. మరో 13,453 సీట్లు ఖాళీగా ఉన్నట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్ తెలిపారు. మొత్తం కన్వీనర్ సీట్లలో 85.1 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కోస్గిలోని గవర్నమెంట్ కాలేజీలో 198 సీట్లకి 49 సీట్లు భర్తీ కాగా మరో 149 సీట్లు ఖాళీగా ఉన్నాయి. యూనివర్సిటీ కాలేజీలు 21 ఉండగా వాటిలో 6440 సీట్లకిగాను 4482 సీట్లు భర్తీకాగా.. మరో 1958 సీట్లు ఖాళీగా ఉన్నాయి. రెండు ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు ఉంటే.. వాటిలో 1340 సీట్లు భర్తీ అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 82,222 సీట్లు ఉండగా.. వాటిలో 70,922 సీట్లు భర్తీ అయ్యాయి. మొత్తంగా కన్వీనర్ కోటాలో 90,246 సీట్లు అందుబాటులో ఉంటే 76,793 సీట్లు భర్తీకాగా.. మరో 13,453 సీట్లు ఖాళీగా ఉన్నాయి.



సిఎం ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చిన్నారెడ్డి.

# సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 324

**హైదరాబాద్ (బేగంపేట), ఆగస్టు 22, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 324 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 74దరఖాస్తులు,రెవెన్యూ శాఖకు సంబంధించి 57దరఖాస్తులు,హోంశాఖకు సంబంధించి 26 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 102దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 65 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

23-8pg 9.qxd:23-8pg 9.qxd 1/1/02 6:40 AM Page 1



# ప్రధానితో మాట్లాడే అవకాశం..




చాలామంది మహిళల్లానే అన్నెం లక్ష్మీ భవాని కూడా పెళ్లి తరవాత కెరియార్కి బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. అయితే, ఏళ్లు గడిచినా ఆమె లక్ష్యం చెదరకుండా తిరిగి స్వయం ఉపాధిపై దృష్టి పెట్టింది. ఇప్పుడు తాను నిలదొక్కుకోవడమే కాదు... మరో 15 మందికి ఆర్థిక భరోసా ఇచ్చారు. ఈ కృషితోనే ప్రధానితో మాట్లాడే అవకాశాన్ని దక్కించుకున్నారు. సరైన అవకాశాలు లభిస్తే.. ఏ రంగంలోనైనా రాణించగలమనడానికి నేనే ఓ ఉదాహరణ.

మాది వైఎస్సార్ కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం సీఎంఆర్ పల్లె. అమ్మానాన్నలు నన్ను డిగ్రీ వరకు చదివారు. చిన్నప్పటి నుంచి నా కాళ్లపై నేను నిలబడాలనుకునేదాన్ని. పెళ్లయ్యాక అత్తింటి వారు ప్రభుత్వ ఉద్యోగమైతే చేయొచ్చు... ప్రైవేటు కొలువు వద్దనడంతో ఆగిపోయా. తర్వాత ఇద్దరాడపిల్లలు పుట్టడం, వారి ఆలనా పాలనా చూసుకుంటూ పదకొండేళ్లు గృహిణిగానే కాలం గడిచిపోయింది. కానీ, నా మనసుకి ఏదో ఒకటి చేయాలనిపించేది. ఆఖరికి ఓ రోజు ధైర్యం చేసి నేనూ ఏదో పనిచేస్తా. కుటుంబ ఖర్చులకైనా ఉపయోగపడతాయి కదా అని మావారిని అడగడంతో ఆయన నీ ఇష్టం అన్నారు. ఇప్పటికే మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ)లో సాయి హెచ్ఎస్ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నా ఆ సమయంలోనే కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో జ్యూట్ బ్యాగుల తయారీలో 13 రోజులపాటు శిక్షణ పొందింది. రూ.2 లక్షల ముద్రా రుణం ఇచ్చింది. ఆ మొత్తంతో ఊళ్లో జ్యూట్ బ్యాగుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశా. అయితే, కొన్నాళ్లకే కరోనా మహమ్మారి విజృంభించడంతో చేస్తున్న పని ఆగిపోయింది. వెంటనే ఆ పరిస్థితిని అర్థం చేసుకుని మాస్కులు కుట్టడం ఆరంభించాం. సుమారు రెండు లక్షలకు పైగా మాస్కులను కుట్టి అమ్మం. వచ్చిన ఆదాయంతో రుణాన్ని తీర్చేశా. ఈసారి బ్యాంకు రూ.9.5 లక్షల లోన్ ఇచ్చింది. అప్పుడే... కడపలో ప్లాస్టిక్ నిషేధించడంతో ప్రజలు జ్యూట్‌బ్యాగుల వైపు ఆకర్షితులయ్యారు. దాంతో దీన్నే వ్యాపారంగా మార్చుకున్నా. ఉత్పత్తిని పెంచి 15 మంది మహిళలకు ఉపాధి కల్పించా. అంతేకాదు, తాజా మారే ఫ్యాషన్లు, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పర్యావరణహిత బ్యాగుల్ని రూపొందించాం. దీంతో తక్కువ సమయంలోనే ఆదరణ లభించింది. దేశవిదేశాల నుంచీ ఆర్డర్లు వస్తున్నాయి. విద్యార్థులకు యూనిఫాంలు కుట్టే పెద్ద అవకాశం అందుతుంది. కడప కేంద్ర దాదాగారం సహకారంతో అక్కడి మహిళా ఖైదీకూ పని కల్పించారు. ఈ ఏడాదిఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెప్మాలో ప్రేరణ సఖి కింద రూ.50 వేల నగదు అవార్డును రాష్ట్ర ప్రభుత్వం అందించింది. ప్రధానమంత్రి ముద్ర యోజన పదో వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడే అవకాశం దక్కింది. □

# వృద్ధులకు సాంకేతిక పరిజ్ఞానం నేర్పి..



**ఈ రోజుల్లో టెక్నాలజీనే ప్రతి ఒక్కరి నేస్తంగా మారిపోయింది. బ్యాంకింగ్, షాపింగ్, క్యాబ్ బుకింగ్, బిల్లు చెల్లింపులు.. ఇలా ఒకటేమిటి దానితో ముడిపడి ఉంది. అయితే సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందుతోంది.. ప్రతి ఒక్కరి చేతుల్లో స్మార్ట్‌ఫోన్ ఉన్నా.. కొందరు దాన్ని పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారు. కారణం.. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడమే! ఇలాంటి వాళ్లలో వృద్ధులే ఎక్కువ! అందుకే ఈ గ్యాప్ పూడ్చేందుకు కంకణం కట్టుకుంది మహిమా భలోతియా. ఈ ఆలోచనతోనే ఓ సంస్థను నెలకొల్పిన ఆమె.. ఈ వేదికగా వృద్ధులకు టెక్ పాఠాలు చెబుతోంది. వాళ్లలో ఆత్మవిశ్వాసం నింపుతోంది.** ముంబయికి చెందిన మహిమకు చిన్నతనం నుంచే సేవా దృక్పథం ఎక్కువ. సమాజం కోసం తన వంతుగా ఏదైనా చేయాలని ఆరాటపడేది. చదువులోనూ మెరుగ్గా రాణించిన ఆమె.. ఇటలీలోని మిలాన్‌లో లగ్జరీ గూడ్స్ అండ్ సర్వీసెస్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ పూర్తిచేసింది. ఈ మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ నైపుణ్యాలపై పట్టు పెంచుకున్న ఆమె.. ఆతిథ్య రంగంలో కెరీర్ ప్రారంభించింది. కొన్నేళ్ల పాటు ఓ ప్రముఖ హోటల్‌లో పనిచేసిన మహిమ.. అక్కడ మార్కెటింగ్ క్యాంపెయిన్స్ నిర్వహించడంలో విజయవంతమైంది. ఈ ఉద్దేశంలోనే 2019లో 'ఎంప్లాయీ ఆఫ్ ది ఇయర్' అవార్డు కూడా అందుకుందామె. ఏమేం నేర్పుతామంటే..ఏ 2000లో కోవిడ్ సమయంలో ఉద్యోగం కోల్పోయిన మహిమ.. తాను ప్రారంభించిన డిజిటల్ పాఠశాల నిర్వహణపై పూర్తి దృష్టి పెట్టింది. సీనియర్ సిటిజన్‌కి సాంకేతిక పరిజ్ఞానం అందించడం ఈ సంస్థ ముఖ్యోద్దేశం. ఇందులో భాగంగా కొన్ని కోర్సులు అందిస్తూనే, ఆన్‌లైన్ ఆఫైన్‌లలో ప్రత్యేకమైన వర్క్ షాపులు/సెషన్లు కూడా కొనసాగుతున్నాయి. స్మార్ట్‌ఫోన్‌ను ఎలా ఉపయోగించాలి, కంప్యూటర్ వాడకం, సోషల్ మీడియా వినియోగం, ఇందులో ప్రైవసీ సెట్టింగ్‌లు ఆన్‌లైన్ బిల్లుల చెల్లింపులు, మెయిల్స్ పంపడం, ఆన్‌లైన్‌లో నిత్యావసరాల కొనుగోలు, బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవడం, షాపింగ్, సినిమా టికెట్లు బుకింగ్, క్యాబ్ బుకింగ్, వంటివెన్నో నేర్పుతోంది మహి 'ఈతరం వారితో మేం పోటీపడగలమా? అన్న భయం చాలామంది వృద్ధుల్లో ఉంటుంది. ఈ భయాన్ని దూరం చేసి వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకే చాలా సింపుల్‌గా అర్థమయ్యేలా సెషన్స్ అవుతాం. తపన ఉంటే వయసుతో పనిలేకుండా ఎప్పుడైనా, ఏదైనా నేర్చుకోవచ్చన్న పాజిటివిటీని వారిలో నింపుతున్నాం. ఇలా మా వద్ద శిక్షణ పొందిన వారిలో చాలామంది విదేశాల్లో ఉన్న తమ పిల్లలతో వీడియో కాల్ మాట్లాడడం, హెల్త్ యాప్స్‌ను ఉపయోగిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం.. స్థిరపడుతున్నారు. ఇలా వాళ్లలో మార్పు చూస్తుంటే సంతోషంగా అనిపిస్తోంది. అంటోంది మహిమ.

**వెల మందికి పాఠాలు!** ఈ ఐదేళ్లలో వేల మంది వృద్ధులకు సాంకేతిక పరిజ్ఞానంలో పాఠాలు నేర్పి.. వారిలో డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించింది మహిమ. ఇప్పటివరకు వివిధ టివి వర్క్‌షాప్స్, ఆన్‌లైన్/ఆఫ్లైన్ సెషన్స్ నిర్వహించిన ఆమె.. పలు టీవీ షోలలో పాల్గొని ఆయా సాంకేతిక అవగాహన కల్పిస్తోంది. సాంకేతికత మన జీవితాలను సులభతరం చేస్తోంది. అందుకే వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం ముఖ్యం. డిజిటల్ గ్యాప్ ఉన్న ప్రతి గ్రామీణ ప్రాంతానికీ భవిష్యత్తులో మా సంస్థ సేవల్ని విస్తరించాలనుకుంటున్నాను. ప్రతి సీనియర్ సిటిజన్ సాంకేతిక పరిజ్ఞానం పెంచుకునేలా తోడ్పడాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా.. అంటోన్న మహిమ.. సోషల్ మీడియాలోనూ డిజిటల్ పాఠాలకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తూ తన సేవల్ని మరింతమందికి చేరుస్తోంది. అంతేకాదు.. ఆయా రంగాల్లో రాణిస్తూ 'వయసు సంఖ్య మాత్రమే!' అని నిరూపిస్తోన్న వృద్ధ మహిళల విజయ గాథలను ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఎంతోమందిలో స్ఫూర్తి రగిలిస్తోంది. □

# పచ్చని కాంతలమవుదాం !




వరుస వర్షాలతో మేనికి కాస్త హాయిగా తోస్తోంది. ఎటు చూసినా పచ్చదనం. చల్లగాలికి అలా అలా ఊగుతూ మొక్కలు, చెట్లు నవ్వుతూ పలకరిస్తున్నట్లే అనిపిస్తోంది కదూ. వాటిని చూసి మన మనసుకీ తెలియని హాయి. లోలోపలి నుంచి భావుకత తన్నుకొస్తోందే అనిపించిన.. సైకాలజీపరంగా చూస్తే ఆ ముందురు ఆకుపచ్చరంగు చేసే మాయే ఇదంతా. ఇది మనసుపై సానుకూల ప్రభావం చూపుతుంది. ఒత్తిడిని దూరం చేసి, మనసుకి ఆనందాన్ని కలిగిస్తుంది. అంతేనా.. కొత్త ఆలోచనలు కలగడానికి, ఆత్మవిశ్వాసం పెరగడనాకి కూడా సాయపడుతుంది. సంప్రదాయపరంగా చూసినా దీనికి ప్రాధాన్యం ఎక్కువే. ఈ రంగును మనం శుభసూచికంగా భావిస్తాం. అందుకే వేడుకల్లో దీనిది ప్రత్యేకస్థానం. ఇంతట ప్రాధాన్యమున్న వర్ణాన్ని డిజైనర్లు మాత్రం పక్కన పెడతారా ఏంటి? సంప్రదాయ, ఆధునిక వస్త్రాల్లో చోటిచ్చేశారు. పట్టుచీర, పరికిణీ అయినా అద్దుకున్న ఫ్యాన్సీ శారీ అయినా అదే ఆదరణ, ఇక షరారా, లాంగ్‌ఫ్రాక్, లెహెంగాలకైతే కొదవే లేదు. అంటే ఆప్షన్లు బోలెడు. సందర్భం, మనికి నప్పేదేంటి అనేది చూసుకోవడమే మన పని. అమ్మవారికీ నచ్చిన రంగుల్లో ఆకుపచ్చ ఒకటి. కాబట్టి, ప్రకృతితో మమేకమవుతూ మనమూ ఈ వర్ణానికి ఓటేద్దాం, ప్రకృతి కాంతలమవుదాం. అందానికి అందం.. మనసుకీ ఆనందం. మీరేమంటారు మరి? □




## చెలి చిట్కా

□ ఉల్లి పాయలు తరిగేందుకు అరగంట ముందు వాటని పాలథిన్ కవర్లోవేసి ఫ్రిజ్‌లో పెడితే తరిగేటప్పుడు కళ్ళుముండవు.

□.ఎండుకొబ్బరిని సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి ఫ్రిజ్‌లో ఉంచాలి. □

# ప్లాస్టిక్ బాటిల్‌కు దూరంగా..

నీళ్లు, పాలూ, శీతలపానీయాలూ..ఏవైనా సరే ప్లాస్టిక్ బాటిళ్లలోనేవస్తున్నాయి. ఆ బాటిళ్లకి సూర్యరశ్మిలోని అతినీలలోహిత (యూవి) కిరణాలు ఎక్కువగా సోకినప్పుడు వాటిల్లోని 'సూక్ష్మప్లాస్టిక్' కరిగి ఆయా పానీయాల్లో కలిసిపోతోంది. అది తాగినవాళ్ల శరీరంలోకీ వెళుతోంది. ఇదివరకే చేసిన పలు అధ్యయనాల్లో ఈ సూక్ష్మ ప్లాస్టిక్ అవశేషాలు రక్తంలోనూ ఉండటం గమనించారు. అందువల్లే రక్తపోటుకీ సూక్ష్మ ప్లాస్టిక్‌కీ సంబంధం ఉందా? అన్న కోణంలో పరిశోధన చేశారు



ఆస్ట్రియాలోని దాన్యూబ్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు. రక్తంలో సూక్ష్మ ప్లాస్టిక్ ఎక్కువగా ఉండి, రక్తపోటుతోనూ బాధపడుతున్న రోగుల్ని నెలరోజులపాటు ప్లాస్టిక్ బాటిళ్లని ఏ రకంగానూ వాడకుండా ఉండమన్నారట. నీళ్లు తాగడానికి స్టీలూ పేపర్‌లాంటివాటినే ఉపయోగించమన్నారట. నెల తర్వాత వాళ్లందరిలోనూ సూక్ష్మప్లాస్టిక్ అవశేషాల సంఖ్య తగ్గడమే కాదు రక్తపోటు కూడా అదుపులోకి వచ్చిందట. దీన్నిబట్టి సూక్ష్మప్లాస్టిక్‌కీ రక్తపోటుకీ ప్రత్యక్ష సంబంధం ఉందని చెబుతున్నారు. వీలున్నంత వరకూ వాటికి దూరంగా ఉండమని సూచిస్తున్నారు. □

## ఆరోగ్య భాగ్యం

# పుదీనా ప్రయోజనం- 2



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

పుదీనాలోని సాలిసిలిక్ ఆసిడ్, విటమిన్స్ వల్ల సీబయ్‌ని, జిడ్డుని తగ్గించి మొటిమల వాపు, నొప్పి, ఎరుపుని తగ్గిస్తుంది. బ్లాక్ హెడ్స్, వైట్ హెడ్స్, మచ్చలు, శోభి తెల్ల, నల్లమచ్చలు, గజ్జి, తామర, దురదలు, డెర్మటైటిస్, సన్‌బర్న్‌ని, కమిలిన చర్మాన్ని కాలిన గాయాల్ని, కంటి క్రింద నల్లని వలయాల్ని తగ్గించి చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. చర్మకణాల్ని ఫ్రీ రాడికల్స్ నుండి తొలగించి కాపాడుతుంది. కేశ సౌందర్యానికికూడా పుదీనా పేస్టు బాగా పనిచేస్తుంది. జుట్టు రాలడం, చుండ్రు, తలలో పేలు, కురుపులు, స్కాల్ప్ సమస్యల్ని తగ్గించి జుట్టు పెరుగుదల మెరుపుని కల్గిస్తుంది. ఆంటి మైక్రోబియల్, ఆంటిఫంగల్ లక్షణాల వల్ల ఫాలికిల్స్‌కి రక్తప్రసరణ జరిగి కొత్త జుట్టు కణాల్ని పునరుద్ధించే స్టిములెంట్‌గా పనిచేస్తుంది. ఆంటి బాక్టీరియల్, ఆంటివైరల్ లక్షణాల వల్ల శీతాకాలం, వర్షాకాలంలో వచ్చే జలుబు, గొంతునొప్పి, జ్వరాలు, ఇన్ఫెక్షన్స్‌ని తగ్గిస్తుంది. పుదీనాలోని ఎ,సి,డి,ఇ విటమిన్ల వల్ల విటమిన్ల లోపాల్ని నయంచేసి, ఎముకలు, లివర్ సమస్యలు, వ్యాధులకి మంచి చేస్తుంది. పుదీనాలో విటమిన్ సి వల్ల వ్యాధి నిరోధక శకినత పెరిగి ఇమ్యూనిటీ బూస్టర్‌గా పనిచేస్తుంది. శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ని తొలగించి, కణాల డామేజ్ లేకుండా, నోరు రొమ్ము కేన్సర్ కణాల్ని పెరగనీయకుండా, వ్యాధిని ఆరికడుతుంది. విటమిన్ ఎ వల్ల కంటి బత్తిడిని (కంప్యూటర్, సెల్ చూసేవారిలో, వీడియోగేమ్స్ ఆడేవారిలో), కంటిలో నీరు కారడం, మంటల్ని తగ్గిస్తుంది. పుదీనా రసం అరికాళ్ళు, అరిచేతులకి అప్లై చేసిన మంటలు తగ్గుతాయి. వేసవి తాపాన్ని తగ్గించి వడదెబ్బ తగలకుండా చేస్తుంది. ఎక్కిళ్ళు, అధిక దాహం, అప స్మారకం, తలతిరగడం, వాంతులు, వికారం వంటి వేసవి సమస్యల్ని తగ్గిస్తుంది. గాయకులు, ఉప న్యాసకుల గొంతు బొంగురు తనం, గొంతు నొప్పి, ఇరిటేషన్‌ని తగ్గించి కంఠ స్వరంను మెరుగు పరుస్తుంది. పుదీనా స్త్రీలలో వచ్చే పిఎమ్ఎస్, పాలీసిస్టిక్ ఓవరీన్‌కి, బహిష్టు సమస్యలకి, బహిష్టునొప్పికి మంచిది. గర్భిణీల్లో కలిగే వేవిళ్ళు, వికారం, చిరాకు, నీరంస, అలసటకి మంచిది. బాలింతలో పాలు పడడానికి, చనుమొనల వాపు, నొప్పికి, పగుళ్ళ నివారణకుపయోగపడుతుంది. స్త్రీలలో ఈస్ట్రోజెన్ హార్మోన్ ఉత్పత్తికి, టెస్టోస్టిరాన్ హార్మోన్‌ని తగ్గించి ముఖం, శరీరంపై వచ్చే అవాంఛిత రోమాల్ని తలగిస్తుంది. హార్మోన్ల ఇంబాలెన్స్ ఉన్నవారికి పుదీనా రసం చాలా మంచిది. అంతేగాకుండా బి.పి. షుగర్ లెవల్స్‌ని కంట్రోల్‌లో ఉంచుతుంది. మూత్ర సంబంధ వ్యాధులు, యూరిన్ ఇన్ఫెక్షన్‌ని తగ్గించి మూత్రం సాఫీగా వెళ్ళేట్లు చేస్తుంది. ఇవేగాకుండా కామెర్లు, స్థూలకాయం ఎముకల వ్యాధులు చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి శరీరక అనారోగ్యాల్ని నయం చేస్తుంది.

**జాగ్రత్తలు :** పుదీనా ఆకుల్ని ఎకునకవగా తింటే కొన్ని దుష్ఫలితాలు ఏర్పడే అవకాశముంది. జిఇఆర్‌డి గ్యాస్ట్రో ఈసోఫేజియర్ రిఫ్లెక్స్ డిసీజ్), హీమోలైటిక్ అనేమియ హృదయ స్పందనలు ఇరెగ్యులర్‌గా వుననవారు, హయటస్ హెర్నియా, కిడ్నీ డామేజ్, కిడ్నీ స్టోన్స్, లివర్ డామేజ్‌వుననవారు, నిద్రమాత్రలు వాడేవారు, బి.పి. గుండె, మూర్ఛవ్యాధులకి మందులు వాడేవారు ఎరిథ్రామైసిన్, స్టిరాయిడ్ మందులు వాడేవారు పుదీనా వాడకాన్ని తగ్గించాలి. అవసరమైతే మానవేయాల్సి ఉంటుంది. దీన్ని గర్భిణీలు ఎక్కువగా తినరాదు. గర్భిణీలో వికారం, వాంతులు, అజీర్ణం, తలతిరగడం వుంటే ఉదయానే తినకుండా ఆకుల్ని నలిపి వాసన చూడడం మంచిది ఫ్రెష్‌గా ఉంటుంది. కొంతమంది చంటిపిల్లలకి ఆకులరసం డైరక్ట్‌గా అప్లై చేస్తే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది. శ్వాసకోశాల్లో మట కల్గుతుంది. పిల్లల్లో, పెద్దల్లో జలుబు, ముక్కు కారడం, సైనసైట్, దగ్గు, ఊపరిపీల్చడం కష్టంగా ఉంటే ఆవిరి పట్టడం మంచిది. శ్వాసనాళాల్ని, ముక్కుని శుభ్రపరుస్తుంది. సెన్సిటివ్‌గా ఉండే కొంతమందిలో నోటిచుట్టు తిమ్మిరి పోవడం, మొద్దుబారడం, కాంటాక్ట్ డెర్మటైటిస్ తలనొప్పి, వాంతులు ఎసిడిటీ విరేచనాలు , వికారం వంటి ఎలర్జిటిక్ రియాక్షన్స్ వస్తాయి. □

# మోకాలిచిప్ప సమస్యకు 'జిగురు' !

**మన శరీరంలోని కీళ్లన్నింటిలో ఓ మెత్తటి ఎముక ఉంటుంది.** కీలు దగ్గర కలిసే రెండు ఎముకలు ఒకదానికొకటి తగిలి రాపిడి ఏర్పడకుండా ఇది కాపాడుతుంది. దీన్నే మృదులాస్థి (కార్టిలేజ్) అంటారు. మిగతావాటికన్నా మోకాలి చిప్పదగ్గర ఉన్న ఈ మృదులాస్థి తొందరగా అరిగిపోతుంటుంది. అందువల్లే ఎక్కువమంది మోకీలు సమస్యతో బాధపడుతుంటారు. ఈ మృదులాస్థి శరీరంలోని మిగతా ఎముకల్లా తనని తాను మరమ్మతు చేసుకోలేదు. పునఃసృష్టించుకోలేదు. రక్తం దీనికి నేరుగా అందకపోవడం ఇందులో కారణం. వైద్యులు మెకాలి చిప్ప శస్త్రచికిత్స చేసినప్పుడు అరిగిపోయిన ఆ మృదులాస్థిలోని కొంతభాఘాన్ని తొలగిస్తారు. దానికిందున్న పెద్ద ఎముకకి రంధ్రాలు చేసి.. వాటి నుంచి రక్తం వచ్చేలా చూస్తారు. నేరుగా వచ్చే ఆ రక్తంతో మృదులాస్థి చాలా పెళుసుగా ఉంటుంది. చిన్న శ్రమకే విరిగిపోతుంది. ఈ సమస్య పరిష్కారానికే ఓ



జిగురులాంటి పదార్థాన్ని కనిపెట్టారు అమెరికాలోని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ఆ జిగురుని మెకాలిచిప్పలోకి నేరుగా ఇంజెక్ట్ చేస్తారు. జిగురు లోపలికెళ్లాక అందులోని ప్రొటీన్ ఆ ప్రాంతంలో టిజిఎఫ్ బీ 1 అనే రసాయనాన్ని ప్రేరేపిస్తుంది. ఆ రసాయనం అక్కడిక్కడే మృదులాస్థిని మరమ్మతు చేసి గట్టిగా ఎదిగేలా చేస్తోందట. ఇంకే సర్జరీ దీనికి అక్కర్లేదట. ఈ కొత్త విధానంతో త్వరలోనే క్లినికల్ ట్రయల్స్‌కి వెళ్తామంటున్నారు శాస్త్రవేత్తలు. □

## ఆధ్యాత్మికం

# శ్రీకృష్ణుడి విజయ 'శంఖం'

దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధ్యేయంగా తన భక్తులని కాపాడే భగవానుడు శ్రీకృష్ణభగవానుడు ఉపయోగించే శంఖం పేరు పాంచజన్యం. మహాభారత యుద్ధంలో ఈ శంఖం పాండవులకు విజయాన్ని తెచ్చి పెట్టింది. కౌరవులకు ఘోర పరాజయం చవి చూసాయి. పాంచజన్యం అనే శంఖం పూరిస్తేచాలు ముల్లోకాలు దద్దరిల్లుతాయి. ఈ పాంచజన్యం శంఖం శ్రీ కృష్ణుడికి ఎలా లభించిందో మనం తెలుసుకుందాం. తమ విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత బలరామకృష్ణులు తమ గురువు శాందీపని మహాముని వద్దకు వెళ్లారు. తమకి విద్యాబోధన గావించిన శాందీపని మునికి గురుదక్షిణ ఇవ్వాలనుకున్నారు. అది గ్రహించిన శాందీపని మునికి శ్రీకృష్ణుడు సాక్షాత్తు దేవ దేవుడు అని కూడా తెలుసు. అందుకే ఈ కోరిక కోరాడు. చాలకాలం క్రితం సముద్రంలో తన పుత్రుడుని తిరిగి తీసుకు రమ్మని కోరాడు గురదక్షిణగా, అప్పుడు శ్రీ కృష్ణ, బలరాములు నేరుగా సముద్రుడి వద్దకు వెళ్లి ఈ విషయం వివరాంచారు.కొంత కాలం క్రితం మా గురుపుత్రుడు ఈ సముద్రంలో పడి మరణించాడు అతన్ని వెంటనే వెనక్కి తీసుకురా! అని అడిగారు. దానికి బదులుగా సముద్రుడు మీ గురుపుత్రున్ని నేను తీసుకుపోలేదు. పంచజునుడు అనే రాక్షసుడు ఆ పిల్లవాడిని పట్టుకెళ్లాడు. వాడు శంఖం రూపంలో సముద్రం నీటి అడుగున ఉండవచ్చును. అని సమాధానం ఇచ్చాడు. శ్రీకృష్ణుడు వెంటనే సముద్రంలోకి వెళ్లి అక్కడ దాగున్న పంచజునుడు అనే రాక్షసున్ని పట్టుకున్నాడు. వాడి కడుపులో గురుపుత్రుడు కనిపించలేదు. అప్పుడు రాక్షసుడి శరీరం నుండి పుట్టిన 'పాంచజన్యం' అనే శంఖాన్ని తీసుకుని యమపురికి చేరుకున్నారు. అక్కడ ఈ శంఖం శ్రీ కృష్ణుడు పూరించగా ఆ శబ్దానికి యమలోకం తలకిందులైంది. అది విని యమధర్మరాజు వెంటనే బయటకు వచ్చి శ్రీ కృష్ణుడికి అభివాదము చేసి, 'స్వామీ ఆజ్ఞాపించండి' అని అడిగాడు. అప్పుడు శ్రీ కృష్ణుడు యువరాజుతో నా గురుపుత్రున్ని వెంటనే తిరిగి ఇచ్చేయమని అడిగాడు వెంటనే ఆ గురుపుత్రున్ని వారికి తిరిగి సజీవునిగా అప్పజెప్పాడు యముడు. ఆ పిల్లవాన్ని సాందీపని మునికి అప్పగించి తన గురుదక్షిణ తీర్చుకున్నారు. బలరామకృష్ణులు. సకల లోక రక్షణ కోసం యుద్ధంలో విజయం కోసం శ్రీకృష్ణ భగవానుడు ఈ పాంచ జన్యం ఉపయోగించేవాడు. □

# బీరకాయపొట్టు పొడి

**కావాల్సినవి :** లేత బీరకాయ పొట్టు- అరకేజీ, వాము-చెంచా, ఎండుమిర్చి-12, మినపప్పు-రెండు చెంచాలు, పసుపు-పావుచెంచా, వెల్లుల్లి రెబ్బలు-ఏడు, చింతపండు-10గ్రా.

**తయారీ :** బీరకాయపొట్టులో చెమ్మలేకుండా చేసుకుని అరచెంచా ఉప్పు వేసి మక్సిలో బరకగా ఆడించుకోవాలి. పొయ్యిమీద పాన్ పెట్టుకుని చెంచా నూనె వేసుకుని ఎండు మిరపకాయల్ని రంగు మారేంతవరకూ వేడి చేసి పక్కనపెట్టేయాలి. ఆ తర్వాత అదేపాన్‌లో మినపప్పుని ఎర్రగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు పాన్‌లో చెంచా నూనె వేసుకుని వేడెక్కాక బీరకాయ పొట్టుని వేసి పొడిపొడిగా అయ్యేంతవరకూ వేయించుకోవాలి. ఇందులోనే పసుపు, వాము కూడా వేసుకుని మరికాసేపు వేయించుకోవాలి. మక్సీలో వేయించిన ఎండుమిర్చి, మనిపప్పు, వెల్లుల్లిపాయ రెబ్బలు, చింతపండు వేసి పొడి చేసుకోవాలి. ఆ తర్వాత బీరకాయపొట్టు, ఉప్పు కూడా వేసి పొడి చేసుకోవాలి. యాంటీ ఆక్సిడెంట్లు నిండుగా ఉండే ఈ పొడి.. వాముపల్ల జీర్ణప్రక్రియ సజావుగా సాగేట్టు చేస్తుంది. □



23-8-TERA PAGE 8.qxd:23-8-TERA PAGE 8.qxd 1/1/02 6:36 AM Page 1



# చిరంజీవిని ఎలా చూడాలనుకుంటున్నారో 'మన శంకరవరప్రసాద్ గారు'లో రెండింతలు చూస్తారు

## టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్ లో డైరెక్టర్ అనిల్ రావిపూడి



**మెగాస్టార్ చిరంజీవి** పుట్టినరోజు సందర్భంగా హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ మూవీ టైటిల్ గ్లింప్స్ ను మేకర్స్ లాంచ్ చేశారు. Mega157, ChiruAnil వర్కింగ్ టైటిల్స్ తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. శ్రీమతి అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు. ఈ చిత్రానికి 'మన శంకరవరప్రసాద్ గారు' అనే టైటిల్ పెట్టారు. 'పండగకి వస్తున్నారు' అనేది ట్యాగ్‌లైన్. టైటిల్ రివీల్ గ్లింప్స్ స్టైలిష్ మాస్ ఎంటర్‌టైనర్‌కు టోన్ సెట్ చేసింది. చిరంజీవి కారులో పవర్ ఫుల్ ఎంట్రీ ఇస్తూ, సిగరెట్ వెలిగిస్తూ, తన ట్రేడ్ మార్క్ స్వాగ్‌లో కమాండోల పక్కన నడుస్తుండగా గ్లింప్స్ ప్రారంభమవుతుంది. సిగరెట్ విసిరేస్తున్నప్పుడు టైటిల్ రివీల్ అవుతుంది. విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్ ఫ్యాన్స్ ని మరింత సర్ ప్రైజ్ చేసింది. 'మన శంకరవరప్రసాద్ గారు' మెగాస్టార్‌కే కాదు, అనిల్ రావిపూడి సిగ్నేచర్‌స్టైల్‌లో చిరంజీవిని చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులందరికీ పర్ఫెక్ట్ బర్త్ డే ట్రీట్ అందించారు.

డైరెక్టర్ అనిల్ రావిపూడి, చిరంజీవి ఎవర్ గ్రీన్ చరిస్మాని, స్టయిల్‌ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు. చివర్లో వచ్చే గుర్రం సీన్ అయితే మైండ్‌బ్లోయింగ్. ఆ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించే 'బాస్.. బాస్' చాంట్స్ క్యారెక్టర్‌ని ఇంకో లెవల్‌కి తీసుకెళ్లేశాయి. సినిమాటోగ్రాఫర్ సమీర్ రెడ్డి కెమెరా వర్క్ అదిరిపోయింది. చిరంజీవి స్క్రీన్ ప్రెజెన్స్‌ని హీరోయిజంతో ఎలివేట్ చేస్తూ టాప్ నాచ్ లుక్ ఇచ్చారు. ప్రొడక్షన్ వాల్యూస్ చాలారిచ్‌గా ఉన్నాయి. సినిమా బిగ్ విజువల్ ట్రీట్ ఇవ్వబోతోంది. మెగాస్టార్ ఇంత యంగ్, చార్మింగ్‌లుక్‌లో కనిపించడం సెలబ్రేషన్‌లా మారిపోయింది. ఈ సినిమాలో నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది. మాస్, స్టయిల్, నాస్టాల్జియాని పర్ఫెక్ట్‌గా మిక్స్ చేసిన మన శంకరవరప్రసాద్ గారు ఈ సంక్రాంతికి థియేటర్స్‌లో అదరగొట్టబోతోంది. మెగాస్టార్ బ్లాక్‌బస్టర్ ఫెస్టివల్ ట్రెడిషన్‌ని కంటిన్యూ చేయనుంది.

టైటిల్ గ్లిమ్స్ లాంచ్ ఈవెంట్లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. "మెగాస్టార్ చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు. చిరంజీవి గారి బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా గ్లిమ్స్, ఆయన లుక్ పరిచయం చేయాలనుకున్నాం. గ్లింప్స్‌కి రెస్పాన్స్ అదిరిపోయింది. చిరంజీవి గారిని మీరందరూ ఎలా చూడాలనుకుంటున్నారో అలా సంక్రాంతికి రెండింతలు చూస్తారు. పాటలు, ఎంటర్టైన్మెంట్ అన్ని అద్భుతంగా కుదిరాయి. చిరంజీవి గారి అసలు పేరు శివశంకర వరప్రసాద్‌లో నుంచి మేము శంకరవరప్రసాద్ తీసుకుని ఈ సినిమాలో క్యారెక్టర్‌కి పెట్టడంజరిగింది. దాన్నే.. 'మన శంకర వరప్రసాద్ గారు'గా చేసి సినిమాకి టైటిల్‌గా పెట్టాం. క్యాప్షను పండగకి వస్తున్నారు. గింప్స్‌కి విక్టరీ వెంకటేష్ వాయిస్ ఇచ్చారు. ఈ ప్రస్తుతానికి వాయిస్ ఇచ్చారు. వెరీ సూన్ ఎంట్రీ కూడా ఇవ్వబోతున్నారు. మెగాస్టార్ చిరంజీవి గారు విక్టరీ వెంకటేష్‌గారి కాంబో ఎలా ఉంటుందో ఈసారి పండక్కి చూస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవి గారికి చాలా థ్యాంక్స్.. ఈ గ్లింప్స్ జస్ట్ శాంపిలే. సినిమాలో ఇంకా చాలా వున్నాయి. ఈ లుక్ కోసం మేము చేసింది ఏమీ లేదు. ఇందులో చిరంజీవి గారు 95% ఒరిజినల్. ఆయన సినిమా కోసం వెయిట్ లాస్ అయ్యారు. చాలా కేర్ తీసుకున్నారు. నా అదృష్టం కొద్దీ అంతా అద్భుతమైన లుక్ దొరికింది. ఈ క్రెడిట్ అంతా చిరంజీవి గారికి దక్కుతుంది. భీమ్స్‌కి ఐడియా చెప్పగానే చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. అలాగే విజువల్స్ సమీర్ రెడ్డి గారు అదరగొట్టారు. 'మన శంకర వరప్రసాద్ గారు' మీ అంచనాలకు తగ్గట్టే సంక్రాంతికి వస్తున్నారు అన్నారు. ప్రొడ్యూసర్ సుస్మిత కొణిదెల మాట్లాడుతూ.. 'నాన్నగారి పుట్టినరోజున ఆయనతో లేకుండా మీ అందరి ముందు ఇలా ఉండడం బహుశా ఇదే ఫస్ట్ టైం. ఇది వెరీ స్పెషల్ మూమెంట్. అనిల్ గారికి సాహు గారికి థాంక్యూ. ఇది నాకు లైఫ్ టైం ఎక్స్పీరియన్స్. ఇదే స్టైల్‌తో ఇంకా ఎనర్జీతో సంక్రాంతికి వస్తున్నాం. మీ ప్రేమ అభిమానాలు ఎప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాను. మన మెగాస్టార్‌కి వెరీ హ్యాపీ బర్త్‌డే అన్నారు. ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ గ్లిమ్స్ చూసి మేము ఎంత హ్యాపీగా ఫీల్ అయ్యామో ఫాన్స్ అంతకంటే రెట్టింపైన ఉత్సాహంతో ఉన్నారు. నేను, అనిల్‌గారు చిరంజీవి గారి సినిమాలు ఎలా చూసామో ఎలా చూడాలనుకుంటున్నామో అలానే ఇందులో చిరంజీవి గారిని చూపించాం. యూత్ ఫ్యామిలీ ఫ్యాన్స్.. అన్ని జనరేషన్స్‌కి ఈ సినిమా నచ్చుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ మాట్లాడుతూ.. 'మెగాస్టార్ చిరంజీవిగారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. నేను ఇక్కడికి వచ్చినందుకుచాలా గర్వపడుతున్నాను. అనిల్ గారికి జీవితాంతం కృతజ్ఞతతో ఉంటాను. లవ్ యు ఆల్ అన్నారు.



# 'భద్రకాళి' నుంచి బ్యూటిఫుల్ లవ్ సాంగ్ మారెనా రిలీజ్

**తెలుగు ప్రేక్షకులను** అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'భద్రకాళి'తో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ఫస్ట్ సింగిల్ మారెనా ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు. విజయ్ ఆంటోని బ్యూటీఫుల్ లవ్ సాంగ్‌గా కంపోజ్ చేశారు. భాష్యశ్రీ రాసిన లిరిక్స్ హత్తుకునేలా వున్నాయి. అభిజిత్ అనిల్ కుమార్ వోకల్స్ మరింత ఎమోషన్ ని యాడ్ చేశాయి. ఈ లవ్ సాంగ్ ఆడియన్స్‌కి ఇన్స్టంట్‌గా కనెక్ట్ అవుతోంది.తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. 'భద్రకాళి' సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది.

# 'త్రిశెంకినీ' టైటిల్ విడుదల



ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్ బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా 'త్రిశెంకినీ'. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ రోజు మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంఛ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి అన్నగారి బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. మెగాస్టార్ గారు మరిన్ని గొప్ప విజయాలు సాధించాలి, తన నటన, డ్యాన్సులతో మనల్ని అలరించాలని కోరుకుంటున్నా. అలాగే మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా 'త్రిశెంకినీ' సినిమా టైటిల్ లాంఛ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా. ఈ సినిమా మంచి విజయం సాధించాలి, మీరంతా సపోర్ట్ చేయాలి అన్నారు.

నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ ఈ రోజు మెగాస్టార్ చిరంజీవి గారి 70వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. నాకు సినిమాలంటే ప్యాషన్. కృష్ణ గారి అభిమానిని. గతంలో పాటలు కూడా రాశాను. ఓ చిత్ర రూపకల్పనకు ప్లాన్ చేశాం. రంజిత్ గారితో పరిచయం ఏర్పడింది. త్రిశెంకినీ సినిమా గురించి చెప్పినప్పుడు తప్పకుండా మనం ట్రావెల్ చేద్దామని చెప్పాను. అలా ఈ ప్రాజెక్ట్ సెట్స్ మీదకు వచ్చింది. సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ లో ఓ సరికొత్త మూవీ చేశాం. మా మూవీకి మీరంతా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ నేను చిరంజీవి గారి అభిమానిని. మాది తిరుపతి. చదువుకునే రోజుల నుంచి ఆయన సినిమాలు క్రమం తప్పకుండా చూస్తుంటేవాళ్లం. నేను ఏ ఊరిలో ఉన్నా అక్కడ తప్పకుండా మెగాస్టార్ గారి బర్త్ డే సెలబ్రేట్ చేస్తుంటాను. ఈ రోజు ఆయన బర్త్ డే సందర్భంగా మా 'త్రిశెంకినీ' సినిమా టైటిల్ లాంఛ్ చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.అతిథిగా వచ్చిన డా.రాజేంద్ర మాట్లాడుతూ 'త్రిశెంకినీ' సినిమా టైటిల్ లాంఛ్‌కు వచ్చిన అందరికీ థ్యాంక్స్. ఈ సినిమా సస్పెన్స్, థ్రిల్లర్ ఎలిమెంట్స్ తో సరికొత్తగా ఉంటుంది. ఇలాంటి మూవీని మీరు ఇప్పటిదాకా చూసి ఉండరు. అంత కొత్తగా డైరెక్టర్ రంజిత్ కుమార్ గారు ఈ సినిమాను రూపొందించారు. ఆయన కాలేజ్ లెక్చరర్‌గా ఎంతోమంది విద్యార్థులకు మార్గదర్శనంచేశారు. ఇప్పుడు సినిమా మాధ్యమం ద్వారా కళారంగానికి సేవ చేయాలని ముందుకొచ్చారు. ఈ సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.



కావ్యా థాపర్

# 'కన్నప్ప' బ్లాక్ బస్టర్ తరువాత మైక్రో డ్రామాల్ని సృష్టించనున్న విష్ణు మంచు..



**డివైన్ బ్లాక్ బస్టర్** 'కన్నప్ప' తరువాత విష్ణు మంచు చేయబోయే ప్రాజెక్టులు, సినిమాలపై అందరి దృష్టి పడింది. 'కన్నప్ప'లో అద్భుతమైన నటనను కనబర్చిన విష్ణు మంచు మీద ఆడియెన్స్ ఎంతలా ప్రశంసలు కురిపించారో అందరికీ తెలిసిందే. ఇక విష్ణు ఇప్పుడు మైక్రో డ్రామాలపై వంద కోట్ల పెట్టుబడి పెట్టేందుకు నిర్ణయించుకున్నారని సమాచారం.

ఇండస్ట్రీలో కొత్త ట్రెండ్‌ను క్రియేట్ చేసేందుకు విష్ణు మంచు ముందడుగు వేయబోతోన్నారు. మైక్రోడ్రామాలతో విష్ణు మిరాకిల్స్ చేయబోతోన్నారు. మూడు నుంచి ఏడు నిమిషాల వ్యవధితో సాగే ఎపిసోడ్స్‌ని మైక్రో డ్రామాలు అని చెప్పుకోవచ్చు. మొబైల్‌లో యూజర్స్‌కి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా వాటిని రూపొందించాలని విష్ణు నిర్ణయించుకున్నారు. సాధారణ రీల్స్ మాదిరిగా కాకుండా, పూర్తి స్థాయి నిర్మాణం, ప్రొఫెషనల్ దర్శకత్వం, ఎఫెక్టివ్ స్టోరీ, నెరేషన్‌తో ఈ మైక్రో డ్రామాల్ని రూపొందించనున్నారట.

ఈ కొత్త వెంచర్ భారతీయ వినోదంలో గేమ్‌ఛేంజింగ్‌గా మారుతుందని అంతా అనుకుంటున్నారు. ఈ పరిణామం గురించి తెలిసిన పరిశ్రమ వర్గాలు.. ఈ ఏడాది 'కన్నప్ప'తో అత్యంత చర్చనీయాంశంగా విష్ణు నిలిచారు. తరువాతి తరం కథలను ఎలా చెబుతుంది? అసలు ఎలాంటి కథలు తెరపైకి వస్తాయి? అని చర్చించుకునే స్థాయికి చేరుకున్నారు. యాక్టర్‌గా, ప్రొడ్యూసర్‌గా విష్ణు అందరిని మెస్మరైజ్ చేశారు. ఇక ఈ మైక్రో డ్రామాలతో మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారు అని అనుకుంటున్నాయి. ఇవే కాకుండా మరి కొన్ని భారీ బడ్జెట్ చిత్రాల్ని కూడా విష్ణు పట్టాలెక్కిస్తున్నారని సమాచారం.

# 'మిస్టర్ రోమియో' టీజర్ లాంచ్



**శ్రీ లక్ష్మీ ఆర్ట్స్,** మీడియా 9 క్రియేషన్స్ బ్యానర్‌పై నేతి శ్యామ్ సుందర్ నిర్మాతగా మనోజ్ కుమార్ కటోకర్ దర్శకత్వం వహించిన మ్యూజికల్ ఫిలిం మిస్టర్ రోమియో. ఏ రీల్ లైఫ్ స్టోరీ అనే ట్యాగ్ లైన్‌తో రూపొందించారు. గురుచరణ్ నేతి, జుహీ భట్, అమిషి రాఘవ్ హీరో హీరోయిన్స్‌గా నటించారు. ఎస్ కే ఖాదర్, నవనీత్ బన్సాలి, కుల్దీప్ రాజ్ పురోహిత్ ముఖ్య పాత్రల్లో నటించారు. చైతన్య గరికిన స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించారు. ప్రజ్వల్ క్రిష్ సంగీతం అందించారు. ఈ మూవీ టీజర్ రిలీజ్ చేసిన హీరోయిన్ శ్రియా శరణ్ టీమ్‌కు బెస్ట్ విషెస్ చెప్పారు.

ఈ సందర్భంగా నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో గురు చరణ్ నేతి మాట్లాడుతూ.. "ఇదొక క్యూట్ లవ్ స్టోరీ. మనోజ్ కుమార్ ఈ చిత్రాన్ని అద్భుతంగా రూపొందిస్తున్నారు. యువతను ఆకట్టుకునే అన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉంటాయి. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ప్యాషనేట్ టీం తో చేసిన ఈ ఫిలిం అందరికీ నచ్చేలా ఉంటుంది. మమ్మల్ని బ్లెస్ చేయడానికి వచ్చిన శ్రియ గారికి, కరుణ కుమార్ గారికి ధన్యవాదాలు" అని చెప్పారు.దర్శకుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ.."ఇది చిన్న సినిమా అయినా విజువల్ గా మాత్రం పెద్ద సినిమా చూసిన అనుభవం కలుగుతుంది. సినిమా మొత్తం ఆల్మోస్ట్ పూర్తయిపోయింది. ప్రస్తుతం ఆర్ఆర్ వర్క్ జరుగుతుంది. మరో నెలలో రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నాం. గురుచరణ్‌ను సినిమాల్లో లాంచ్ చేయడానికి ముందుగా ఇలాంటి మ్యూజికల్ ఫిలిద్వారా ప్రేక్షకులకు పరిచయం చేయాలని అనుకున్నాం. వారి తండ్రి శ్యామ్ సుందర్ గారు చాలా సపోర్ట్ చేశారు. గురు చరణ్ చాలా ఎనర్జిటిక్ గా నటించాడు. తన పర్ఫార్మెన్స్ అందరూ మెచ్చేలా ఉంటుంది. తను తప్పకుండా పెద్ద హీరో అవుతాడు. తనలో టాలెంట్ చాలా ఉంది. అందరూ ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నా. విజువల్ గా మేం ఊహించిన దానికంటే డబుల్ రిజల్ట్‌ను అందించాడు సినిమాటోగ్రాఫర్ చందు. తను భవిష్యత్తులో బెస్ట్ టెక్నీషియన్‌గా ఎదుగుతాడు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు కరుణకుమార్ మాట్లాడుతూ.. "సినిమాల్లో చిన్నది పెద్దది అని తేడా ఉండదు. అది క్రియేట్ చేసే వండర్స్‌ను బట్టి అది లెక్కలోకి వస్తుంది. మనోజ్ గారితో నాకు ఎప్పటినుంచో పరిచయం ఉంది. యంగ్ జనరేషన్‌కి నచ్చేలా ఈ ఫిలింను రూపొందించారు.ఒక ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్‌గా ఆయనకున్న అనుభవాన్ని ఈ చిత్రం ద్వారా చూపించారు. ఈ సినిమా చాలా బాగుండటమే కాదు కొత్త ఒరవడిని సృష్టించబోతుంది. గురు చరణ్‌కి మొదటి సినిమా అయినా చాలా బాగా నటించారు. తను భవిష్యత్తులో మరింత పెద్ద హీరో అవుతాడని ఆశిస్తున్నా'అని అన్నారు. శ్రియా శరణ్ మాట్లాడుతూ.."టీజర్ చాలా బాగుంది. మూవీ కూడా బ్యూటిఫుల్‌గా ఉంటుంది. గురు చరణ్ అద్భుతంగా నటించారు. తనలో మంచి నటుడు ఉన్నాడు. టీజర్‌లో కార్తీక్ గా కనిపించిన చరణ్ నటన బాగుంది. 'నాకు రియల్ లవ్ కావాలి. రీల్స్ లవ్ కాదు' అని చరణ్ చెప్పే డైలాగ్ అందర్నీ ఆకట్టుకుంటుంది. హీరోగా తను మరిన్ని సినిమాలు తీయాలని కోరుతూ ఆల్ ది బెస్ట్. డైరెక్టర్ మనోజ్‌తో ఎప్పుడు మాట్లాడిన సినిమాలు, కథలుగురించే చెబుతారు. ఇప్పుడు ఒక బ్యూటిఫుల్ లవ్ స్టోరీని తీశారు. ఈ కథ యూత్ ని మెస్మరైజ్ చేసేలా ఉంటుంది. యంగ్ టీమ్ అంతా కలిసి చేసిన ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. ఇందులో పార్ట్‌అయిన ప్రతిఒక్కరికి ఈ చిత్రం విజయం సాధించి అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ ఆల్ ద బెస్ట్' అని చెప్పారు.

# 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 28న వరల్డ్‌వైడ్ రిలీజ్

**ఎనర్జిటిక్ స్టార్** రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన టైటిల్ గ్లింప్స్, బ్లాక్‌బస్టర్ ఫస్ట్ సింగిల్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్‌ను డైహార్డ్ సినిమా బఫ్‌గా ప్రజెంట్ చేసిన టైటిల్ టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుని భారీ అంచనాలను సృష్టించింది. వివేక్ మెర్విన్ స్వరపరిచిన 'నువ్వుంటే చాలే' అనిరుధ్ రవిచందర్ పాడగా, రామ్ పోతినేని స్వయంగా రాసిన లిరిక్స్ వైరల్‌గా మారి అందరిని ఆకట్టుకుంది. ఇప్పుడు, మేకర్స్ ఈ సినిమా థియేటర్ రిలీజ్ డేట్ ని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. 'ఆంధ్రా కింగ్ తాలూకా' నవంబర్ 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఇది సినిమా విడుదలకు సరైన డేట్. రిలీజ్ డేట్ పోస్టర్‌లో రామ్ స్టైలిష్ ఎనర్జిటిక్ అవాతర్‌లో కనిపించి థియేటర్లలో ఫెస్టివల్ వైబ్ ని సెట్ చేశారు.

ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ప్రముఖ సినీ సూపర్ స్టార్ పాత్రను పోషించారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, విటివి గణేష్ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించారు. ఆంధ్ర కింగ్ తాలూకా చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. రిలీజ్ డేట్ అనౌన్స్ కావడంతో, ఈ ఎంటర్‌టైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి నిర్మాతలు ప్రమోషన్స్‌ని ముమ్మరం చేయడానికి సిద్ధంగా ఉన్నారు.



23-08pg10.qxd:23-08pg10.qxd 1/1/02 6:45 AM Page 1



# మహిళల ప్రపంచకప్ టీమ్ ఖరారు




## అమన్‌జోత్ ఎంట్రీ
## షెఫాలీకి దక్కని చోటు

**న్యూఢిల్లీ:** ఈ ఏడాది జరగనున్న మహిళల ప్రపంచకప్ కోసం టీమ్ఇండియా సభ్యుల పేర్లను భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ప్రకటించింది. స్వదేశంలో జరగనున్న ఈ టోర్నీకి 15 మంది సభ్యులతో కూడిన జట్టును కూర్పు చేసింది. ఈ జట్టుకు హార్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్ కాగా స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అయితే ఈ టీమ్‌లో లేడీ సెహ్వాగ్, స్టార్ ఓపెనర్ షెఫాలి వర్మకు షాక్ తగిలింది. వన్డే ప్రపంచకప్ సహా ఆస్ట్రేలియా సిరీస్‌కు సైతం ఎంపిక కాలేదు. ఇటీవల ముగిసిన ఆస్ట్రేలియా పర్యటనలో షఫాలీ ఇండియా జట్టులో భాగమైంది. కానీ ఆమె ఆడిన గత మూడు వన్డే మ్యాచ్‌లతో సహా ఆరు వైట్‌బాల్ మ్యాచ్‌లలో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. దీంతో షఫాలీ వర్మను పక్కన పెట్టనట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో సత్తా చాటిన ప్రతీక రావల్పై సెలక్టర్లు నమ్మకముంచారు. పేసర్ రేణుక సింగ్ జట్టులో పునరాగమనం చేసింది. మరో పేసర్ క్రాంతి గౌడ్ జట్టులో స్థానం సంపాదించింది. టీమ్ విషయాని కొస్తే అంచనాలకు తగ్గట్టుగానే జట్టు కూర్పు జరిగినట్లు తెలుస్తోంది.

ఆల్ రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రస్తుతం గాయపడి బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కోలుకుంటోంది. ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఆమెను ఎంపిక చేయలేదు. వరల్డ్ కప్ కోసం ఆమె ఫిట్‌గా అవుతుందని భావిస్తున్నట్లు కెప్టెన్ హార్మన్ ప్రీత్ సింగ్ చెబుతోంది.

ఇక ప్రపంచ కప్‌తో పాటు, ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కోసం భారత మహిళా జట్టును కూడా బిసిసిఐ ప్రకటించింది. అయితే ప్రపంచకప్ జట్టుతో పోలిస్తే ఆస్ట్రేలియా సిరీస్‌లో జట్టులో ఒకేఒక్క మార్పు జరిగింది.

సయాలి సత్ఘారే ఈ సిరీస్‌కోసం జట్టులో చేర్చారు. మహిళల ప్రపంచ కప్ కోసం ఎంపిక చేసిన టీమ్ఇండియా జట్టులో హార్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), ప్రతికా రావల్, హర్లీన్ డియోల్, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా సింగ్ ఠాకూర్, అరుంధతి రెడ్డి, రిచా ఘోష్ (వికెట్ కీపర్), క్రాంతి గౌడ్, అమన్‌జోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, యాస్తిక భాటియా (వికెట్ కీపర్), స్నేహ్ రాణా. రిజర్వ్ ప్లేయర్స్‌గా తేజల్ హాసబ్నిస్, ప్రేమా రావల్, ప్రియా మిశ్రా, ఉమా చెత్రీ, మిన్ను మణి, సయాలి సత్ఘారేను ఎంపిక చేశారు.



## ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
## ఎలావెనిల్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పోటీలో భారత ఒలింపియన్ ఎలావెనిల్ వలరివన్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించింది. కజికిస్తాన్‌లో శుక్రవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో వలరివన్ స్వర్ణం సాధించి జాతీయ రికార్డు సృష్టించింది. జకార్తాలో జరిగిన 2024 ఆసియా ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం సాధించిన తర్వాత, ఈ తాజా విజయం ఆమె కాంటినెంటల్ ఈవెంట్‌లో వరుసగా రెండవ వ్యక్తిగత పతకాన్నిసాధించింది. తమిళనాడుకు చెందిన 26 ఏళ్ల ఈ అమ్మాయి ఫైనల్లో అద్భుతమైన సంయమనాన్ని ప్రదర్శించింది, 253.6 పాయింట్లతో అద్భుతమైన స్కోరుతో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఈ అద్భుతమైన స్కోరు కొత్త జాతీయ రికార్డును నెలకొల్పింది. ఆమెతో పాటు చైనాకు చెందిన పెంగ్ జిన్లు రజత పతకం, దక్షి ణ కొరియాకు చెందిన క్వాన్ యున్‌జి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. ఇక ఈ పోటీలో ఉన్న మరో భారతీయురాలు మెహులి ఘోష్ ఎనిమిది షూటర్ల ఫైనల్లో 208.9 స్కోరుతో నాల్గవ స్థానంలో నిలిచింది. ఆమె మొదట 10వ స్థానంలో నిలిచింది. కానీ ఇద్దరు ఉన్నత స్థానంలో ఉన్న భారతీయ షూటర్లు, ఆర్య బోర్సే, సోనమ్ మస్కర్ ర్యాంకింగ్ పాయింట్ల కోసం మాత్రమే పోటీ పడుతున్నందున పక్కకు తప్పుకోవడంతో ఫైనల్‌కు చేరుకుంది. ఎలావెనిల్, మెహులి ఘోష్ మరియు నాయుడు అనన్య త్రయం టీమ్ ఈవెంట్‌లో 1891.0 స్కోరుతో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

## మహిళల అనధికారిక టెస్ట్‌లో..
## భారత్ ముందంజ
### 141 రన్స్ వెనుకబడిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో గౌరవప్రదమైన స్కోర్ చేసింది. టాపార్డర్ విఫలమైనా, లోయర్ ఆర్డర్ బ్యాటర్లు అద్భుతంగా పోరాడటంతో 300కు ఒక్క పరుగు తక్కు వద్ద ఆలౌట్ అయింది. బ్రిస్బేన్‌లో శుక్రవారం రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 5 వికెట్లనష్టానికి 158 పరుగులకే పరిమితమైంది. వర్షం కారణంగా తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఐదు వికెట్లకు 72 పరుగులకు పరిమితమైన భారత్ కష్టాల్లో పడింది. కానీ ఓవర్ నైట్ 26 పరుగులతో ఉన్న బిస్ట్, మొదట రాధా యాదవ్ (33)తో 6 వికెట్‌కు 64 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకుంది. తర్వాత మిన్ను మణి (28)తో కలిసి 75 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను ఇబ్బందుల నుండి గట్టెక్కించింది. భారత ఇన్నింగ్స్ 63వ ఓవర్లో మీడియం పేసర్ మైట్లాన్ బ్రౌన్ ఆమెను క్లీన్ అవుట్ చేసి మణిని కూడా ఔట్ చేసింది. కానీ జోషిత, టైటాస్ సాధు (23) 9వ వికెట్‌కు 75 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని పంచుకున్నారు, తద్వారా భారత్ 300 పరుగులమార్కును చేరుకుంది. జోషిత ఆఫ్‌స్పిన్నర్ లిల్లీ మిల్స్ బౌలింగ్‌లో బౌల్డ్ అయింది. ఆస్ట్రేలియా తరఫున మీడియం పేసర్లు జార్జియా ప్రెస్ట్‌విడ్జ్ (3/37) మరియు బ్రౌన్ (3/65) తమ మధ్య 6 వికెట్లు పంచుకున్నారు. ఇక ఆస్ట్రేలియా 43 ఓవర్లలో 5 వికెట్లకు 158 పరుగులు చేసి కష్టాల్లో పడింది. ఇండియా తరఫున మీడియం పేసర్ సైమా ఠాకూర్ (2/21), ఎడమచేతి వాటం స్పిన్నర్ రాధా (2/40) చెరో 2 వికెట్లు పడగొట్టగా, ఆస్ట్రేలియా బ్యాట్స్‌మన్‌గా సాధు (1/27) రాణించింది. కెప్టెన్ తహిలా విల్సన్ 49పరుగులు చేయగా, రాచెల్ ట్రెనామన్ (21)తో కలిసి ఓపెనింగ్ భాగస్వామ్యానికి 46 పరుగులు జోడించింది. స్టంప్స్ వద్ద, వికెట్ కీపర్ నికోల్ ఫాల్టమ్ (30 నాటౌట్), సియానా జింజర్ (24 నాటౌట్) క్రీజులో ఉన్నారు. ఇంకా రెండు రోజుల ఆట మిగిలి ఉండగానే ఆస్ట్రేలియా భారత్ కంటే 141 పరుగులు వెనుకబడి ఉంది.

## విన్‌స్టన్ సేలం ఓపెన్‌లో..
## రోహాన్ బోపన్న జోడీ ఓటమి



**న్యూఢిల్లీ:** విన్‌స్టన్‌సేలం ఓపెన్-2025, పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో యుకీ భాంబ్రీ-మైఖేల్ వీనస్ జంట రోహన్ బోపన్న-రొమైన్ ఆర్నియోడో ద్వయాన్ని ఓడించింది. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన ఎటిపి 250 టోర్నమెంట్, 25వ విన్సన్‌సేలం ఓపెన్‌లో భారత స్టార్ ఆటగాడు యుకీ భాంబ్రీ మరియు అతని భాగస్వామి న్యూజిలాండ్‌కు చెందిన మైఖేల్ వీనస్ సెమీఫైనల్లోకి ప్రవేశించారు. 1 గంటా 22 నిమిషాల పాటు జరిగిన ఈ పోరులో ఈ జంట ఇండోమోనెగాస్క్ జంట రోహన్ బోపన్న మరియు రొమైన్ ఆర్నియోడోపై వరుస సెట్లలో (76(2), 6 3) విజయం సాధించింది. వరుసగా మూడు టోర్నమెంట్లలో తొలి రౌండ్‌లోనే ఓడిపోయిన రెండో సీడ్ ఇండోన్యూజిలాండ్ జోడీకి ఇది ఈ ఏడాది తొలి సెమీఫైనల్ అవుతుంది. క్వార్టర్ ఫైనల్స్‌లో, రెండు జంటలు తమ సర్వీస్‌లను నిలబెట్టుకోవడంలో సవాళ్లను ఎదుర్కొంటూ తీవ్రంగా పోరాడారు. మొదటి సెట్‌లో ప్రతి ఒక్కరూ రెండు బ్రేక్‌లు ఇవ్వడంతో, టైబ్రేకర్‌కు దారితీసింది, అక్కడ రోహన్, రొమైన్ 2-7 తేడాతో ఓడిపోయారు. ఇండోకివీ ద్వయం రెండవ సెట్ ప్రారంభంలో ఇబ్బంది పడింది, మొదటి గేమ్‌లో బ్రేక్ కోల్పోయింది, కానీ అద్భుతంగా పుంజుకుంది, తరువాతి గేమ్‌లలో రెండు బ్రేక్‌లు సాధించి వరుస సెట్లలో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

## మహిళల ఛాంపియన్‌షిప్‌లో
## భారత్ విజయం
### బంగ్లాదేశ్ 2-0 తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ఛాంపియన్‌షిప్-2025 టోర్నమెంట్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన పోరులో భారత్ జట్టు విజయం సాధించింది. శుక్రవారం థింపులోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో జరిగిన శాఫ్ అండర్ 17 మహిళల ఛాంపియన్‌షిప్‌లో బంగ్లాదేశ్‌పై భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి 2-0 తేడాతో చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. పెర్ల్ ఫెర్నాండెజ్ మరియు ప్రత్యామ్నాయ క్రీడాకారిణి బోనిఫిలియా షల్లాయ్ యంగ్ టైగ్రెస్సెస్‌కు గోల్స్ చేశారు. ఈ విజయంతో, భారతదేశం ఆరు పాయింట్లను సాధించి పట్టికలో అగ్రస్థానంలో తన స్థానాన్ని సుస్థిరంచేసుకుంది. పెర్ల్ ఫెర్నాండెజ్ (13 నిముషం) మధ్యలో బలమైన పరుగుతర్వాత స్కోరింగ్‌ను ప్రారంభించింది. 75వ నిమిషంలో ప్రత్యామ్నాయ క్రీడాకారిణి బోనిఫిలియా షల్లాయ్ అలీషా లింగ్డో కార్నర్ నుండి అద్భుతమైన వాలీని కొట్టడంతో యంగ్ టైగ్రెస్‌లు తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేశారు. 14వ నిమిషంలో, సెంటర్‌బ్యాక్ దివ్యని లిండా డీప్ నుండి స్ఫూర్తిదాయకమైన పరుగు చేసి బంతిని తీసుకొని మిడ్‌ఫీల్డ్ గుండా వెళ్లింది. డిఫెండర్లు ఆమెపైకి చేరుకోవడంతో, ఆమె తెలివిగా దానిని పెర్ల్‌కు అందించింది, ఆమె బాక్స్ అంచున గుర్తు లేకుండా మిగిలిపోయింది. బంగ్లాదేశ్ కీపర్ ఇయర్జాన్ బేగం బంతిని కొట్టినప్పటికీ, ఆమె దానిని ఆపలేకపోయింది. రెండవ అర్ధభాగం కూడా ఇదే లయను అనుసరించింది, భారత్ ఆటను నియంత్రించింది. ఇక బాంగ్లాదేశ్ ఆల్పి అక్టర్ భారత గోల్ కీపర్ మున్నీ ఒత్తిడి తెచ్చినా ముందుకు సాగలేకపోయారు.

## భారీ నష్టాల్లో సూచీలు



**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలు చవిచూశాయి. జాక్సన్‌హక్సల్ సింపోజియంలో అమెరికా ఫెడ్ చీఫ్ వడ్డీరేట్లపై ఎలాంటి ప్రకటన చేయబోతున్నారనే దానిపై ఇన్వెస్టర్లలో ఆసక్తి నెలకొంది. అయితే దీనికి తోడు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 25శాతం పన్నుల భారం ఆగస్టు27 నుంచి అమలుచేయనున్నారు. గడువు దగ్గర పడుతుండడంతో వారాంతంలో మార్కెట్ సూచిలు నష్టాలపాలయ్యాయి. సెన్సెక్స్ సుమారు 700 పాయింట్ల మేర నష్టపోగా..నిఫ్టి మళ్లీ 25వేల స్థాయిలో ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 81,951,48 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమయింది. రోజంతా నష్టాలతోనే సాగింది. ఇంట్రాడేలో 81,291,77 పాయింట్ల వద్ద కనిష్టాన్ని తాకిన సూచి చివరకు 693.86పాయింట్ల నష్టంతో 81,306.85వద్ద స్థిరపడింది. నిఫ్టి 213.65 పాయింట్ల నష్టంతో 24,870,10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయ మారకం విలువ 87.53గా ఉంది. సెన్సెక్స్ 30సేచిలో ఏషియన్ పెయింట్స్ అల్ట్రాటెక్ సిమెంట్,ఐటిసి, టాటా స్టీల్, హెచ్‌సిఎల్, టెక్నిలజిస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మహీంద్ర అండ్ మహీంద్ర, మారుతి, సుజుకి, సన్‌ఫార్మా, బీఈఎల్, భారతి ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి.

## మ్యూచువల్ ఫండ్స్‌లో ఆరు కొత్త స్కీమ్‌లు




**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న వారికి ఆయ ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీల కొత్తగా ఆరు స్కీంలను అందుబాటులోకి తెచ్చాయి. ఈటిఎఫ్, ఫండ్ ఆఫ్ ఫండ్ వంటి కేటగిరీలతో అధిక రాబడి వచ్చే అవకాశం ఉంటుందని ఆయా కంపెనీలు పేర్కొన్నాయి. ఈక్విటీ పెట్టుబడుల ద్వారా హైరిటర్న్ను అందుకోవచ్చునే కారణంతో చాలా మంది ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. తమ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ సామర్థ్యాన్ని బట్టి అనువైన ఫండ్స్ ఎంచుకుని దీర్ఘకాలం పాటు పెట్టుబడులు కొనసాగిస్తుంటారు. అయితే, చాలా మంది ఇప్పటికే అందుబాటులో ఉన్న పథకాలను గత చరిత్ర, పనితీరును బట్టి ఎంచుకుంటున్నారు. ప్రధానంగా మీరే అసెట్ మ్యూచువల్ ఫండ్ తీసుకొచ్చిన మీరే అసెట్ గోల్డ్ సిల్వర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్, ఏంజెల్ వన్ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ ఆఫర్‌లు ప్రారంభమయ్యాయి. మొదటి స్కీమ్ ఆగస్టు 25 వరకు అందుబాటులో ఉండగా.. అలాగే ఏంజెల్ వన్ ఫండ్ స్కీం సెప్టెంబర్ 3 వరకు కొనసాగుతోంది. అసెట్ మల్టీ ఫ్యాక్టర్ పాసివ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (డొమెస్టిక్)స్కీం గడువు ఆగస్టు 25 వరకు ఉంటుందని పేర్కొంది. అలాగే ఎడెల్వేయిస్ మల్టీ అసెట్ ఓమ్నీ ఫండ్ ఆఫ్ ఫండ్ స్కీం ఆగస్టు 26 వరకు అందుబాటులో ఉంటుంది. ఆలోపు బిడ్లు దాఖలు చేసిన వారికి యూనిట్లు కేటాయిస్తారు. ఇప్పటికే ప్రముఖ ఏఎంసీ ఏంజెన్ వన్ మ్యూచువల్ ఫండ్ నుంచి గోల్డ్ స్కీమ్ వచ్చింది. ఇండెక్స్ ఫండ్ కేటగిరీలోకి వస్తే యాక్సిస్ నిఫ్టీ 500 ఈక్వాలిటీ 50 ఇండెక్స్ ఫండ్ ఉంది.

## రాపిడో టాక్సీకి రూ.10 లక్షలు జరిమానా

### వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనల వ్యవహారం




హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త: వినియోగదారులను ఆకర్షించేందుకు కంపెనీలు వినూత్నంగా ప్రకటనలు చేసి సొమ్ము చేసుకుంటారు. మాయమాటలతో వంచించే ప్రకటనలపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆథారిటీ (సిసిపిఏ) దృష్టిసారించింది. ఈ క్రమంలో రాపిడోపై చర్యలు చేపట్టింది. ఐదు నిమిషాల్లో ఆటో రాకపోతే రూ. 50 ఇస్తామని చెప్పి, ఒక్కరికి కూడా డబ్బులు ఇవ్వలేదు. ప్రకటనను వెంటనే నిలిపివేయాలని వినియోగదారుల వ్యవహారాల శాఖ ఆదేశించింది. అయితే రాపిడో ట్యాక్సీపై ఎన్నో ఫిర్యాదులు వెలువెత్తుతున్న నేపథ్యంలో తప్పు ప్రకటనపై రూ.10లక్షల జరిమాన విధించినట్లు వెల్లడించింది. కంపెనీ అందించే సేవలపై చాలా మంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. యాడ్‌తో చాలా మంది ప్యాసింజర్లు రాపిడో ఆటో బుక్ చేసుకుంటున్నారు. అయితే 5 నిమిషాలు దాటినప్పటికీ ఒక్కరంటే ఒక్క ప్యాసింజర్ కు కూడా యాడ్ లో చెప్పినట్లు రూ. 50 రీఎంబర్స్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొంది. ఆలస్యమైతే డ్రైవర్లదే బాధ్యత కానీ, కంపెనీది కాదని షరతుల్లో ఉంది. ఇది కంపెనీ జవాబుదారీ నుంచి తప్పించుకోవడమే అవుతుందని వివరించింది. అదేవిధంగా చిన్నచిన్న అక్షరాల్లో సిసిపిఏ జరిపిన దర్యాప్తులో మరో విషయం వెలుగుచూసింది. ఐదు నిమిషాల్లో ఆటో రాకపోతే రూ. 50 ఇస్తామని ప్రకటనలో ఉంది. కానీ నిజానికి ఇది క్యాష్ కాదు, రాపిడో కాయిన్స్ అని ప్రకటనలో చిన్న చిన్న అక్షరాల్లో రాసి ఉంది. ఈ కాయిన్స్ ను కేవలం బైక్ రైడ్స్ కోసమే ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇవి కేవలం ఏడు రోజుల్లోనే గడువు ముగించి చెల్లకుండా ఉంటాయని తెలిపింది. ఇక 2023 ఏప్రిల్ నుంచి 2024 మే వరకు ఫిర్యాదుల సంఖ్య 575 గా ఉండగా, 2024 జూన్ నుంచి 2025 జులై వరకు ఫిర్యాదులు 1,224తో రెట్టింపు అయ్యాయని జాతీయ వినియోగదారుల హెల్ప్ లైన్ గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. చాలా మంది ప్యాసింజర్లు రాపిడో రీఫండ్ పేమెంట్ల విషయంలో ఫిర్యాదు చేశారు. అలాగే కొందరు ఎక్కువ ఛార్జీ వసూలు చేశారని, మరికొందరు సర్వీస్ లేదని వాపోయినట్లు పేర్కొంది.

## ఐదేళ్ల తర్వాత.. భారత్, చైనా వాణిజ్య కలాపాలు

**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** భారత్, చైనా మధ్య సరిహద్దు ఉద్రిక్త తలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య ఒక కీలకమైన సానుకూల పరిణామం చోటుచేసుకుంది. దాదాపు ఐదేళ్ల తర్వాత హిమాలయ ప్రాంతంలోని మూడు కీలక వాణిజ్య మార్గాలను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించాయి. దీంతో వాణిజ్యంలో చైనా కంటే భారత్‌కే ఎక్కువ ప్రయోజన సరిహద్దు గ్రామాలు, టిబెట్ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపే అవకాశం మెరుగ్గా ఉంది. ఈ మేరకు వాణిజ్య కేంద్రాలు తెరుచుకున్నాయి. ఈ నిర్ణయం సరిహద్దు ప్రాంతాల ప్రజలకు, టిబెట్ ఆర్థిక వ్యవస్థకు, ఇరు దేశాల సంబంధాలకు ఎంతో ప్రాధా న్యత సంతరించుకుంది. ఇటీవల ఢిల్లీలో పర్యటించిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో జరిగిన చర్చల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని షిప్కిలా పాస్, ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్, సిక్కింలోని నాథూ లా పాస్‌ల ద్వారా వాణిజ్యం పునఃప్రారం భం కానుంది. ఈ మార్గాలు టిబెట్‌లోని షిగాట్సే, లాసా, నియింగ్చి వంటి ప్రాంతాలను భారత సరిహద్దు ప్రాంతాలతో కలుపుతాయి. 2020లో కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు ఈ మూడు మార్గాలను మూసివేశారు. ఇరుదేశాల సైనికులమధ్య సరిహద్దుల్లోఘర్షణలు, సైనికప్రతిష్టంభన.

## వాణిజ్యం

## భారత్‌లో ఓపెన్ ఎఐ!




**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** భారత్‌లో చాట్‌జిపిటి సంస్థ ఓపెన్ ఏఐ కార్యకలాపాలను త్వరలో విస్తరించనుంది. ఇందులో భాగంగా భారత్ రాజధాని ఢిల్లీలో ఏడాది చివరిలో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు సన్నహాలు చేస్తుంది. అయితే చాట్ జిపిటి వినియోగం గణనీయంగా పెరగడంతో నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య నిపుణుల వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. భారత్‌లో ఏఐకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయి. గ్లోబల్ ఏఐ టీడర్‌గా ఎదిగేందుకు అవసరమైన అన్ని అంశాలు భారత్‌లో ఉన్నాయని గుర్తించింది. ప్రతిభ, ప్రపంచస్థాయి డెవలపర్ సిస్టం, ఇండియా ఏఐ మిషన్ ద్వారా బలమైన ప్రభుత్వ మద్దతు లభిస్తుంది. తొలి కార్యాలయాన్ని ప్రారంభించి టిమ్‌ను నియమించి మిషిన్‌కు కట్టుబడి భారత్‌లో కృత్రిమ మేధను మరింత అందుబాటులోకి తెస్తామన్న నిబద్ధతకు తొలిమెట్టు. అయితే ఓపెన్ ఏఐ సిఈవో శామ్‌ఆల్ట్‌మన్ వెల్లడించారు. ఇదిలా ఉండగా భారత్ ఈ విషయాన్ని ధృవీకరించాల్సి ఉంటుంది. మరోవైపు ఓపెన్ ఏఐ ఇప్పటికే ఇండియా ఏఐ మిషన్ భాగస్వామి అయ్యేందుకు అంగీకరించింది. ప్రభుత్వం కోసం ఏఐ వ్యవస్థల నిర్మాణం జరుగుతుందని. దీంతో దేశంలో సేవలు అపారంగా విస్తరించనున్నాయి. ప్రస్తుతం ఇక్కడ లక్షల మంది విద్యార్థులు, ఎద్యుకేటర్లు, ప్రొఫెషనల్స్ డెవలపర్లు దీన్ని వాడుతున్నారు. చాట్‌పిజిటి డేటా ప్రకారం అమెరికా తర్వాత రెండో అతిపెద్ద మార్కెట్‌గా భారత్ నిలిచిందని నిపుణులు పేర్కొంటున్నారు. యాక్టివ్ యూజర్ల సంఖ్య కూడా వారంలో నాలుగు రెట్ల వేగంగా పెరుగుతుందని చెబుతున్నారు. ఓపెన్ ఏఐలో మొదటి అయిదు డెవలపర్ల మార్కెట్‌లో, అంతేకాకుండా అత్యదిక విద్యార్థులు సైతం ఉన్నది భారత్ ఒకటిగా నిలిచింది.

## తెలంగాణలో త్వరలో హెలీ టూరిజం- హైదరాబాద్ నుంచి సోమశిల, శ్రీశైలం మధ్య సేవలు

### ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం - మంత్రి జూపల్లి

**హైదరాబాద్,ఆగస్టు22, ప్రభాతవార్త:** త్వరలోనే తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గగనతలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని, అనుభూతిని కల్పించేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరాబాద్ నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్‌కు హెలి టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో పర్యాటక రంగం కూడా కొత్తమలుపు తిరుగుతుందని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు. రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అమరగిరిలో రూ. 45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు, రూ.1.60 కోట్లతో సోమశిల విఐపీ ఘాట్ - బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు మంత్రి జూపల్లి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. పర్యాటక ఆతిథ్యానికి తెలంగాణ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. సిఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పర్యాటక ప్రాజెక్టులు చేపడుతోందన్నారు. టూరిజం అభివృద్ధికి తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ గత పదేండ్లలో టూరిజం నిర్లక్ష్యానికి గురైందని, స్వదేశీ, విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలిక వసతుల కల్పనతో పాటు విస్తృత ప్రచారం నిర్వహిస్తామని, తద్వారా ఉద్యోగ కల్పనతోపాటు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగవుతాయన్నారు. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ టూరిజానికి పెద్దపీట వేస్తాం. అమరగిరి ఐలాండ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఏడాది లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని, నీటి ప్రవాహం తగిన, పర్యాటకులను ఐలాండ్ తీసుకువచ్చేలా ఫ్లోటింగ్ జెట్టి ఏర్పాటు చేస్తున్నామన్నారు. కొత్త పర్యాటక ప్రాజెక్ట్ ల అభివృద్ధి వల్ల పర్యాటకుల సందర్శన మరింత పెరగనుందని, నల్లమల్ల అడవుల మధ్యలో కృష్ణా నది ఒడ్డున ఉన్న సోమశిల, అమరగిరి అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తారని, తద్వారా టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి వల్ల రాష్ట్ర ఆదాయం పెరిగి ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమశిల సిద్దేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే దూరాభారం తగ్గడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.